RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 3 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఏప్రిల్, 16, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## తెలంగాణ పథకాలతో..

# ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరి

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి: సీఎం



- ప్రజా ప్రభుత్వంలోని పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది
- ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకం కావాలి
- హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారం
- ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విషం చిమ్ముతున్నాయి
- సీఎల్పీ భేటీలో మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మనం తీసుకున్నగొప్ప నిర్ణయాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో నేడు జరిగిన సీఎల్పీ భేటీలోసీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగాపరిష్కారం కాని సమస్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. భూ భారతి ఓ మహాద్భుతమని కొనియాడారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుత మైందన్నారు. ఆనాడు 2కిలోబియ్యంలా ఇప్పుడుసన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండిపో తుందన్నారు. మనం ఎంత మంచి చేసినా..ప్రజల్లోకి తీసు కెళ్లకపోతే ప్రయోజనం ఉండదని, మళ్లీ గెల వాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని,ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిన్న మొన్నటి దాకా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి మనపైవిమర్శలు చేశారని, ఇప్పుడు ఏకంగాప్రధాని మోదీనే రంగంలోకి దిగారని విమర్శించారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీఉక్కిరి,బిక్కిరి అవుతున్నారన్నారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిం దన్నారు.కులగణన మోదీకి మరణశాసనం రాయబోతోందని, దేశంలో తెలంగాణ మోడ ల్‌పై చర్చ జరుగుతోందన్నారు.



## ఈ ఏడాది.. వానలే వానలు

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** దేశంలో ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖఅంచనా వేసింది. దేశ స్థూల జాతీయోత్పత్తి లో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నం దున ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అం టున్నారు. అంతేకాకుండా, భారత జనాభాలో 42 శాతం కంటే ఎక్కువ మంది జీవనోపాధి సాగుపైనే ఉంది. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

## జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** ఏప్రిల్16నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్‌లో పర్యటించనుంది ఈ రోజు రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన కు బయల్దేరనున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు.



## అల్లర్ల కారకులకు బడితె పూజే సరైనది

### బెంగాల్ హింసాకాండపై మమతను ఆక్షేపించిన యోగి

హార్దోయి (యుపి) : వక్ఫ్ చట్టంపై పశ్చిమ బెంగాల్‌లో నిరసనల్లో హింసాకాండపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంగళవారం తీవ్రంగా తూర్పారబట్టారు. 'బెంగాల్ దగ్ధమవుతోంది', కానీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 'మౌనంగా' ఉన్నారని, తుదకు అల్లర్ల కారకులను 'శాంతి దూతలుగా' కూడా పేర్కొంటున్నారని యోగి విమర్శించారు. అల్లర్ల కారకులకు బడితె పూజే సరైనదని కూడా ఆదిత్యనాథ్ అన్నారు. 'దెబ్బలకు స్పందించేవారు మాటలకు లొంగరు' అని ఆయన అన్నారు. రూ. 650 కోట్లు విలువ చేసే 729 అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం హార్దోయిలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ. 'బెంగాల్ ఎలా దగ్ధమవుతోందో మీరంతా చూడవచ్చు,

## వడ్డీ లేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి: భట్టి




**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ లోన్లు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్‌లో నేడు జరిగిన నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టుట్టీ. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిం దని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు.



## వడ దెబ్బతో మరణిస్తే రూ.4 లక్షలు నష్ట పరిహారం..!?

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్ర ఎండల వల్ల వచ్చు వడగాల్పులను 'రాష్ట్ర నిర్దిష్ట విపత్తు'గా ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక నుంచి వడదెబ్బ బారిన పడే బాధితుల కుటుంబాలకు ఉపశమనం కల్పించే ఉద్దేశ్యంతో, పునరావాస సహాయ నిబంధనల ప్రకారం ఎక్స్-గ్రేషియా/సహాయం అందించాలని నిర్ణయించింది.. వడదెబ్బ బాధితులకు రూ. 4 లక్షల పరిహారం చెల్లించనుంది.



## సికింద్రాబాద్ లో 100 రోజుల పాటు ప్లాట్‌ఫామ్స్ క్లోజ్..!

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ప్రయాణికు లకు తాత్కాలిక అసౌకర్యం తప్పడంలేదు. దీనికి కారణం స్టేషన్ లో భారీ స్థాయిలో జరగబోయే ఆధునీకరణ పనులు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థను ఆధునీకరించడంపై విశేషం గా దృష్టి పెట్టడంతో.. దేశవ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాల తరహాలో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను కూడా ఆధునీకరించేందుకు చర్యలు ప్రారంభించారు.

## ప్రతీ ఎమ్మెల్యే జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలి: సిఎం



**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్పీ సమావేశం జరిగింది. ఈభేటీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి విరాళంగా ఇవ్వాలని చెప్పారు. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తా అంటే కుదరదని, భయపడే పరిస్థితిలో పార్టీ లేదని సిఎం హెచ్చరించారు. అద్దంకి దయాకర్ లాగా ఓపికతో ఉండాలని.. దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టి.. ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం అన్నారు.రెండోసారి ప్రభుత్వాన్ని తీసుకురావడమే మన టార్గెట్ అని చెప్పారు.

## ప్రభుత్వాన్ని కూల్చాలనేది కేసీఆర్ ఆలోచన: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఏప్రిల్,15,తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధ్యక్షతన శంషాబాద్ లోని నోవాటెల్‌లో కాసేపట్లో కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంజర గనుంది. ఈ భేటీలో మంత్రులు, ప్రభుత్వ విప్‌లు ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవడమే ఎజెండాగా సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ, భూభారతి, సన్నబియ్యంతో పాటు ఇదిరమ్మ ఇళ్లపై కూడా సుదీర్ఘంగా చర్చించ నున్నారు. ఈ క్రమంలోనే సీఎల్పీ సమావేశానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని పడగొడతామంటూ కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కూడా ఆయన స్పందించారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతోందని కామెంట్ చేశారు. కుట్రలో భాగంగానే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. ప్రజా బలంలేని బీఆర్ఎస్ రూ.వేల కోట్లతో రాజకీయం చేయాలని చూస్తోందని ధ్వజమెత్తా రు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చాలనేది



కేసీఆర్ఆలోచనేనని.. కేసీఆర్ నోటి వెంట వచ్చినమాటలే కొత్త ప్రభాకర్ రెడ్డి నోట వచ్చాయని సంచలనఆరోపణలు చేశారు.



## నిమ్జ్‌పై నిర్లక్ష్యం ఎందుకు..!?

12లో..

- ముందుకు సాగని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ..!
- భూములు సిద్ధంగా ఉన్నా కేటాయించని ప్రభుత్వం..?
- ప్రభుత్వం తీరుపై పరిశ్రమ వర్గాల విమర్శలు..!



## ప్రైవేట్ స్కూళ్లకు ఢిల్లీ సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 15:రాజధాని నగరంలో ప్రైవేటు స్కూళ్ల ఇష్టానుసారంగా ఫీజులు పెంచేస్తుండటం, విద్యార్థులు, పిల్లలను వేధిస్తుండటంపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా సీరియస్ అయ్యారు. అసాధారణ రీతీలో ఫీజులు పెంచినా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధించినట్టు తెలిసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు అన్ని స్కూళ్ల యాజమాన్యాలకు నోటీసులు పంపుతున్నట్టు తెలిపారు.

## 27న జరిగే వరంగల్ బి.ఆర్.ఎస్

# రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల ,ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక) చేర్యాల పట్టణంలో బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లో లో లీడర్ మంగోల్ చంటి, మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమల్లో విఫలమైన విషయాన్ని ప్రజలలో తీసుకపోవల్సిన అవసరం ఉన్నదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించింది కాక తెలంగాణ ను కరువు రాష్ట్రంగా అవ్వడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి సమయం దగ్గరలో ఉన్నది అన్నారు ఈ నెల 27న జరిగే బహిరంగ సభను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్,



తాడెం రంజిత కృష్ణమూర్తి, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య, నాయకులు మంచాల కొండయ్య, యారవ ఆరోగ్య రెడ్డి ,ఎర్రోళ్ల రామచంద్రం ,రాచకొండ శ్రీను, చింతల పరశురాములు , పచ్చి మడ్ల మహేందర్ గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా , యాట బిక్షపతి, కూరపాటి మధు, పచ్చిమడ్ల మానస గౌడ్, పాక బాలయ్య , బండి సుదర్శన్ గౌడ్, బుడిగే శీను గౌడ్, ఔషర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం తాగద్దు తాగి బండి నడపొద్దు

# ప్రాణాలు తీసుకోవద్దు . ఎస్సై హరిత

### -డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీస్



కల్లూరు ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) : మండల ప్రజల ను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఐ డి.హరిత మాట్లాడుతూ మండల ప్రజలు మద్యం తాగొద్దు తాగి బండి నడపొద్దు అలా నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దు అని తెలియజేసినారు. మండలంలో చాలామంది మద్యం తాగి ద్విచక్ర వాహనాలు కార్లు నడుపుతున్న సంఘటన కోకోలలో ఉన్నాయి. ఇలా వాహనాలు నడపడం వలన మద్యం మత్తులో ఎటుపోవాలో తెలియని పరిస్థితిలో వారి కై వారు బ్యాలెన్స్ తప్పి కింద పడటం వలన వాహనాలు పాడైపోయి, మనిషికి గాయాలు ఆస్పత్రి పాలై లక్షలు లక్షలు



పెట్టిన సరైన వైద్యం దొరకక ప్రాణాలు పోయే పరిస్థితి కూడా చాలా ఉంది. అదే విధంగా ఎదుటి వ్యక్తిని ఢీకొలిన వారికి కూడా ఇదే పరిస్థితి అవుతుంది. అందువలన మద్యం తాగి వాహనాలు నడప వద్దని సూచించారు. అదే క్రమంలో పోలీసు వారు డ్రగ్ అండ్ డ్రైవ్ నిర్వహించే సమయంలో భయంతో అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడుచుకుంటూ పోలీసులు తప్పించుకుని వెళ్ళుటకై ప్రయత్నం చేసి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అలా జరగకుండా ఉండాలంటే డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్ మేము జరుపుతున్నాము. దానివలనైనా చాలామంది మద్యం తాగకుండా ఉంటారు. అనే సదుద్దేశం తో ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చినారు. దీనిని కొంతమంది అపార్థం చేసుకుంటూ పోలీసులు ఫైన్ వేస్తారు అని వారిని అపార్థం చేసుకుంటున్నారు. ప్రజల భద్రత మా బాధ్యతగా వ్యవహరిస్తున్నామని డి హరిత తెలియజేసినారు.

## మైనారిటీ సెల్ చిన్నకోడూరు మండల

# ప్రధానకార్యదర్శిగా మహమ్మద్ సలీమ్

### నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు మాజర్ మాలిక్

చిన్న కోడూరు, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీమ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ సమక్షంలో మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ మండలంలో మైనారిటీల సంక్షేమం కోసం తన వంతుగా సాయి శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మాజి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్, ఎస్సీసెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర...

### కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు రైతులు...

తల్లాడ ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పర్యటించారు ఇటీవల అకాలంగా సంభవించిన గాలి దుమ్ములు మరియు అకాల వర్షం కారణంగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం తడిసి ముద్దయింది.నోటి కాడికి వచ్చిన ధాన్యం ఇలా ఒక్కసారిగా నష్టం వాటిల్లడం చేత రైతులు గగ్గోలు పెడుతిన్నారని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,నాయకులు దగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,కోడూరి వీర కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇస్నపల్లి అశోక్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్లమ్మ దేవాలయం

# నిర్మాణానికి రూ.5లక్షల విరాళం....

### - ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి సహకరిస్తా-

### ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన గాదగోని చక్రధర్ గౌడ్





నంగునూరు ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గౌడ సంఘం పెద్ద తాళ్లల్ల నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గాదగోని చక్రధర్ గౌడ్ రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండలం ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ విజ్ఞప్తి మేరకు చక్రధర్ గౌడ్ మంగళవారం పెద్ద తాళ్ళల్ల నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులతో ఆలయ నిర్మాణం చర్చించారు. దేవాలయం నిర్మాణం పూర్తి కావడానికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. చక్రధర్ గౌడ్ ను నంగునూరు గౌడ సంఘం సభ్యులు సన్మానించారు. నంగునూరు గౌడ సంఘం తరపున చక్రధర్ గౌడ్ కు, ఇందుకు సహకరించిన గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు తాళ్లపల్లి వీరయ్య గౌడ్, కోల సతీష్ గౌడ్, కోల అంజయ్య గౌడ్, కోల యాదగిరి గౌడ్, గౌడ సంఘం సభ్యులతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలేరు అడ్వకేట్ బార్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు.తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు.అధ్యక్షులు మిరియాల వనమరాజు,అధ్యక్షతన ఎన్నికల అధికారులు హనుమంతు,సిద్ధులు,మురళీకృష్ణ నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన బార్ ఎన్నికల్లో అధ్యక్షులుగా మిరియాల వనమరాజు ఎన్నికయ్యారు.ఆయనతోపాటు ఉపాధ్యక్షుడుగా తుంగ హరికృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ఎండి చాంద్ పాషా,సహాయ కార్యదర్శిగా రావుల రవీందర్, కోశాధికారిగా ఫారునది రవికుమార్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తమ ఎన్నికకు సహకరించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము



చేయకుండా న్యాయవాదుల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు జూకంటి రవీందర్ పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు.

## విద్యార్థినీలకు మహిళా రక్షణ

# అంశాలపై అవగాహనా కల్పించిన పోలీసులు

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):కేజీబీవీ వంటిమామిడి స్కూల్ విద్యార్థినిలకు మంగళవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహనా కల్పించారు.షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దునీ పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతన్నారు.చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను, మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలపాలని



సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏఎస్ఐ అండాలు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి....

### విద్యార్థులు, యువకులతో పాదయాత్ర

నంగునూరు, ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక):వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహించే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు తరలిరావాలని బీ ఆర్ ఎస్ యువజన విభాగం మండల నాయకుడు ఎం.డి.గఫూర్ కోరారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు పాద యాత్రకు భారీగా తరలిరావాలని కోరారు. పాదయాత్రకు వచ్చే విద్యార్థి యువ నాయకులు తమ పేరును, మొబైల్ నెంబర్, టీ షర్టు సైజును బుధవారం సాయంత్రం లోగా ఇవ్వాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి విద్యార్థి యువ నాయకుల పాదయాత్రలో భాగంగా సిద్దిపేట నుండి వరంగల్ కు ఈనెల



27 వ తేదీన జరిగే రజతోత్సవ సభకు పాదయాత్రతో వెళ్లడం జరుగుతుందన్నారు. పాదయాత్రను ఈనెల 25 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సిద్దిపేటలో ప్రారంభిస్తారని తెలిపారు. పాదయాత్రను ప్రారంభించిన అనంతరం హరీశ్ రావు పాద యాత్రలో పాల్గొంటారని చెప్పారు. ఈ పాదయాత్రలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## డాక్టరేట్ పట్టా పొందిన చాట్లపల్లి అమూల్య

## పేదింట్లో వికసించిన విధ్యా కుసుమానికి అభినందనలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15 రాజపేట మండల కేంద్రానికి చెందిన చాట్లపల్లి సిద్దు( సిద్దు ఫోటో స్టూడియో) సునీతల కూతురు చాట్లపల్లి అమూల్య డాక్టరేట్ పట్టా పొంది పలువురి ప్రశంసలు,అభినందనలు అందుకున్నారు.ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు సంపాదించుకొని చక్కటి విద్యాభ్యాసం చేసి డాక్టరేట్ పట్టా దక్కించుకుంది.కాన్వకేషన్ రోజు చాట్లపల్లి అమూల్య తల్లిదండ్రులు సిద్దు సునీతలను ఇన్స్టిట్యూట్ వారు ప్రత్యేకంగా అభినందించారు.పేదింట్లో వికసించిన విద్యా కుసుమం అమూల్యను రాజపేటలోని పలువురు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.పేదవారి కష్టాలను స్వయంగా చూసి అనుభవించానని పేదలకు వృత్తి ద్వారా సేవ చేస్తానని అమూల్య ఆమె తల్లిదండ్రులు చెప్పారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ

# వేడుకలకు భారీగా తరలి రావాలి..

### .ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) హత్నూర మండలంలో గోడపత్రికనుఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 27 వ తేదీన వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ వేడుకలకు తరలి రావాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా హత్నూర మండల పరిధిలోని మంగాపూర్ గ్రామంలో గోడ పత్రికను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు,పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగినటువంటి అభివృధిలో భాగంగా రైతు సంక్షేమం,మహిళా సంక్షేమం,యువ సంక్షేమం చూసినం ..కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన పదహారునెలల్లో రైతులు, మహిళలు, వృద్ధులు గానీ పడుతున్న టువంటి ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సినటువంటి అవసరముందన్నారు, కేసీ ఆర్ రాజ్యం వస్తేనే మళ్ళీ మా బతుకులు బాగుపడుతాయని విశ్వాసంతో ప్రజలు ఉన్నారని అన్నారు,రాబోయే స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని అలాగే మళ్లీ కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరచి అధికారంలోకి తీసుకొచ్చేవిధంగా పార్టీ నాయకత్వం సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, వావిలాల నర్సింలు నర్సింహా రెడ్డి , దామోదర్ రెడ్డి,శివ శంకర్ రావు, ఆశయ్య,అర్జున్, గొల్ల కృష్ణ, మాయిని శ్రీకాంత్,కిషోర్,సురేష్ గౌడ్ మహేందర్ రెడ్డి,అజ్జు,తదితరులు పాల్గొన్నారు..

# సంపాదకీయం

## యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?

రష్యాపై యూరప్ దేశాలు యుద్ధానికి తలపడే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రస్తుతం ఒక చిక్కు సమస్యగా కనిపిస్తోంది. రష్యా యూరప్‌ను ఆక్రమించుకునే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తోందంటూ యూరప్ దేశాలు పదే పదే చేస్తున్న ప్రచారం బొత్తిగా అర్థం లేనిది. గతంలో అమెరికా గోర్బచేవ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం నాటో తూర్పు దిశగా (రష్యా వైపుగా) విస్తరించేందుకు పూనుకోకూడదు. కాని, ఆ హామీని ఉల్లంఘించి రష్యాను రెచ్చగొట్టింది నాటో సభ్య దేశాలే. ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పూనుకుని రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మిన్స్క్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని భగం చేశాయి. ఆ ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే అసలు యుద్ధమే జరిగేది కాదు. రష్యాను ఎలాగైనా లొంగదీసుకుని అక్కడ ఉన్న సహజ వనరుల మీద తన పెత్తనాన్ని చెలాయించాలన్నదే నాటో దేశాల లక్ష్యం. బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న స్వల్ప కాలంలో పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు రష్యాను తమ పెత్తనం కిందకు తెచ్చుకోవచ్చునన్న కలలు కన్నారు. కాని ఆ కల ఎక్కువ కాలం నిలవలేదు. కాని వాళ్ళ ఆశలు మాత్రం అలానే ఉన్నాయి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సోవియట్ యూనియన్ యూరప్‌ను ఆక్రమించు కుంటుందంటూ సాగించిన తప్పుడు ప్రచారాన్నే మళ్ళీ ఇప్పుడు తలకెత్తుకున్నారు. అర్థం పర్థం లేని ఈ ఎత్తుగడ పైకి చూస్తే చిన్నపిల్లలాటలా కూడా అనిపిస్తోంది. అయితే ఇక్కడో ప్రశ్న తలెత్తుతుంది. ఒకపక్క అమెరికా ఎలాగైనా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న పట్టుదలతో ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంలోనే అంతర్లీనంగా రష్యా ఎటువంటి దురాక్రమణకూ పాల్పడలేదని అంగీకరించినట్లైంది. అయినప్పటికీ, యూరప్ ఇంకా 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ఎందుకు కొనసాగిస్తోంది? ఈ ప్రశ్న ముఖ్యంగా జర్మనీ విషయంలో బాగా వర్తిస్తుంది. రష్యాపై ఆంక్షలు విధించిన కారణంగా గణనీయంగా నష్టపోయిన దేశం జర్మనీయే. అంతవరకూ చౌకగా లభిస్తున్న రష్యన్ ముడిచమురు బదులు ఖరీదైన అమెరికన్ ముడిచమురును కొనవలసి వచ్చింది. దాని ఫలితంగా జర్మనీలో ఉత్పత్తి ఖర్చు బాగా పెరిగిపోయింది. దాంతో పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాలను వేరే దేశాలకు తరలించడం ప్రారంభించారు. ఆ విధంగా జర్మనీలో పరిశ్రమలు మూతబడడంతో బాటు, అక్కడి ప్రజల జీవన వ్యయం కూడా బాగా పెరిగిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం గనుక ముగిసిపోతే దాని వలన జర్మనీకి తక్కిన దేశాల కన్నా ఎక్కువగా ఊరట లభిస్తుంది. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. అయినప్పటికీ జర్మనీ ఇంకా రష్యా మీద యుద్ధానికి కాలు దువ్వడం దేనికి? ఈ పరిణామాలను బట్టి సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం, పోటీ మళ్ళీ తీవ్రం అవుతున్నట్టు నిర్ధారణకు రాకూడదు. ఆ యా బడా పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాల మధ్య శత్రుత్వం నెలకొని వుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం పెరగడానికి దారి తీస్తుంది. కాని ఇక్కడ అటువంటి శత్రుత్వం లేదు. రష్యా ఎడల అనుసరించవలసిన వైఖరి విషయంలో వేరు వేరు దృక్పథాలు ఉన్నాయి. అంతే. లెనిన్ వివరించినట్టు, బడా పెట్టుబడిదారీ కూటములు వివిధ భౌగోళిక ప్రాంతాలపై ఆధిపత్యం కలిగివుండిన కాలంలో వాటి మధ్య శత్రుత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. కాని ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతోంది. అందుచేత సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం చడీ చప్పుడూ లేకుండా ఉంటుంది. పైగా ఇప్పుడు జర్మనీ గాని, తక్కిన యూరోపియన్ దేశాలు గాని రష్యాతో శాంతి సంధి కుదుర్చుకోవడం తప్ప ఘర్షణను కొనసాగించడం వలన ఎటువంటి ప్రయోజనాలూ పొందలేవు. పైగా, ఎంతకాలంపాటు ప్రస్తుత యుద్ధం కొనసాగినా, దాని ద్వారా రష్యాను ఓడించడం ఏ విధంగానూ సాధ్యం కాదు. అయితే ఇక్కడ ఒక వాదనను చేయవచ్చు. అమెరికా రక్షణ ఛత్రం నీడలో ఇంతవరకూ ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింది. ఇప్పుడు అమెరికా పక్కకు తప్పుకుంటానని అంటోంది. అట్టి పరిస్థితిలో ఆ యుద్ధాన్ని కొనసాగించడానికి యూరప్ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచడం అవసరమే కదా. అలా చేయకపోతే, రేపొద్దున ఎటువంటి సంధి కుదిరినా, అందులో యూరప్ దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం సాధ్యం కాదు. అలా రక్షణ వ్యయం పెంచాలంటే సంక్షేమ చర్యల మీద చేసే ఖర్చు తగ్గించి ఆ మేరకు రక్షణ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఆ ప్రజలకు సర్దిచెప్పి తమ చర్యను సమర్ధించుకోడానికి 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారీ ద్రవ్య లోటును ఆమోదించదు. అటువంటి లోటు వలన ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయని, పెట్టుబడిదారీ స్వేచ్ఛకు భారీ ద్రవ్య లోటు ఆటంకం అని అది భావిస్తుంది. అయితే ఒక పొరుగు దేశం నుండి ప్రమాదం ముంచుకొస్తోందన్నప్పుడు ఇటువంటి అభ్యంతరానికి అంతగా బలం ఉండదు. పైగా యుద్ధ ప్రయత్నాలు కూడా ఆర్థిక కార్యకలాపాలను, ఉపాధిని పెంచుతాయి. అందుచేత ద్రవ్యలోటు పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి గల అభ్యంతరాన్ని పక్కకు పెట్టవచ్చు. తాజాగా జర్మనీ తన రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వ రుణ పరిమితిని పెంచుకోడానికి చట్టం చేసింది. యుద్ధ ప్రమాదం రష్యా నుండి పొంచి వుందని ప్రచారం చేయడం ద్వారా సంక్షేమ చర్యలకు కోతలు పడినందువలన ప్రజల్లో తలెత్తే వ్యతిరేకతను కూడా చల్లార్చవచ్చు. అయితే ఈ వాదన కొంతవరకూ సమంజసంగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా వివరించడానికి ఇది సరిపోదు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్వే ధోరణి యూరోపియన్ దేశాలలో ట్రంప్ అధికారంలోకి రావడానికి మునుపే తలెత్తింది. పచ్చి మితవాద, నయా ఫాసిస్టు రాజకీయ కూటములలో కన్నా, మధ్యేవాద ఉదార బూర్జువా కూటములే ఎక్కువగా ఈ రష్యన్ ప్రమాదం గురించి చాలా బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఉదాహరణకు జర్మనీ లోని పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డి జర్మనీని మరింత సైనికీకరణ చేయడానికి గాని, అణ్వాయుధాలను సమకూర్చుకోడానికి కాని వ్యతిరేకించదు. బలంగానే సమర్ధిస్తుంది, కాని ఆ పార్టీ కన్నా ఎక్కువగా ఇప్పుడు అక్కడ అధికారంలో ఉన్న సోషల్ డెమొక్రాట్లు, ఫ్రీ డెమొక్రాట్లు, గ్రీన్స్ లేదా ఇటీవల విజయాలు సాధించిన క్రిస్టియన్ డెమొక్రాట్-క్రిస్టియన్ సోషల్ యూనియన్ కూటమి ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎక్కువగా రెచ్చిపోతున్నాయి. ఇటలీ లోని నయా ఫాసిస్టు మెలనీ కాని, హంగరీ లోని నయా ఫాసిస్టు ఓర్బన్ కాని ఈ విషయంలో అంతగా రెచ్చిపోవడం లేదు. దీనిని బట్టి ఒక నిర్ధారణకు రావచ్చు. నయా ఫాసిస్టు రాజకీయ శక్తులు ఆర్థిక సంక్షోభ సమయంలో బడా పెట్టుబడి ఆధిపత్యాన్ని నిలబెట్టడం కోసం ఏదో ఒక 'అంతర్గత' శత్రువును సృష్టించి (ఏదో ఒక మైనారిటీ తెగకు గాని మైనారిటీ మతానికి గాని చెందిన సమూహాన్ని) ప్రజలలో ఆ శత్రువు పట్ల విద్వేష భావాన్ని రెచ్చగొట్టి వారి దృష్టిని ఆ వైపు మళ్ళిస్తాయి. తద్వారా జీవన సమస్యల నుండి, నిరుద్యోగం వంటి సవాళ్ళ నుండి వారి దృష్టిని తప్పిస్తాయి. అదే మధ్యేవాద ఉదార బూర్జువా రాజకీయ శక్తులు 'బాహ్య శత్రువు' వైపు ప్రజల దృష్టిని మళ్ళిస్తాయి. ఇప్పుడు యూరప్‌లో రష్యాను అటువంటి బాహ్య శత్రువుగా చిత్రిస్తున్నది అందుకే. ఇది ఈ మధ్య తలెత్తిన ఒక కొత్త ధోరణిగా భావించవచ్చు.

## కేసీఆర్ రైతులను రాజును చేశారు..

# రేవంత్ రైతులను మోసం చేశారు

- దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్... - కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ లో లక్షల బస్తాలు ధాన్యం తడిసిన కనికరం లేదు.. - రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు:మాజీ ఎమ్మెల్యే సండ్ర





కల్లూరు ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) అకాల వర్షంతో తడిచిన మొలకలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ శివాలయం వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు,అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ... తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. బస్తాలు ఇవ్వకపోవడం,ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిల్లర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే నేడు ఈ పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాళీ గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని, మండలంలో ఒక గ్రామంలో ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వారు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని, విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పశ్చిమ బెంగాల్ నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు.. రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు, ధాన్యం బస్తాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్లల్లో మంచి రాజకీయాలు చేస్తున్నారని ఎన్నడూ లేని విధంగా రైతులపై కక్షగా చెబుతున్నారని ఆరోపించారు. కనీసం కలెక్టర్ కానీ జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి. మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోగోలు లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ కల్లూరు,తల్లాడ మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పెదకంటి రామకృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, సీఎచ్ కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, వాసిన నారాయణరావు, గంగవరపు. శ్రీనివాసరావు, కళ్యాణపు కొండలరావు, నందిగాం ప్రసాద్, రాఘవులు, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, బారిష్టర్, షరాబు వెంకటేశ్వరావు, వీరకృష్ణ, నాగయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు,పుల్లయ్య బంజార, గొల్లగూడెం గ్రామ రైతులు, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14.. (తెలంగాణ పత్రిక) ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కేంద్రాలను ఎమ్మెల్యే మంగళవారం నాడు నస్తీపూర్, కాసాల, దౌల్తాబాద్, రెడ్డి ఖానాపూర్, హత్నూర, తదితర గ్రామాలలో ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వడ్లు తరలించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కేంద్రాలలో లభిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫర్విన్ షేక్, మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న,ఎంపీడీవో శంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పిఏసిఎస్ చైర్మన్లు దుర్గారెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు




పుల్లయ్య గారి రామచంద్రారెడ్డి, బైసాని వెంకటేశంగుప్తానర్సింహారెడ్డి, డైరెక్టర్ రావులకోరి వెంకటేష్ యూత్ ప్రెసిడెంట్ కిషోర్,శేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ దూడి పోచయ్య, అర్జున్ శంకర్, రైతులు పాల్గొన్నారు..

## ప్రభుత్వం వెంటనే స్పందించి

# హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,, (తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని సమీకృత హాస్టల్లో గత రెండు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ కావడంతో 30 మంది అనారోగ్యం పాలవ్వడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజేందర్ ఈరోజు హాస్టల్లో తనిఖీలు చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ హాస్టల్లో ఎలాంటి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి అని, చాలా దీనస్థితిలో హాస్టల్ ఉందని. అక్కడ ఉన్నటువంటి వంట శాల చాలా దారుణంగా ఉందని కనీసం బాత్రూం సౌకర్యాలు కూడా సరిగ్గా లేని పరిస్థితి అని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా రాజేందర్ మాట్లాడుతు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం విషయంలో సొమ్మొకరిది సోకొకరిది అనేలా మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి సన్నబియ్యాన్ని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు కనీస సౌకర్యాలు లేని ఈ హాస్టల్ యొక్క సమస్యలను పరిష్కరించడం జరిగేలా సమస్యల పరిష్కారానికి పనిచేసేలా ఉండాలి వారఅన్నారు.ఈ కార్యక్రమంలో వెల్మకన్న మాజీ సర్పంచ్ బిజెపి నాయకులు రాజేందర్ మండల పార్టీ అధ్యక్షులు రాకేష్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మైపాల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మోమిన్ కృష్ణ బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## -సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురయ్యారు విద్యార్థులకు పరామర్శించిన వినోద్ నాయక్ గిరిజన జన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:15 ( తెలంగాణ దినపత్రిక ) మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ,కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శించారు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు వార్డెన్ నిర్లక్ష్యం తో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు భయ బ్రాంతులకు ఉరిచేసినా వర్కర్లకు వార్డులను వెంటనే సస్పెండ్ చేయాలి, గిరిజన జన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్ తెలిపారు మండల కేంద్రంలోని, సమకృత బాలికల హాస్టల్ లో ఆదివారం రోజున ఇడ్లీ ఫుడ్ పాయిజన్ తో 30 మంది విద్యార్థులకు అస్వస్థలకు గురయ్యారు విషయం తెలుసుకున్న, "వినోద్ నాయక్ కొర్ర శ్రీను నాయక్" బృందం సోమవారం,మంగళవారం రెండు రోజులు కుడా సందర్శించారు ఉదయం 10 గంటలకు సమీకృత బాలికల హాస్టల్ ను సందర్శించారు సందర్శనలు భాగంగా ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు,వార్డెన్ ను మరియు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు చికిత్స పొందుతున్న విద్యార్థులు పరామర్శించారు మెనూ ప్రకారం ఏది కూడా అందించడం లేదన్నారు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్న వార్డెన్లపైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు అలాగే హాస్టల్ వాడెన్ ను



మరియు వర్కర్స్ లకు వెంటనే సస్పెండ్ చేయాలని"గిరిజన జన సమితి" తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్" కోరారు సస్పెండ్ చేయని యెడల కలెక్టర్ కార్యాలయం ని ముట్టడి చేస్తామని,వినోద్ నాయక్ కోరారు పాల్గొన్నవారు గిరిజన సంఘ నాయకులు కొర్ర శ్రీను నాయక్, మరియు గిరిజన సంఘ బృందం.

## చేగుంట మండలంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర




మెదక్ జిల్లా చేగుంట మండలం తెలంగాణ పత్రిక ,ఏప్రిల్ 15 : చేగుంట మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామంలో ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేప్పటి ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రెటరీ , కొండి శ్రీనివాస్, మొజామిల్,ట్రెజరర్ బల్ రెడ్డి, ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ స్టాలీన్ నర్సింలు, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రే స్వామి మాజీ సర్పంచ్ నాగమణి,చౌడం నర్సింలు, యాట యాదగిరి,కొండి రాజు,కొండి మల్లేశం, యాట నరేష్, శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిన్నకోదూరు, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామంచ గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. 2003-2004వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఏకతాటిపైకి వచ్చి వివిధ రంగాలలో స్థిరపడినప్పటికీ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు బోనాల బాలరాజ్, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, విజయ భాస్కర్, రాం భాస్కర్, లచ్చయ్య, నాగార్జున రెడ్డి, జ్యోతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక పోషించిన కరుణాకర్ ని పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## కోతుల సంచారంతో ఆందోళన చెందుతున్న ప్రజలు

### కోతుల బెడద నుండి కాపాడాలని ప్రజల విజ్ఞప్తి



చేర్యాల, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణంలో రోజురోజుకు కోతుల బెడద అధికం అవుతుంది. కోతులు ఇంట్లోకి వచ్చి ఆహార పదార్థాలను పాడు చేస్తున్నవి. ఇంటి పైన పడుకొని రాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంటి పైన ఆరబెట్టిన ధాన్యాలను పాడు చేస్తున్నవి. రోడ్డుపైన వెళ్లే వారిని వెంబడించి కరుస్తున్నవి. ఎందరో గాయలపాలై హాస్పిటల్లలో చేరి చికిత్స పొందారు. ఈ వాడ ఆవాడ అని కాకుండా చేర్యాల మొత్తం కోతులు వ్యాపించి ఉన్నవి. కోతులను చూస్తే మహిళలు, చిన్నపిల్లలు ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ వెళుతున్నారు. వ్యాపార షాపులలో, పండ్ల షాపులలోకి వెళ్లి పదార్థా లను పాడు చేస్తున్నాయి. కోతులను పట్టుకుని ఊరు బయట వదిలిపెట్టాలని ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రజలను, ప్రాణాలను కాపాడి గాయాల పాలు రాకుండా కోతుల బారి నుండి రక్షించాలని, ఉన్నత అధికారులు దృష్టిపెట్టి కోతుల బారి నుండి రక్షించాలని చేర్యాల పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## యూత్ కూలీ... రూ 3వేలు.!

### - రజతోత్సవ సభకు కూలీ పని చేసిన యువతజన విభాగం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పార్టీ , మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు సిద్దిపేట నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో గౌరీ మిర్చి బండివద్ద ఈ నెల 27వ తేదీన భారత రాష్ట్ర సమితి చలో వరంగల్ కేసీఆర్ భారీ బహిరంగ సభకు నిధి సేకరణలో భాగంగా మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో గౌరీ మిర్చి బండి వద్ద సిద్దిపేట నియోజకవర్గం సంబంధించిన యువకుల ఆధ్వర్యంలో ఒక్కరోజు కూలీలుగా చేశారు. వారి పనికి గౌరీ బండి యజమాన్యం రూ.3000 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మ రజినీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పేర్క బాబు, ఆకుబత్తిని రాము, సామల సాయి ప్రేమ్, బెల్లంకొండ వెంకట్, కర్రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



ఊరుకొండ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో మంగళవారం రోజు బొమ్మరాసిపల్లి గ్రామ పరిధిలోని కొత్తకుంట దగ్గర పూడికతీత పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించడం జరిగింది. కూలీలతో మాట్లాడి కొలతల ప్రకారం పనిచేయడం వల్ల రోజుకూలీ రూ. 307/- వస్తుందని, ఎండాకాలం కావడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, షేడ్ నెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు లక్ష్మణ్ ఎంపీఓ, నర్సింహా ఏ పి ఓ, శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి, ఎల్లయ్య ఎఫ్. ఏ. పాల్గొన్నారు. రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను, నర్సరీ రికార్డులను పరిశీలించి అప్డేట్ చేసేందుకు కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగిందని ఎంపీడీవో అన్నారు.

# ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15:పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఆలేరు 5 వ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం సిడిపిఓ రేఖల స్వరాజ్యం మాట్లాడుతూ..బిడ్డ యొక్క 1000 రోజుల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది. బిడ్డ ఆరోగ్యం ఎదగడానికి తల్లి తీసుకోవాల్సిన ఆహార అలవాట్లు బిడ్డ సంరక్షణ ముర్రుపాలు ప్రాముఖ్యత,కేవలం ఆర్నెల్ల వరకు తల్లిపాల ప్రాముఖ్యత,ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం,రెండు సంవత్సరాల వరకు తల్లిపాల కొనసాగింపు పై అవగాహన,రక్తహీనత కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారపు అలవాట్లు,పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత,మంచి తాగునీరు, ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలియజేయడం జరిగింది. అలాగే పెరుగుదల పర్యవేక్షణలో తీవ్ర లోపు పోషణ,అతి తీవ్ర లోప పోషణ పిల్లల యొక్క సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఉమారాణి పోషణ అభియాన్ డి పి ఏ స్వప్న ,జెండర్ స్పెషలిస్ట్ భార్గవి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పని ప్రదేశం నందు మంచినీటి సదుపాయం కల్పించాలి



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు మంచినీటి సదుపాయం కల్పించాలని మునగాల మండల ప్రత్యేక అధికారిని, డిప్యూటీ సిఈఓ డి.శిరీష అన్నారు. మంగళవారం మండల పరిధిలో గల నరసింహులగూడెం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు, వ్యవసాయ బావులకు వెళ్ళే రోడ్డు నిర్మాణం పనులు, కూలీల హాజరు నమోదు, మస్టర్ తనికి చేయటం జరిగింది. నర్సరీ నిర్వహణ సందర్శించారు. రేపాల గ్రామ పంచాయతీ నందు నర్సరీ నిర్వహణ పరిశీలించి కాళీ బ్యాగ్ లలో విత్తనాలు పెట్టాలని ఆదేశించారు. పని ప్రదేశం నందు మంచినీటి సదుపాయం కల్పించాలని పంచాయతీ కార్య కార్యదర్శులకు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఏపిఓ శైలజ, సెక్రటరీ బ్రహ్మ రెడ్డి , ఫీల్డ్ అసిస్టెంట్లు కళ్యాణి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హోమ్ గార్డ్ కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 15: జిల్లా పోలీస్ శాఖలో ఫింగర్ ప్రింట్ విభాగంలో హోమ్ గార్డ్ గా పనిచేస్తున్న యం.డి సలీం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. మాట్లాడుతూ పోలీస్ శాఖ లో హోమ్ గార్డ్ గా 34 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,హోమ్ గార్డ్ ఆర్. ఐ శ్రీనివాస్, హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రత చట్టం- 2013 అమలు తీరును పరిశీలన-చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల చైర్మన్ అభినందనలు వెల్లువ





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 15:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని అందరూ మెచ్చుకుంటున్నారని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి ,దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం- 2013 అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాలలో రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలు ,పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, అందరు మెచ్చుకుంటున్నారని అన్నారు. అంత్యోదయ కార్డులకు పంచదార కేటాయించాలని ప్రజలు కోరారని, అదేవిధంగా చౌకధర దుకాణాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు వంటి అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు బాగున్నాయని, అలాగే దేవరకొండ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, గిరిజన బాలికల వసతి గృహం, వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి అక్కడ మెనూ ప్రకారం భోజనం, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశామని, నిబంధనల ప్రకారమే విద్యార్థులకు కల్పిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అధికారులు ,సిబ్బంది బాగా పనిచేస్తున్నారని, దీని ద్వారా జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఆయన అభినందన తెలియజేశారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రి లో రోగులకు అందిస్తున్న భోజనాన్ని, వంటగదిని, స్టోర్ రూమ్ ను ఆయన కమిషన్ సభ్యులతో కలిసి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏరియా ఆసుపత్రి 100 పడకల సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం 180 మంది వస్తున్నారని , 200 పడకల కోసం ప్రభుత్వానికి సిఫారసు చేసామని డిసిహెచ్ మాతృనాయక్ తెలిపారు. అయితే రాష్ట్ర ఆహార కమిషన్ ద్వారా 200 పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచేందుకు తమ వంతు కృషిగా లేఖ రాస్తామని చైర్మన్ తెలిపారు.రాష్ట్ర ఆహార కమిషన్ దేవరకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు .6 వ తరగతి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి ఆహార కమిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, భోజనం బాగుందా? గుడ్డు ఇస్తున్నారా ?నాన్ వెజ్ ఎప్పుడు పెడుతున్నారని? విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థినిలకు అప్పుడప్పుడు రక్త పరీక్షలు నిర్వహించాలని, దీనిద్వారా రక్తహీనతను తెలుసుకొని వారికి సరైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వంటగదిని తనిఖీ చేశారు. ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడగగా టమాట రైస్, సాంబార్ ఇచ్చామని వంట మాస్టర్ తెలిపారు .72 మంది విద్యార్థులు ఈ హాస్టల్ లో ఉన్నారని, వార్డెన్ ఇమ్మానియేల్ తెలుపగా, గుడ్లు ఎలా ఇస్తున్నారని? సైజు ఎలాంటివిస్తున్నారని? అడగడమే కాకుండా స్టోర్ ను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి రికార్డులను నిర్వహించాలని, ఒకవేళ వారు పౌష్టికాహారలోపంతో బాధపడుతున్నట్లయితే కమిషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేసి సరైన భోజనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆ తర్వాత కమిషన్ మైనార్టీ రెసిడెన్షియల్ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు.ఇక్కడ విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ, భోజనం, ఇతర వివరాలను మైనార్టీ సంక్షేమ అధికారి విష్ణు కమిషన్ కు వివరించారు.అమలు చేస్తున్న మెనూ, భోజనం ఇతర విషయాల పట్ల కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసింది.రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శారద, భారతి, జ్యోతి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ఖాజా నజీమ్ అలీ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి ,తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## - నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

## - బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక):ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్రంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం మనూర్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ బహిరంగ సభ ద్వారా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కీలక ఉపన్యాసం చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు దిశానిర్దేశం బిఆర్ఎస్ శ్రేణులకు సూచిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ జడ్పీటిసి నాగేందర్,మాజీ ఎంపిటిసి ముజామీల్, జనార్ధన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సలీం, మాజీ సర్పంచులు శివాజీ రావు,సుధాకర్, రాజేందర్ రావు, కిషన్ రావు, వెంకట్రావు, సంజీవులు, నర్సింలు, అమృత రావు, నర్సింలు, మాజీ ఎంపిటిసి రాజు, నాయకులు అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి ముజిబ్ పటేల్, మాన్నాన్, గోపాల్, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.







# విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి..!

## - ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం-- లింగమూర్తి, సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్.






హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నవ భారత్ హై స్కూల్లో మంగళవారం రోజున పేద విద్యార్థుల కోసం పాలీసెట్ ఉచిత బోధనాతరగతులు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు ఏబీవీపీ కార్యకర్తలు ఆచరించే జ్ఞానం, శీలం,ఏకత నుండి ప్రతి విద్యార్థి ప్రేరణ పొందాలన్నారు ఏబీవీపీ విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై ఆందోళనాత్మక కార్యక్రమాలు చేస్తూనే మరొక పక్క నిర్మాణాత్మక కార్యక్రమాలు కూడా చేస్తుందన్నారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత బోధనా తరగతులు, మహిళలకు ఆత్మ రక్షణ కోసం మెలుకువలు నేర్పించడానికి మిషన్ సాహసి , పర్యావరణ పరిరక్షణకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారుఏబీవీపీ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తుందన్నారు అదేవిధంగా అన్ని వర్గాల విద్యార్థుల కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు కులాలకు మతాలకు అతీతంగా ఏబీవీపీ విద్యార్థుల మధ్య ఐక్యత తీసుకురావడానికి పనిచేస్తుందన్నారు కళాశాలలో విశ్వవిద్యాలయాల్లో తిష్ట వేసిన దేశ వ్యతిరేక శక్తులను తరిమికొట్టడానికి ప్రతి విద్యార్థి పని చేయాలన్నారు కమ్యూనిస్టులు స్వీట్ కోటెడ్ పాయిజన్ లాంటివారన్నారుకమ్యూనిస్టులు , సోషలిస్టులు రాజ్యాంగానికి ప్రధాన శత్రువులని అంబేద్కర్ గారు ఆనాడే చెప్పారన్నారు ఉచిత బోధనా తరగతులు నిర్వహిస్తున్న హుస్నాబాద్ ఏబీవీపీ శాఖను అభినందించారు.నిరుపేద విద్యార్థులు ఈ ఉచిత బోధనా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్,నగర సంయుక్త కార్యదర్శి చరణ్, కన్వీనర్ సంతోష్,నవ భారత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,,కరెస్పెండెంట్ గంగరవేణి రవి మరియు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక)హైద్రాబాద్ వాసి మిట్టపల్లి వెంకటేశ్వర్లు సహకారంతో మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అల్పాహారం, అరటిపండ్లు మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెకు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జన్మదినం ఆశ్రమాల్లో జరుపుకోవడం అభినందనీయం దాతకు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నరసింహారావు కాంతామణి దంపతులు, ఆశ్రమ సిబ్బంది వాచే పల్లె జ్యోతి, పలువురు పాల్గొన్నారు.

# బరిగే శ్రీనివాస్ కుమారుని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15:ఆలేరు ద్వారక నగర్ లో కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్ కుమారుడు బరిగే వెంకటేష్ ప్రమాదవశాత్తు కింద పడడం వల్ల లెగ్మెంట్ విరగడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం రోజున వారి కుమారుని పరామర్శించారు.వారిని మనోధైర్యం ఉండాలని అన్నారు.వారితోపాటు కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ వెంకటరాజు గంధం మల్ల అశోక్ ఆరె ప్రశాంత్ సిద్దులు పర్రె రమేష్ బదురుపేట నరసింహులు అఖిల్ జాంగిర్ కాసుల భాస్కర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# దొంగను పోలీసులకు అప్పగించిన తండా వాసులు



మఠంపల్లి,ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం సుల్తాన్ పురం తండా లోగల ఆంజనేయస్వామి, ముత్యాలమ్మగుడిలో గంటలు సోమవారం అపహరణకు గురికాగా అదిగమనించిన ప్రజలు దొంగ ను చాకచక్యంగా పట్టుకొని పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ ఐ పి. బాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరు యూనిఫారం లేని పోలీస్ గా భాద్యతగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరుతు తండా ప్రజలను అభినందించారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక)ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... పాపన్నపేట్ మండల పరిధి నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్ (39) బిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 12న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.పాపన్నపేట గ్రామ శివారులోని స్నానం చేసేందుకు సాలం చెరువు వద్దకు వెళ్ళాడు.ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.మంగళవారం సాలం చెరువు వైపు వెళ్లిన స్థానికులకు చెరువులు మృతదేహం కనిపించింది.పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.గోపాల్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):మంగళవారం గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు 2025-26 సంవత్సరానికి గాను ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చెన్ రాజ్ పండరి వరుసగా రెండవ సారి అధ్యక్షునిగా గెలుపొందారు. ఉపాధ్యక్షునిగా నరేష్ చారి, ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్, సంయుక్త కార్యదర్శిగా బింగి భాస్కర్, కోశాధికారిగా ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మొహమ్మద్ అబ్దుల్ గఫర్, అశోక్, అరవింద్ రెడ్డి, అంజలి లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వల్లం కొండ శ్రీనివాస్ తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలు,రేషన్ దుకాణాలు ఆకస్మిక తనిఖీలు

## -గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలి:రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ -గోలి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ పత్రిక, నల్లగొండ ఏప్రిల్ 15:నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్ చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీ,ఆయా పథకాల అమలుపై లబ్ధిదారులతో ముఖాముఖి,సంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం నల్గొండ జిల్లా, గిరిజన ప్రాంతమైన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జాతీయ ఆహార భద్రత చట్టం– 2013 అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషన్ ఒక చౌక ధర దుకాణాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ,హాస్టల్ ను తనిఖీ చేశారు.ఆయా ప్రభుత్వ సంస్థల తనిఖీ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల తనిఖీ సందర్భంగా విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలపట్ల శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. పాఠశాలల్లో పెరటి తోటలు పెంచాలని అన్నారు. కొండ మల్లేపల్లి పాల శీతలీకరణ కేంద్రంలోని విశ్రాంతి గృహం వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ అధికారులు కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కమిషన్ మండల కేంద్రంలోని 3 వ నెంబర్ చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, రేషన్ సరుకుల సరఫరా గురించి ఆరా తీశారు. స్టాక్ ఎంత ఉందని? రికార్డ్స్ నిర్వహిస్తున్నారా? తూకం ఎలా ఇస్తున్నారు ?సన్న బియ్యం లో నూకలు ఏమైనా వస్తున్నాయా? బియ్యం బాగానే ఉన్నాయా? లబ్ధిదారులు సన్న బియ్యం పట్ల ఎలా స్పందిస్తున్నారని? కమిషన్ సభ్యులు డీలర్ కిషోర్ ను ప్రశ్నించారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేసేందుకు నోడల్ అధికారి ,ఇతర అధికారుల పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారా ?ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారా ?అని





అడిగారు.తన దుకాణానికి 196 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతినెల కేటాయించడం జరుగుతుందని, అయితే దొడ్డు బియ్యం ఉన్నప్పుడు వాటిని పంపిణీ చేసేందుకు కనీసం 15 రోజులు పట్టేదని, కానీ సన్న బియ్యం వచ్చిన తర్వాత కేవలం 4 రోజుల్లోనే బియ్యం మొత్తం పంపిణీ పూర్తయిందని, సన్న బియ్యం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి నూకలు రావట్లేదని, మంచిగానే వస్తున్నాయని బాగానే ఉందని తెలిపారు.అక్కడే ఉన్న సన్న బియ్యం లబ్ధిదారులు శ్రీనివాస్ తో కమిషన్ సభ్యులు ముఖాముఖి మాట్లాడారు.తాను ఈ నెల 24 కిలోల సన్న బియ్యం తీసుకున్నానని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, పాత బియ్యం లాగే సన్న బియ్యం ఉన్నాయని, ఇవే బియ్యం బయట 50 రూపాయలకు దొరుకుతున్నాయని, ఇలాంటి బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం పేదవాడికి చాలా సంతోషమని, బియ్యం పంపిణీ లో ఎలాంటి సమస్యలు లేదని ,డీలర్ సైతం ఎలాంటి ఇబ్బందులకు గురి చేయటం లేదని శ్రీనివాస్ కమిషన్ కు తెలియజేశారు.ఆ తర్వాత కమిషన్ కొండమల్లేపల్లి మండలం దోనియాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలతో ముఖాముఖి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని ?గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారని? ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం కోసం కేంద్రానికి వస్తున్నారా? ఎలాంటి పౌష్టికాహారాన్ని ఇస్తున్నారని ?గుడ్డు సైజు బాగుందా? పౌష్టికాహారం ఇక్కడే తింటున్నారా లేక ఇంటికి తీసుకెళ్తున్నారా? పాలు, గుడ్లు, అన్ని సక్రమంగా ఇచ్చారా? లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా? రోజు ఇస్తున్నారా? అని అడిగారు.ఈ కేంద్రంలో 14 మంది పిల్లలకు మంగళవారం 10 మంది హాజరయ్యారని, 6 గురు గర్భిణీ స్త్రీలకు గాను, ముగ్గురు హాజరయ్యారని, పాలు, గుడ్లు, పండ్లు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని, ప్రతిరోజు వీటిని పంపిణీ చేస్తున్నామని నిర్వాహకురాలు బుచ్చమ్మ తెలుపగా.. గర్భిణీ స్త్రీలతో కమిషన్ సభ్యులు మాట్లాడి నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పాలు, కందిపప్పు, తనిఖీ చేశారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఒక్కరికోసం పెద్ద పాల ప్యాకెట్ విప్పడం వల్ల పాలు వృధా కాకుండా చిన్న ప్యాకెట్లు ఇస్తే అందరికీ సరిపోయే విధంగా ఏర్పాటు చేయవచ్చని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పిల్లలతో బారు ముఖా ముఖి మాట్లాడి రైమ్ పాడించుకొన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు ఇబ్బందులు పడకుండా వారి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గర్భిణీ, బాలింతలు వారి సమస్యలను తీర్చేందుకే ఫుడ్ కమిషన్ ఉందని తెలిపారు. అనంతరం కమిషన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగదిని మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు .ఎంతమంది విద్యార్థులు ఉన్నారని? ఎంత వండుతున్నారని? రికార్డులు నిర్వహిస్తున్నారా? ఎన్ని కిలోలు వండారు? అని వంటవారిని అడిగారు.చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, శారీరక శ్రమ ఉండే విధంగా ఆటలాడించాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే వారు ఏదైనా సాధించడానికి ఉంటుందని, శారీరక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, పాఠశాలలో బడి తోటను పెంచాలని, ఆహార భద్రత అధికారితో అప్పుడప్పుడు వంటలను తనిఖీ చేయించాలని సూచించారు.ఆ తర్వాత కమిషన్ సభ్యులు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలను తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్ ను, మధ్యాహ్నం భోజనం, వంట సరుకులు తనిఖీచేశారు. గుడ్లు సరిగా ఇస్తున్నారా? రికార్డులు నిర్వహిస్తున్నారా? అని అడిగారు.దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్పి సీఈవో కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి, డీఈఓ బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తహసిల్దార్ అన్వర్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు కమిషన్ వెంట ఉన్నారు.

# జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా పక్కప్రణాళికతో త్రాగునీటి సరఫరా కలెక్టర్..

## ..త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి-త్రాగునీటి సరఫరా,, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.. ..మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) త్రాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వేసవిలో త్రాగునీటిసరఫరా,,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని . ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలనిసూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు



సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టుఅందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందినినియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారుఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు.ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడంజరుగుతుందనిప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## .మాజీఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, (తెలంగాణప్రతినిధి) ..సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మార్కెట్ యార్డ్, పెద్దాపూర్ రైతు వేదిక , మల్కాపూర్ పిఎసిఎస్ కేంద్రంలో ,తోగర్ పల్లి లో పిఎసిఎస్ కేంద్రంలో యాసంగి (రబి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి ... .పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ప్రారంభించారు... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోళ్ళు చేయాలని ఎమ్మెల్యేసూచించారు... ఒక ధాన్యం గింజ తడవకుండా వారికి అవసరైన టార్పాలిన్లు, ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే తెలిపారు... అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా 500 రూపాయలు ఇస్తామని ప్రకటించింది... ప్రకటించిన విధంగానే దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు డిమాండ్ చేశారు... రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఊరించి ఉసూరుమనిపించింది... ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...కాంగ్రెస్ పార్టీ తాము







అధికారంలోకి వస్తే కౌలు రైతులకు సైతం రైతు భరోసా పథకాన్ని వర్తింపజేసి ఎకరానికి 7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించిందని ప్రకటించిన విధంగానే వెంటనే కౌలు రైతులకు భరోసా అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు...

# మొదటి విడతలో కోహెడ మండలానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు..!

## ఇందిరమ్మ ఇల్లు కు లక్ష రూపాయల చెక్కును పంపిణీ చేసిన మంత్రులు

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)కోహెడ మండలం పోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజవ్వ కి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.
ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పనులు బేస్మెంట్ వరకు పనులు జరుపుకున్న వారికి మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కులను అందజేసే ప్రక్రియ ప్రారంభం అయింది.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం లోని పోరెడ్డిపల్లి గ్రామంలో రాజవ్వ అనే మహిళ ఇందిరమ్మ మొదటి విడత లక్ష రూపాయల చెక్కును అందుకోవడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజవ్వ కి చెక్కు అందజేయడం జరిగింది. మిగతా లబ్ధిదారులు త్వరత్వరగా పనులు పూర్తి చేసుకొని చెక్కులు తీసుకునే విధంగా వ్యవహరించాలి. అదేవిధంగా ఏప్రిల్ చివరి వారంలో మొదటి విడత 3500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. అనంతరం రెండవ విడత 3500 ఇందిరమ్మ ఇళ్లకు ప్రతిపాదనలు చేస్తాం. గ్రామాల్లో కడు పేదలు , పూరి గుడిసెల్లో ఉ




ండేవారికి గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ లు ఎంపిక చేసి అవినీతికి తావులేకుండా అందరి సమక్షంలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ముఖ్యమంత్రి కోరారు. దాని ప్రకారమే హుస్నాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. ఈరోజు మొదటి విడతగా చెక్కు అందుకున్న కోహెడ పోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేసుకున్న మహిళకు అభినందనలు తెలుపుతున్నానని మంత్రి పొన్నం తెలిపారు.

# ప్రభుత్వ భూమిగా గుర్తించాలి పట్టా పాస్ బుక్కులు ఇచ్చి భూభారతి రికార్డు లో పొందుపరచాలి

తెలంగాణ పత్రిక/కొల్చారం/ ఎమ్మార్వో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ కొల్చారం మండలం. కొంగోడు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 209 లోగల భూమిలో కాస్ట్ లో ఉన్న రైతులకు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు . గత 70 సంవత్సరాల నుండి కాస్తులు లో ఉన్నామని అన్నారు. 2012 జూన్ 23న రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు సర్వే చేసి రెవెన్యూ భూమిగా గుర్తించారు అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు మొత్తం భూమి 93 ఎకరాలు సర్వే లో తేలింది అని అన్నాడు 2012 సంవత్సరంలో సర్వే చేసి ఇప్పటివరకు అధికారులు పాస్ బుక్కులు ఇవ్వకుండా కావాలనే ఆపినట్టు తెలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు 2018లో నరసాపూర్ ఆర్డీవో గారు రెవెన్యూ భూమిగా సర్టిఫికెట్ ఇష్యూచేశారని అన్నారు మళ్ళీ స్థానిక ఎమ్మార్వో గారు ఇది ఫారెస్ట్ ల్యాండ్ అని చెప్పడం దుర్మార్గంగా ఉందని అన్నారు ఫారెస్టు రెవెన్యూకు సర్వే జరిగిందని రికార్డ్ తో చూపించిన అధికారులకు అర్థం కావడం లేదని అన్నారు ఇది కావాలని రెవెన్యూ అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మళ్లీ సర్వే చేసి కొంగోడు గ్రామ రైతులకు రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు భరోసా రైతు బీమా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు దామానించదాసు .మాదిగ దుర్గయ్య. మాదిగ సామాన్య .దామరంచ లక్ష్మి సత్తెమ్మ సరే యాదగిరి యేసయ్య మల్లేశం కేకులు వినోద తదితరులు పాల్గొన్నారు



# చలో వరంగల్ సభకు ఉప్పెనలా తరలాలి :వంటేరు ప్రతాప రెడ్డి

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఉప్పెనలా తరలాలని బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ లోని శోభా గార్డెన్లో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వంటేరు ప్రతాప రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గజ్వేల్ అంటేనే బిఆర్ ఎస్ అని అన్నారు. ప్రతి గులాబీ సైనికుడు దండులా కదలాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి ప్రాతినిధ్యం వహించడం మన అదృష్టమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్దేనన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై వరంగల్ సభను విజవంతం చేయాలన్నారు.



# దళిత రత్న అవార్డును అందుకున్న ఉద్యమకారులు...

నంగునూరు, ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక):దళిత బహుజన ఉద్యమాలలో మమేకమై, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన ఇద్దరు ఉద్యమకారులకు దళిత రత్న అవార్డు దక్కింది. నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదగిరి దళిత రత్న అవార్డులను అందుకున్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉత్సవాల సందర్భంగా వీరికి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు.

– దండోరా ఉద్యమంతో...

నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ విద్యార్థి దశ నుంచి మొదలుకొని 24 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమంలో పనిచేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎం ఎస్ ఎఫ్) లో క్రియాశీల కార్యకర్తగా తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి ఎం ఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా దళిత, బహుజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎం ఎ, బీ ఎడ్, ఎల్ ఎల్. బి. పూర్తిచేసిన లింగంపల్లి శ్రీనివాస్ మంద కృష్ణ మాదిగ ప్రధాన అనుచరుడిగా దండోరా ఉద్యమంలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. దండోరా ఉద్యమంతో పాటు ఇతర సామాజిక ఉద్యమాలలో పాలు పంచుకుంటున్నారు. లింగంపల్లి శ్రీనివాస్ కృషిని గుర్తించిన బాబూ జగ్జీవన్ జీవన్ రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి దళిత రత్న అవార్డును ఇచ్చి సత్కరించింది. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న తన ఉద్యమ నేపథ్యానికి దళిత రత్న అవార్డు దక్కిందని చెప్పారు. తనను నిరంతరం ప్రోత్సహించిన మందకృష్ణ మాదిగ, అవార్డును అందించిన బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ, తన సామాజిక ఉద్యమానికి సహకరించిన వివిధ వర్గాల ప్రజాస్వామిక వాదులు, మీడియా పెద్దలు, తన ఉద్యమ భాగస్వాములు, ఉద్యమ సహచరులకు ధన్యవాదములు తెలిపారు. తనకు అవార్డు దక్కిన రోజే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జీవో విడుదల అవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మాదిగ, అణగారిన వర్గాల పక్షాన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత స్ఫూర్తితో పనిచేస్తానని తెలిపారు.

– దళిత జన సమితి స్థాపించి..

నంగునూరు మండలం గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదగిరి దళిత జన సమితి ఆధ్వర్యంలో దళితులు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. దళిత జన సమితిని 2019లో స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా అన్న గారిని వర్గాల ప్రజల చైతన్యానికి కృషి చేస్తున్నారు.



బొజ్జ యాదగిరి కార్యక్రమాలను గుర్తించిన బాబూ జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా బొజ్జ యాదగిరి కి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ దళిత రత్న అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. మరింత బాధ్యతతో, అంకిత భావంతో అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సమన్వయకర్త బొజ్జ రాకేష్, దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి గంగాధర్, రాష్ట్ర నాయకుడు ఎదునూరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసును చేదించిన పోలీసులు



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఏప్రిల్15వట్టిపల్లి మండలం పాల్వట్ల గ్రామానికి చెందిన మహిళా పై జరిగిన అత్యాచారం జరిగిన విషయం. తెలిసిందే అట్టి కేసును పోలీసులు చేదించారు నిందితుడు సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం బెల్లాపూర్ గ్రామానికి చెందిన పోతుల నరేష్ రెడ్డినీ హైదరాబాద్ మణికొండ లోని షిరిడి సాయి కాలనీలో నిందితుణ్ణి అదుపులోకి తీస్కోవడం జరిగింది. నిందితుడి నుండి రెండుతులాల బంగారు గొలుసు, ఒక్క స్మార్ట్ ఫోన్ టీవీఎస్ అసెక్స్ 125 వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు అత్యాచారం జరిగిన స్థలానికి వెళ్లి పంచనామా జరిపి సంఘటన స్థలం లోంచి ఒక బీరు బాటిల్,మెన్షన్ హౌస్ క్వార్టర్, ఒక చాకు, ఒక రగ్గు, రెండు గ్లాస్లు, వాటర్ బాటిల్,మరొక్క నేరస్థలంనుండి మహిళా చెప్పులు, విరిగిన గాజు ముక్కలు, స్వాధీనం చేసుకుని నిందితుడిని విచారించి 15వ తారీకు కోర్టులో హాజరపరచడం జరిగింది.

## ఆత్మ రక్షణకై కరాటే తప్పనిసరి.
## - ప్రముఖ వ్యాపారవేత్త వాజిద్ నయాబ్



సదాశివపేట, ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక ) ఇంటర్నేషనల్ బ్రూస్ లీ కుంపు కరాటే బెల్ట్ ఎగ్జామ్ గ్రాండ్ మాస్టర్ ఎండి సాజిద్ టెక్నికల్ అడ్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త ఎండి వాజిద్ నయాబ్, ఎండి మోసిన్ ప్రిన్సిపాల్ తెలంగాణ గవర్నమెంట్ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టక్షన్స్ సొసైటీ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మ రక్షణ కొరకు కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలి అన్నారు. ముఖ్యంగా స్త్రీలు తమ ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకున్నట్లయితే సమాజంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కూడా ఎదిరించవచ్చన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా ఎలాంటి ఆయుధాలు మన కాలు చేతులే ఆయుధం లాగా పనిచేస్తాయి అన్నారు. ఈ కరాటే ముఖ్యంగా విద్యార్థినీలు తప్పకుండా నేర్చుకోవాలి. కరాటే నేర్చుకున్న సర్టిఫికెట్లు కూడా భవిష్యత్తులో ఉద్యోగాలకు ఎంతగానో పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైజర్ ఎండి మహమూద్, చీఫ్ ఇన్స్టక్టర్, ఎండి షఫీ బెల్ బహుదూర్, క్లాస్ ఇన్స్టక్టర్ ఎండి ఆరిఫ్ హైమద్, వంశీ, ముజీబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మంగళవారం గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ అజ్ఞానం అనే దానిని తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించి రాజ్యాంగ నిర్మాణాన్ని చేసిన మహోన్నత మూర్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఓటు హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, చట్టాల గురించి కళాశాల యాజమాన్యం విద్యార్థులకు వివరంగా విషదికరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమారాణి, డాక్టర్ కస్తూరి బాయి, బాలచంద్రం, డాక్టర్ జయరాజు, సరోజన, దేవదాసు, నరేష్, విజయ్, విద్యార్థినిలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## బోయినిపల్లి మండల పద్మశాలి అధ్యక్ష ఎన్నిక

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 15) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పద్మశాలి ఎన్నికలు నిర్వహించడం జరిగింది మండల అధ్యక్షునిగా జక్కని లక్ష్మీనారాయణ, మరియు ప్రధాన కార్యదర్శిగా బిల్లా సత్యనారాయణ, లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ ర్యాలీ లో మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల పద్మశాలి కుల బంధవులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులతో కలిసి పుట్టినరోజు వేడుకలు
## -సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 15:మిర్యాలగూడ సబ్ కలెక్టర్ శ్రీ నారయన్ అమిత్ మాలెంపాటి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల అవంతిపురం నందు విద్యార్థులకు చాక్లెట్లు పంచి విద్యార్థులతో సరదాగా మాట్లాడి పాఠశాలకు ఏదైనా కావాలన్నా నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.సబ్ కలెక్టర్ పుట్టినరోజు పేద విద్యార్థుల మధ్య జరుపుకోవడం విద్యార్థులు ఎంతో సంతోషించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు మండల తహసిల్దార్ హరిబాబు ఆర్.ఐ సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక వ్యాపారం..
# ఎవరు ఆపుతారో చూస్తాం..!
### - పోలీసుల,రెవెన్యూ అధికారుల..?- ఇసుకాసురులకు ఆగడాలే లేవు..!







మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక)కౌడిపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో అనుమతులు లేకుండా పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు.అక్రమార్కులకు హద్దు అదుపు లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడి సొమ్ము చేసుకుంటున్నారు.అధికారులు అడ్డుకట్ట వేసేదెప్పుడు అనే ప్రశంసలు వెలువడుతున్నాయి.కౌడిపల్లి మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో అక్రమార్కులు తమదైన శైలిలో అడ్డు అదుపు లేకుండా రోజుకు రెండు,మూడు ట్రిప్పులకు తగ్గకుండా ఇసుక వ్యాపారం సాఫీగా సాగిస్తున్నారు.అడిగే వారిని అదరగొడుతూ హద్దు మీరుతున్నారు.ఆపుతారా..పోలీసుల,రెవెన్యూ అధికారుల..? ఎవరు ఆపుతారో చూస్తాం.ఇటువైపు రాగలరా వచ్చి ఆపగలరా..?అక్రమ ఇసుక రవాణాను యదేచ్ఛగా కొనసాగిస్తూ అధికారులకే సవాళ్లు విసురుతున్న ఇసుకాసురులు.

ఎమ్మార్వో ఆంజనేయులు వివరణ అక్రమ ఇసుక తరలింపు పై ఎమ్మార్వోని వివరణ కోరగా,అనుమతులకు విరుద్ధంగా సహజవనరులను దోచుకుని సొమ్ము చేసుకునే వారిని ఉపేక్షించబోయేదిలేదని,అలాంటి వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.అనంతరం తమ సిబ్బందిని మోకాపైకి పంపించారు.

ఎస్సై రంజిత్ రెడ్డి వివరణ

సహజవనరులను దోచుకుంటూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఉపేక్షించబోమని,అలాంటి వారిపై సెక్షన్ల కింద కేసు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకొనబడి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు..

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు గాయాలు



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా:నర్సాపూర్ నియోజకవర్గం లోని శివంపేట మండలంలో దొంతి ప్రధానరహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై బైకును ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైకుపై ఉన్న భర్త అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు..

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:15( తెలంగాణ దినపత్రిక )కౌడీపల్లి మండలం వెంకట్రావ్ పెట్, రాజీపేట్, రైలాపూర్. మహమ్మద్ నగర్, కౌడిపల్లి. వెల్మకన్నె ,నగ్సాన్ పల్లి, గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ఏ సమస్య ఉన్న తమ దృ ష్టికి తీసుకురావాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా మన రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందని అన్నారు. సన్న వడ్లకు రూ 500 బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్ కౌడిపల్లి మండల బీ అర్ యస్ పార్టీ అధ్యక్షుడు రమగౌడ్. వెలుగు డిపార్ట్మెంట్ అధికారులు. డ్వాక్రా సంఘ అధ్యక్షులు. రెవిన్యూ శాఖ ఆర్ఐ. మ్యారేజ్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు ...

## అంబేద్కర్ జీవితాన్ని
# విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి.!

హుస్నాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) అంతక పేట ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ ఉపన్యాస పోటీలు 3 వ,4 వ,5 వ. తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. ప్రతి విద్యార్థి అంబేద్కర్ గురించి చాలా విషయాలు తెలుసుకొని ఆర్థిక శాస్త్రవేత్త, న్యాయవాది ,రాజకీయ నేత సంఘసంస్కర్త, రాజ్యాంగ శిల్పి ఆయన గొప్పతనాన్ని ఆశయాలని ఆచరించాలని మాట్లాడారు. మోహన్ నాయక్ మాట్లాడుతూ అంటరానితనంపై చిన్ననాటి నుండే ఎన్నో అవమానాలను ఎదుర్కొని వివక్షతకు గురవుతూ కూడా భారతదేశానికి సంబంధించిన స్త్రీల హక్కుల విషయంలో కార్మికుల విషయంలో ఉద్యోగస్తుల విషయంలో ఎన్నో సంస్కరణలు అందించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని చెప్పి అన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు–ఒకే విలువ అనే సార్వత్రిక ఓటు హక్కు ని అందించాడు. దేశంలోనే మొదటిసారిగా అంబేద్కర్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రేట్ ను అందించింది. భారతదేశానికి రెండో రాజధానిగా చేయవలసి వస్తే అది హైదరాబాదునే చేయాలని చెప్పి సూచించారు. కొలంబియా విశ్వవిద్యాలయం



నుండి డాక్టరేట్ను పొందిన తొలి వ్యక్తి అంబేద్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపన్యాస పోటీలో పాల్గొని మంచి స్పీచ్ ఇచ్చిన వారికి ఎన్ అశ్వత్ కు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మధుసూదనాచారి, వినత, రమేష్ ,రమాదేవి స్కావెంజర్ పద్మ పాల్గొన్నారు.

## రెండు పడకల గదుల సమస్యలను పరిష్కరించాలి

చిన్నకోడూరు, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక):గ్రామంలో రెండు పడకల గదులు ఆరు బ్లాకులలో 48 గదులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించడం జరిగిందని, కానీ అందులో కేవలం 15 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారని యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్ అన్నారు. వాళ్లకు ఇచ్చేముందు బిఆర్ఎస్ ప్రభుత్వంఎలాంటి సర్వే చేయకుండా ఎవరైతే బిఆర్ఎస్ నాయకుల అనుచరులు ఉన్నారో వారు చెప్పిన వారికి మాత్రమే కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అందులో అర్హులు కాకుండా అనర్హులకు ఇవ్వడంతో అందులో నుండి ఇంకా 33 కుటుంబాలు యధావిధిగా సొంత నివాసానికి వచ్చి ఉంటున్నారని తెలిపారు. ఇట్టి విషయంపై తగిన చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం చిన్నకోడూరు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్, మైనార్టీ సెల్ చిన్నకోడూరు మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సలీం, మిట్టపల్లి మహేష్, కోటి, భాస్కర్, మల్లేశం, ఎల్లయ్య డబుల్ బెడ్రూమ్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు రజతోత్సవ సభ ప్రతిష్టాత్మకం
### - ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది తరలింపు -ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక): బిఆర్ఎస్ కు 25 ఏండ్ల రజతోత్సవ ప్రస్థానంలో వరంగల్ సభ అత్యంత ప్రతిష్టాత్మకమని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్, గజ్వేల్ లలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా బిఆర్ఎస్ జండా రెపరెపలాడుతుండగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలను ఏకం చేసి సమైక్యపాలకుల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కేసీఆర్ చరితను ఎవరూ కాదనలేని సత్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వందలాది పథకాలకు రూపకల్పన చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు తెలిపారు. అలాంటి నేతకు బాసటగా నిలుస్తూ పార్టీ శ్రేణులు పూర్వవైభవాన్ని తెచ్చే బాధ్యతను భుజాన వేసుకోవాలని చెప్పారు. అయితే రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉండగా, కేసీఆర్ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు ప్రతిక్షణం తాము అందుబాటులో ఉంటామని, త్వరలోనే కేసీఆర్ ను గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు కలిసి ముచ్చటించే విధంగా



ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రంగాల్లో గజ్వేల్ ప్రాంతాన్ని తీర్చిదిద్దిన ఆయనకు ఉండపడి ఉండాలని, పార్టీ కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. రైల్వే లైన్ ఏర్పాటు, వివిధ పరిశోధన, యూనివర్సిటీల స్థాపన, జిల్లా ఆసుపత్రి, ఎడ్యుకేషన్ హబ్, మహతి ఆడిటోరియం, సమీకృత భవన సముదాయం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ వంటి అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపైనే ఐరన్ రాడ్లు,ఇసుక,కంకర కుప్పల దర్శనం..



## - కొండపాక అంబేద్కర్ సాక్షిగా ఇబ్బంది పడుతున్న లారీలు.. వాహనదారులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 15 వీణవంక మండలం కొండపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహ సాక్షిగా రోడ్డుపైనే ఇసుక, కంకర కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లే గ్రామంలోని ఇంటి నిర్మాణం చేపడుతున్న యజమాని, తన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ, రోడ్డుపైనే నెల రోజులకు పైగా, ఐరన్ రాడ్లు,ఇసుక, కంకర వేసి, వాహనదారులను ఇబ్బందులను గురి చేస్తున్నారు. ఇటీవల చెక్ డ్యాం పనులు ప్రారంభంగా గ్రామంలో లారీలు తిరిగేందుకు వీలుగా, రోడ్డు లేకపోవడంతో అంబేద్కర్ విగ్రహం వద్ద కు వచ్చి, యూటర్న్ తీసుకోవడం జరుగుతుందని, రోడ్డుపైన ఐరన్ రాడ్లు,ఇసుక, కంకర వెయ్యడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని, లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. గ్రామంలోని గతంలో ఇసుక క్వారీ వల్ల లారీల రాకపోకలు అధికంగా ఉండేవని, అధికారులు వెంటనే చొరవ తీసుకొని, అంబేద్కర్ సాక్షిగా , రోడ్డు మీద పోసిన ఐరన్ రాడ్లు, ఇసుక, కంకర కుప్పలను వెంటనే తొలగించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

# గ్రామ దేవతలకు అభిషేకం అర్చన, పట్టు వస్త్రాల సమర్పణ..



## - ఉత్సవ కమిటీ సభ్యులు పడిదెల పాపారావు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 15.వీణవంక మండలం బేతిగల్ గ్రామం లో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి(నాభిశిల)బొడ్రాయి,పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలువిజయవంతంగా 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పోచమ్మ తల్లి టెంపుల్ ఆవరణలో శ్రీ భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి సహిత పోచమ్మ తల్లి మండల పూజ అభిషేకం, హెూమం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగాజరిగాయి. అర్చకులు నర్సింహాచార్యుల ఆధ్వర్యంలోవేదమాంత్రోచరణల నడుమ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతల కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమం లో అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



## - పోచమ్మ తల్లికి బోనాలతో, మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.



వేములవాడ,ఏప్రిల్,15, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం లో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి నెత్తిన బోనాలతో మరియు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# కాంగ్రెస్ అంటేనే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటేనే కాంగ్రెస్

## - 40 దశాబ్దాలుగా పార్టీలో విధేయుడుగా ఉంటూ సేవలందిస్తున్నా

ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా విలేకరులతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవసు నామ నూతన సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేయడం శుభపరిణామం.సన్న బియ్యం పంపిణీ తో దళారీ వ్యవస్థ కనుమరుగు అయింది.గుజరాత్ రాష్ట్రంలో బియ్యం రీసైక్లింగ్ అవుతున్నాయి.నవ భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని నూతన అధ్యాయం ప్రారంభం అయింది.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో యాజమాన్య హక్కులు హరించబడ్డాయి.భూ యజమాని హక్కులు మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కల్పించలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ధరణి తో కలుగుతున్న ఇబ్బందులు తొలగించి, ధరణి రద్దు చేసి యాజమాన్య హక్కుల కల్పన పై హామీ ఇచ్చామన్నారు.భూములు వివరాలు ఎవరైనా చుసుకునేలభూ భారతి చట్టం తో పారదర్శకత భూ సమస్యలు పరిష్కరించుకునేలా దరఖాస్తు చేసుకోవచ్చు.ఆర్ డి ఓ, కలెక్టర్ కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది.మ్యుటేషన్ లో కూడా వివాదాలకు తావులేకుండా భూ భారతి రూపొందించారు.దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ అమలు అవుతోంది.గతంలో సీఎం జగన్ మోహన్ కూడా ఆంధ్ర ప్రదేశ్ లో భూ సమస్యల పరిష్కారం కోసం చట్టాన్ని రూపొందించారు.గ్రామ స్థాయిలో ప్రభుత్వం అంటేనే రెవెన్యూ.గత ప్రభుత్వానికి ఏం కోపమో ఏమో గానీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను కనుమరుగు చేశారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ తిరిగి పునః ప్రారంభించడం తో సమస్యల పరిష్కారం కోసం రూపొందించడం నూతన అధ్యాయం మొదలయింది.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ ను ఒక హక్కుగా కల్పించారు.సుప్రీం కోర్టు ఉత్తర్వుల తదుపరి మొదటిసారి తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక ,ఆర్థిక వేనకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకొని బలహీన వర్గాలు, మైనార్టీలకు 29శాతం రిజర్వేషన్ అమలుతోపాటు కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు హై కోర్టు ఉత్తర్వుల తో డెడికేషన్ కమిషన్ సర్వే చేపట్టి 56 శాతం ఉన్నట్లుగా నిర్ధారించారు.అన్ని రాజకీయ పార్టీలు బలహీన వర్గాలకు ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేశారు.ప్రభుత్వంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు కూడా బాధ్యతగా భావించాలి.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వెనకబాటు తనాన్ని పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్ లేని కులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించి, అమలు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో ఆర్డినెన్స్ జారీ చేసి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలి అని ఆకాంక్షిస్తున్న.ప్రధానమంత్రి మోడీ చొరవ తీసుకొని రిజర్వేషన్ బిల్లు ఆమోదింపచేయాలి.పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోందని



విలేకరులు అడిగిన ప్రశ్నకు జీవన్ రెడ్డి స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేసిన.కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ మీరు వేరేలా ఎలా ఆలోచిస్తున్నారు.దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేసిన.2014 లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసిన.2019 లో దశాబ్ద కాలం శాసన మండలి లో ఏకైక కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా బీ ఆర్ ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశాను.పార్టీ లో నా సీనియారిటీ కి స్థానం ఏమిటి అనే భావన నాలోనూ ఉంది.పార్టీ మారుతనని ఎలా అనుకుంటున్నారని విలేకరులకు జీవన్ రెడ్డి ఎదురు ప్రశ్న వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు
## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15: కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు. అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో



చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు. ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని



విద్యాధికారులను ఆదేశించారు.జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గ్రామాలలో పోలీస్ అధికారులు వ్యవస్థను మెరుగు పరుచుకోవాలి

## - డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోని సమస్య పరిష్కరించాలి
## - స్టేషన్ల పరిధిలోని రౌడి హిస్టరీ షీటర్స్ పై నిఘా ఉంచుతూ తరచు తనిఖీ చేయాలి
## - గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ నర్మాల డ్యాంను సందర్శించిన జిల్లా ఎస్పీ గీతే మహేష్ బి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో ఎస్పీ పర్యటించారు ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ల ఆవరణలో 5%ం% అమలు తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని,పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేశారు అనంతరం



ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా



కఠినతరం చేయాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు,గంజాయి వలన కలుగు అనర్ధాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్.ఎస్.ఐ ప్రేమనందం,సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల నాలుగోవ మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన కడారి రాములు



వేములవాడ,ఏప్రిల్,15, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద ఈ రోజు ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పోస్టర్ అవిష్కరించుకోవడం జరిగింది.ఈ నెల 21-22 తేదీలలో రంగారెడ్డి జిల్లా,శంషాబాద్ లో జరిగే రాష్ట్ర నాలుగోవ మహాసభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ ప్రతిరోజు ఇసుకకు,మొరానికి పర్మిషన్లు ఇవ్వాలని ,పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని,నూతన లేబర్ కార్డులు జారీ చేయాలని,రెన్యువల్ చేయాలని ,పెండ్లికి లక్ష,డెలివరీకి 50 వేలు,సహజమరణం 5 లక్షలు,ఆక్సిడెంట్ 10 లక్షలు,55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.బీజేపీ ప్రభుత్వం సెస్ డబ్బులను ఇతర అవసరాలకు వాడడం మానుకోవాలని ,భవన నిర్మాణ సంక్షేమంలోని డబ్బులను భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే ఉపయోగ పడాలని,సెస్ డబ్బులను సక్రమంగా వసూలు చేయాలని అన్నారు.44 కార్మిక చట్టాలను కాపాడాలని,4 కోడ్ లను రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాజుల. పోశెట్టి, కోరేపు.శ్రీను,లక్ష్మన్, లింగం,నరేష్ తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ గర్భవతుల ప్రాముఖ్యత



గొల్లపల్లి ఎప్రిల్ 15(తెలంగాణా పత్రిక) గొల్లపెల్లి మండల కేంద్రంలో లోఅంగన్వాడి కేంద్రాలలో 1000 రోజుల ప్రాముఖ్యతను గర్భవతులకు బాలింతలకు ఏడు నుంచి రెండు సంవత్సరాల పిల్లల తల్లులకు తెలియజేశారు గర్భవతి దశ నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డ ఎదుగుదల గురించి, గర్భవతుల ఎత్తులను బరువులను చూడడం జరిగింది మరియు పిల్లల బరువులను ఎత్తులను ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో చూపించుకోవాలని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జి,జనకి అంగన్వా టీచర్ హరిప్రియ, అనంతలక్ష్మి ,జలజ, పద్మ, విజయ,అంగన్వాడి ఆయాలు నరుసవ్వ పిల్లల తల్లులు పాల్గొన్నారు

# ఆదాయ మార్గాలు లేక భూములు అమ్ముకునే స్థితికి వచ్చిన రేవంత్ సర్కార్

**- గత ప్రభుత్వం మాదిరే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.**

**-16 నెలలకే కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చింది..**

**- భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆధాయం కావాలంటే , భూముల వేలం ఒక్కటే శరణ్యంగా మారిందని , అందుకే హెచ్ యు సి భూములను అమ్మడానికి ప్రయత్నించి విఫలమైందని, రాష్ట్రంలో ప్రభుత్వ ఆధాయం పెంచుకునే మార్గాలే లేకుండా పోయాయని , అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూములు అమ్ముకునే దుస్థితికి వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత నిర్మాణం పై అసెంబ్లీ కన్వీనర్లు , మండల అధ్యక్షుల తో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు మండల కమిటీ మొదలుకొని బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలను సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ నుండి మొదలుకొని మండల కమిటీ వరకు పార్టీ సూచించిన విధానంలో నియామకాలు త్వరితగతిన చేపట్టి , పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ కు పెరిగిన వ్యతిరేఖతనే రాష్ట్రంలో అధికారం కోల్పోయిందని , నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి వచ్చిందన్నారు. 16 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే పరిస్థితిలో లేరని , గత కెసిఆర్ ప్రభుత్వ దారిలోనే కాంగ్రెస్ సర్కార్ నడుస్తుందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అడ్డమైన ముచ్చట్లు చెప్పి, కుర్చి మీద కూర్చున్నాక.. పరిపాలన ఎల్లదీయాలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ కి స్కీంల అమలు కోసం నిధులు లేని దుస్థితి వచ్చిందని , అందుకే నిధుల కోసం ఎన్నో తప్పిదాలు, ప్రకృతి విధ్వంసాలు, అణిచివేతలు, అక్రమాలు చేయాల్సిన పరిస్థితి కి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. అందుకే హైదరాబాద్ హెచ్సీయు భూముల వేలం వేసి, ఓ 400 ఎకరాలు ఇతరులకు విక్రయించి, అభివృద్ధి పేరిట ఓ 30 వేల కోట్లో, ఓ నలభై వేల కోట్లు సమకూర్చుకొని కాలం వెల్లదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం తాత్కాలిక ఆలోచన చేస్తుంది తప్ప తర్వాత పరిస్థితి ఏంటి అనే ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో పల్లెలు కన్నీరు కారుస్తున్నాయని , గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఆయన ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం కృషిచేసి , స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రభుత్వంఎన్నికలునిర్వహించడానికిభయపడుతుందన్నారు. ప్రజావ్యతిరేకను తప్పించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందని ,గత సర్కార్ 10 తప్పులు చేస్తే కాంగ్రెస్ సర్కార్ 100 తప్పిదాలు చేస్తుందని ఆరోపించారు .అధికారంలో ఉన్నామని , తాము ఏది చేసిన నడుస్తుంది అనుకుంటే చివరకు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మడ వెంకట్ రెడ్డి పర్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు రంగు బస్కరచరీ ఎర్రబెల్లి సంపత్ రావు గుర్రాల నిర్మల రెడ్డి మండల అధ్యక్షులు మండల సంయోజక్ లు పాల్గొన్నారు

## పరిపాటి రవీందర్ రెడ్డిని పరామర్శించిన మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్.. కాంగ్రెస్ కార్యకర్తలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 15వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె, ఇటీవల అమెరికాలో మృతి చెందగా, మంగళవారం జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్ , పరిపాటి రవీందర్ రెడ్డిని పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు ఆవాల రామకృష్ణ, మేడగొని శ్రీనివాస్, పానుగంటి రాజు, దాసరపు చందు, రాజ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం...



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:కరీంనగర్ నగర పాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యం లో మంగళవారం రోజున ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , ఏఎన్ ఎం పులమ్మ , నర్సులు , సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్




ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) ధర్మపురి రూరల్రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శంషాబాద్ లోని నొవాటెల్ హెూటల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు,ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వుల జారీ, భూ భారతి చట్టం పైన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ, ఏప్రిల్, 15, తెలంగాణ పత్రిక.వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన శంషాబాద్ నోవేటెల్ హెూటల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష



సమావేశంలో(సిఎల్పీ) మంత్రులు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులతో కలసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారులి

# రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి...

**- ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:ఈనెల 21,22వ తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని ఏఐటీయుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సమ్మయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని,వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటీయుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని,అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు. 2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెక్స్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు. బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 21,22న శంషాబాద్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక



సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి యూసుఫ్ , బాలరాజ్ ,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని సమ్మయ్య తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ నాయకులు కన్నం సదానందం,అనిశెట్టి చంద్రయ్య,జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా,గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య,గుండవేని ప్రవీణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక ఘట్టం..

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే సాధ్యమైంది.**

**- దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డు..**

**- అంబేద్కర్ విజన్ ను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 30 ఏళ్ల కల సాకారం..**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.....**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల 30 ఏళ్ల కల సాకారమైందని, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం గా దేశంలోనే తెలంగాణ రికార్డు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మెంబర్ పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజన్ ను నిజం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరిం చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలని, ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలనే ఉద్దేశంతో అంబేద్కర్ లక్ష్యాన్ని కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టిందని



చెప్పారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 9 నెలల కాలంలోనే ఆ ప్రక్రియను చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి దానికి చట్టబద్ధత కూడా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వర్గీకరణ అమలుకు నాలుగు ఉత్తర్వులను సోమవారం విడుదల చేయడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా దళితులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం జీవితాంతం పరితపించిన అంబేద్కర్ జయంతి రోజున వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం ఆనందంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్, కమిట్మెంట్ వల్లే వర్గీకరణ ఆకాంక్ష ఇంత త్వరగా సాకారం అయిందని రాజేందర్ రావు తెలిపారు. వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని, ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కూడా పరిష్కరించిందని చెప్పారు. ఈ రెండు కీలక నిర్ణయాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని మరోసారి రుజువు చేసిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, పట్టుదలే కారణమని రాజేందర్ రావు తెలిపారు.

# పెంబట్ల ఐసిడిఎస్ ఆధ్వర్యంలోపోషణ పక్వాడా కార్యక్రమం

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్15 ఈరోజు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగే పోషణ పక్వాడా కార్యక్రమం లో భాగంగా సారంగాపూర్ మండలం లోని పెంబట్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా1000 రోజుల ప్రాముఖ్యతను గురించి మరియు గర్భిణీల పౌష్టికాహారము, చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలు చేయడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందిమరియు ప్రసవానంతరము తల్లిపాలు వీలైనంత త్వరగా పట్టించడం పట్ల అవగాహన కల్పించడం జరిగింది, మరియు ఆరు నెలల పిల్లల వరకు కేవలం తల్లిపాలు 6 నిండిన పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వడం పట్లఅవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తక్కువ బరువు గల పిల్లలకు 15 రోజులకు ఒకసారి ఫాలో అప్స్ గురించి అదే విధంగా ఆరోగ్య పరీక్షల గురించి తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి గారు సూపర్వైజర్ లత మరియు మహిళా సాధికారత కేంద్రం నుండి స్వప్న, గౌతమి చైల్డ్, హెల్ప్ లైన్ నుండి మానస ఏఎన్ఎం అరుణ కుమారి ఆశా వర్కర్లు మరియు తల్లులు, పిల్లలు,అంగన్వాడీ టీచర్స్ మీనా,నరసమ్మ పాల్గొన్నారు



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- పద్మశాలి సేవా సంఘం సభ్యులు**



కొడిమ్యాల ఏప్రిల్ 15. తెలంగాణ పత్రిక. ..కొడిమ్యాల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తిశేషులు గత వారం రోజుల క్రితం అకస్మాత్తుగా చనిపోయినందున వారి కుటుంబానికి గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం రాజేశం ఉ పాధ్యక్షులు మంచాల భూమేష్ కార్యదర్శి కైలాసాని సత్యనారాయణ సభ్యులు భోగ రాకేష్ సంగం సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా..మృతుడి కుటుంబానికి పద్మశాలి కుల సభ్యుల ఆధ్వర్యంలో తలో ఇంత సభ్యుల వద్ద జమ చేసి ప్రకాష్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ జమ చేసిన 18 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా.మృతుడి భార్య కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేయడం జరిగింది ఇకముందు కూడా మేము మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఏ అవసరం వచ్చిన ఆపద వచ్చిన మేము అందుబాటులో ఉంటామని కుల సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచర్ల ప్రకాష్ చాలా మంచివారని వారు మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు వారి కుటుంబానికి పద్మశాలి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేశం ఉపాధ్యక్షులు ఉమేష్ కార్యదర్శి సత్యనారాయణ సభ్యులు భోగ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ వారధి సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం...





రాయికల్ ఏప్రిల్ 15(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం లోని రామాజీపేట్ గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం అండగా నిలిచింది.గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశంకి వెళ్లి కన్న ఊరికి సాయం చేయాలనే తపనతో సంఘం గా ఏర్పడి పలువురి కుటుంబాలకు,గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు.కాగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన మైస ప్రశాంత్,మారంపెల్లి బాజయ్య అనే యువకులు మృతి చెందడంతో వారి కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు.వారి కుటుంబ సభ్యులకు తలో 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.కాగా గ్రామంలో సేవ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దుబాయ్ వారధి సంఘం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు తోకల నరేష్,న్యావనంది రాజ్ కుమార్,న్యావనంది రవి,న్యావణంది రమేష్,తొట్లె విష్ణు,జుంబర్తి వసంత్,నాయకులు సుద్దాల నర్సయ్య,డీలర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు

# నేడు పట్టణ విద్యుత్ వినియోగంలో అంతరాయం

**- పట్టణ ప్రజలు సహకరించగలరు**
**- గంభీరావుపేట సెస్ ఏఈ ఆనంద్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట సెస్ ఏఈ ఆనంద్ పత్రిక ప్రకటన గంభీరావుపేట పట్టణ ప్రజలకు తెలియజేస్తూ గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని 11 కెవి అర్బన్ ఫీడర్ లో చెట్లు కొట్టే కార్యక్రమం తో పాటు మెయింటెనెన్స్ పనులు ఉన్నందున 16 4 2025 బుధవారం రోజున ఉదయం 7 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేస్తూ తమకు గంభీరావుపేట పట్టణ ప్రజలు సహకరించగలరని సెస్ ఎ ఈ ఆనందం కోరారు

# ఘోరో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి..

హుజురాబాద్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పై యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనికి చెందిన పూరంశెట్టి తిరుపతి (39) ఫ్లైఓవర్ పై ఎలక్ట్రికల్ స్కూటీపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు డీసీఎం టిఎస్ 25 టి 2940 వ్యాన్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి**



కామారెడ్డి ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 19న హైదరాబాద్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని ప్రతి మండలం నుండి వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి జిల్లావ్యాప్తంగా ఉన్న వికలాంగులు ఈ కార్యక్రమానికి వచ్చే విధంగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి వికలాంగునికి 6000 రూపాయల పింఛన్ ఇవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకునే నిర్ణయం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాలోని మండల, గ్రామాల నుండి అధిక సంఖ్యలో వికలాంగులు తరలిరావాలన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ప్రతి నియోజకవర్గ బాధ్యులు ప్రతి నియోజకవర్గము నుండి అత్యధికంగా వికలాంగులను తీసుకురావాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కోల బాల్ రాజ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నహమొద్దీన్, అమీద్ బాయి, నారెడ్డి రాజిరెడ్డి, చిన్నకాంతం తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

**- ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వాహనం ఢీ**



కొడిమ్యాల ఏప్రిల్ 15.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం ఆరెపల్లి గ్రామ సమీపంలో తేదీ 15-04-2025 రోజున ఉదయం అందాజ 05:00 గంటల ప్రాంతంలో జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్లే ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వాహనం ఆరెపల్లి గ్రామ సమీపంలో ఢీకొనగా ద్విచక్ర వాహనం నడుపుతున్న మృతుడు21 వయసు తుమ్మ నాగరాజు తండ్రి మహేందర్ పద్మశాలి గ్రామం చర్ల భూత్పూర్ జిల్లా కరీంనగర్. తుమ్మ నాగరాజు అక్కడికక్కడే మరణించగా వెనుక కూర్చున్న శేఖర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలతో కాలు విరిగినది.మరణించిన వ్యక్తి మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మరో వ్యక్తిని కరీంనగర్ ఆసుపత్రి కి తరలించారు. మృతుని తల్లి కవిత ఫిర్యాదు ఇవ్వగా కొడిమ్యాల ఎస్.ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులకు సన్మానం



హుజురాబాద్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025బి2026 సం.ఎన్నికలు సజావుగా నిర్వహించిన సందకు ఎన్నికల అధికారి కాసుగంటి మాధవరావు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ పల్లెర్ల గోపాల కిషన్ లను బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు టి రఘువీర్, మాజీ సీనియర్ ఈసీ మెంబర్ సుంకే దేవకిషన్ లు శాలువతో ఘనంగా సన్మానించారు మంగళవారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ సమావేశం మందిరంలో సీనియర్ న్యాయవాదులు కాసుగంటి మాధవరావు పల్లెర్ల గోపాలకృష్ణ ఎలక్షన్ ఆఫీసర్లను సన్మానించి కొత్త ఒరవడిని శ్రీకారం చుట్టారు. ఈ సమావేశానికి సీనియర్ న్యాయవాదులు బాస సత్యనారాయణ రావు, మెట్ట అనిల్ కుమార్, టి మురళి, బి గోపాల్ రెడ్డి, కొత్త నరసింహారెడ్డి ఎం అనురాధ, జక్కన్న పెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ**
**- మందకృష్ణ మాదిగకు యావత్ మాదిగ జాతి రుణపడి ఉంది.**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.**




జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) : ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ నేత సతీష్ మాదిగ అన్నారు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్ కులాల వర్గీకరణ జీవో ఆమోదం తెలిపిన సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం నెరవేరింది అన్నారు. యావత్ మాదిగ జాతిరుణపడి ఉంటుందన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క గంగారం, దీకొండ ప్రేమ్ నాథ్, నీలం గంగాధర్, నక్క లక్ష్మణ్, కల్లపల్లి గంగారం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



హుజురాబాద్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ నిన్న అంబేద్కర్ జయంతి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించి, అరగంటలో ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నాయకులు రాగానే ప్రోగ్రాం ముగిసింది అని మున్సిపల్ కమిషనర్ వెళ్లుటే, బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ ప్రశ్నించగా కమిషనర్ ఆయాజ్ మీరు మమ్మల్ని రిక్వెస్ట్ చేసుకోవాలి బై, ఏ ఉకో అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని మేము అవమానకరంగా భావిస్తున్నాము అని మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ అన్నారు, దళిత నాయకులు అంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని, ఇప్పటికైనా మీరు మాట్లాడిన మాటలు రెండు రోజుల్లో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల కరీంనగర్ కలెక్టర్ కి, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ఆయన అధికార పార్టీకి ఒక విధంగా ఇతర పార్టీలను మరొకరంగా చూడటం మానుకోవాలని, మున్సిపల్ ఆఫీస్ లో మొన్న మీరు రెండు మేకలు కోసి విందు ఏర్పాటు చేయడం ఏంటని, ఆ నిధులు ఎక్కడినుంచి ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, ఇటుకాల స్వరూప, బల్బుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, శ్రీవర్ధి ప్రవీణ్, ముకుందా సుధాకర్, కురిమిండ్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, కనుమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# 6వ టౌన్ పోలీస్ స్టేషను ఆకస్మికంగా పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15: సాయంత్రం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ సాయి చైతన్య, ఐ.పి.యస్., 6వ టౌ న్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు రిసెప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు. 5%ూ% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.వాహనాల పార్కింగ్ చూసారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారుగెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు.సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సౌత్ రూరల్ సీఐ ఎన్. సురేష్ కుమార్, 6వ టౌన్ ఎస్ ఐ కె. వెంకట్ రావ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వివక్షత లేని విద్యా విధానం కై పోరాడాలి...

## - సరిత పిట్ల అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) తెలంగాణ యూనివర్సిటీ

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15:నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార ఇండియన్ ఐస్టీన్ , ఇండియన్ చేగువేరా గా పేరు గాంచిన అమరవీరుడు "జార్జిరెడ్డి 53వ వర్ధంతి" సందర్భంగా బహిరంగ సభ ను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్. యు నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత పిట్ల మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ లలో, కాలేజీలలో , మహిళా విద్యార్థుల పట్ల, పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల వివక్షతను, దాడులను, హాస్టల్లో, కాలేజీల్లో, నగరంలో ప్రజల మధ్య వివక్షతను కల్లారా చూసిన వ్యక్తి వాటికి వ్యతిరేకంగా పోరాడి వివక్షత లేని విద్య అందినప్పుడే సమాజం ఆరోగ్యకరమైనటువంటి సమాజంగాపురోభివృద్ధి చెందుతుందని పోరాడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఒక్క కాలేజీలోనే కాకుండా హైదరాబాద్ నగరంలోని చాలా బస్తీల్లో ఉన్న ప్రజల ఇండ్లను గుండాలు కబ్జా చేయాలని చూస్తే తరిమికొట్టిన చరిత్ర జార్జి రెడ్డి ది అన్నారు.జాతీయం అంతర్జాతీయ రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశోధన చేస్తూ చేగువేరా , భగత్ సింగ్ స్ఫూర్తి తో అటు చదువులో న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (%దూ=జు%) లో ఉద్యోగం వచ్చిన వదులుకొని ఈ సమాజ మార్పు కోసం, విద్య విధానం మారాలని, శాస్త్ర విద్య కావాలని పోరాడిన అన్నారు. విద్యలో కుల వివక్షత, మత వివక్షత , ఆర్థిక అసమానతలు పోవాలని , విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలని పోరాడిన వ్యక్తి జార్జ్ అని కొనియాడారు. సాంకేతిక రంగం నేడు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉంటే నేటి పాలకులు మూఢనమ్మకాలు, జ్యోతిష్య శాస్త్రాలను పాఠ్యపుస్తకాలు చేర్చడానికి తహతహలాడుతున్నారని విమర్శించారు. విద్య వ్యవస్థను ఇంకా వందేళ్ల వెనుకకు నెట్టడానికి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి ఆలాంటి విధానాలను విద్యలో జోపించడానికి కుట్రలు చేస్తున్నారని దీన్ని విద్యార్థులు అర్థం చేసుకొని విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. సినిమా నటి, నటులకు, ఐపీఎల్ లో ఆడే క్రీడాకారులకు కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది అలాంటి వారిని కాదు మనం తీసుకునేది , ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, జార్జిరెడ్డి, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి ఎంతో మంది మేధావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారుమాజీ పి డి ఎస్ యూ నాయకులు జి.రమేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక పోరాటాల నిర్వహించి మెడికల్ కళాశాల, తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటు మరియు అనేక సంక్షేమ హాస్టల్స్ సాధించుకోవడం జరిగిందని అన్నారు, మాజీ పి వై ఎల్ నాయకులు సాయిబాబా విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి , సమాజంలో ప్రతి విద్యార్థి ప్రశ్నించే విధంగా తయారవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా నాయకులు నిఖిల్, హుస్సేన్,రాహుల్, మరియు నగర నాయకులు సాయికిరణ్, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## భారత రాజ్యాంగ నిర్మాత చిత్రపటం లేని పోతంగల్ ఎంపిడివో కార్యాలయం




పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:పోతంగల్ మండలంలో నూతనంగా ఏర్పాటైన మండల ప్రజా పరిషత్ (ఎంపిడిఓ), కార్యాలయంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయక కార్యదర్శి సోంపూర్ పోచీరాం ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులు నివాళులు అర్పించారు. కనీసం ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజును స్మరించుకుంటూ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని (ఫోటో), పెట్టకపోవడం చాలా బాధాకరం అన్నారు. కార్యాలయంలో రాజకీయ నాయకుల ఫోటోలు పెట్టారు కానీ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టకపోవడం పై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనీ జిల్లా ఎమ్మార్పీఎస్ సహాయక కార్యదర్శి సోంపూర్ పోచిరాం డిమాండ్ చేశారు.

# నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తప్పకుండా పాటించాలి

## - పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15:ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువశబ్దంతో డి.జె లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధం గలదు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేధం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి .500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటీ నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి .డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపధ్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి అన్నారు.నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది అన్నారు. పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినా అతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్‌లి., అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:16 ఏప్రిల్ నుండి తేది 30ఏప్రిల్ వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు అని కమిషనర్ ఆఫ్ పోలీస్ కోరారు.

## 17న బిబిపేటలో మెగా ఉచిత వైద్య శిబిరం




కామారెడ్డి ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా వాసవి క్లబ్ బిబిపేట భవనంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరక ఆర్విఎం హాస్పిటల్%ఖ%, ములుగు వారు వాసవి క్లబ్ బిబిపేట వీటి ఠాకూర్ మెమోరియల్ వారి సహకారంతో మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నారు, ఇట్టి ఆరోగ్య శిబిరం యొక్క కరపత్రికను గ్రామపంచాయతీ బీబీపేట ఆవరణలో వాసవి క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ పంచాయతీ సెక్రెటరీ రమేష్ ఆర్ వి ఎం ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ సంతోష్, మురళి ఆవిష్కరించారు ఇట్టి శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మరుసటి రోజు వారి బస్సుల్లో ఆర్విఎం ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు మరియు పరీక్షలు నిర్వహించగలరు, ఇట్టి సదవకాశాన్ని బిబిపేట మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నాము

# అంబేద్కర్ ను అవమానించింది బీజేపీ నాయకులు కాదా

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15:పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిన బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని వారి పాపపు చేతులతో తాకినందుకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ స్థాయి బిజెపి కార్యకర్త వరకు అంబేద్కర్ ను అవమానించి, అంబేద్కర్ గురించి అవకులు చెవాకులు మాట్లాడితే ప్రధానిగా మోదీ మందలించలేదని,అంబేద్కర్ పేరు కంటే దేవుడి పేరును తలుచుకుంటే పుణ్యం వస్తుంది అని అమిత్ షా అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన తీరు దేశం మొత్తం చూసిందని,నిజానికిఅంబేద్కర్ సబ్బండ వర్గాల ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చారని, అందుకే దేవుడు లాంటి అంబేద్కర్ పేరును జపం చేస్తారు అని, ఆయన చేసిన సేవలు, ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ ప్రజలు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అని,అమిత షా పై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని,దీనివల్లబీజేపీ కి అంబేద్కర్ పై చితశుద్ధి లేదు అని అర్థమవుతుంది అని అన్నరు. హత్యచేసిన వారే సానుభూతి తెలిపినట్టు రాష్ట్ర స్థాయిలో బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలు శుద్ధి చేశారు అని,సిగ్గుందాలి బిజెపి నాయకులకు అంబేద్కర్ విగ్రహాలను తాకినందుకు,బీజేపీ నాయకుల పాపపు చేతులతో అంబేద్కర్ ను తాకారు.కావున అంబేద్కర్ కు వారి పాపలు తలకూడదని ఈ రోజు అంబేద్కర్ విగ్రహ శుద్ధి చేయడం జరిగింది అని,బీజేపీ అంబేద్కర్ ను తక్కువ చేసి చూపే ప్రయత్నాన్ని తిప్పి కొడతాం అని, జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ముందుకు తీసుకెళ్తూ అంబేద్కర్ ఆశయాలను వివరిస్తామని,బీజేపీ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ప్రజలను బీజేపీ మోసం చేయాలని చూస్తుంది అని.దానీ అందరూ గమనిస్తున్నారు అని ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి చేసుకుంటున్నా సందర్భంలో ప్రధాన మంత్రి పార్లమెంటులో అంబేద్కర్ కి శ్రద్ధాంజలి ఘటించలేదు అని,కానీ ఈ రోజు హర్యానాలో బీజేపీ చేస్తున్న ప్రచారం పాల్గొన్నారని దీని బట్టి బిజెపి కు అంబేద్కర్ పై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం బిజెపి చేస్తుంది అని,అందుకే బీజేపీ కి సీట్లు తగ్గాయి అని,రాబోయే ఎన్నికల్లో ఎస్ సి,ఎస్ టిమైనారిటీల ఐక్యతతో దేశ ప్రజలకు మోడీ జవాబు చెప్పాలి అని అన్నారు.ఎందుకు మోడీ ప్రధానిగా అంబేద్కర్ కు నివాళులు అర్పించలేదు చెప్పాలని,రాజ్యాంగాన్ని అవమానిస్తునా బిజెపి నాయకులు తీరును ఖండిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ... పార్లమెంటు లో అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా మాటలు కండిస్తూ, బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలను తాకి పాపం చేసినందుకు ఈ రోజు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేయడం జరిగింది అని,రాజ్యాంగాన్ని మార్చి అంబేద్కర్ పేరును రూపుమాపాలని బీజేపీ కుట్ర చేస్తుంది అని, మహనీయుల త్యాగాన్ని పిల్లలు బోధించి వారి ఆశయాలు ఆలోచనలు ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన అన్నారు.బీజేపీ అహంకారపూరిత పనులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,విజయ్ పాల్ రెడ్డి,సుమన్, వినోద్ బోర్,సంగం సాయిలు,కేశ మహేష్,సాయి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు .





## విద్యార్థులు శిక్షణా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



## - దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్

కామారెడ్డి ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణంలో విద్యార్థులకు మృదునైపుణ్యాలు, కృత్రిమ మేధా పై ప్రాథమిక అంశాలు, నియామకాలకై సహాయం) పై పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం సెమినార్ హాల్లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణను వినియోగించుకొని ఉద్యోగాలను పొందడానికి తగిన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ శిక్షణను మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ అనే ఎన్జీవో సహకారంతో నడుస్తుందన్నారు. ఉచితంగా ఇచ్చే ఈ శిక్షణను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. నాణ్యత కలిగిన శిక్షణ ఇవ్వవలసిందిగా ఎన్జీవో ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్ మోహన్ బాబు, డాక్టర్ బి అంజయ్య, డాక్టర్ ఎల్ హరిత డాక్టర్ డి సబిత, డాక్టర్ జి లలిత మరియు డాక్టర్ టి ప్రతిజ్ఞ తదితరులు పాల్గొన్నారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్ నుండి సృజన్, సుప్రీతా, బాలకృష్ణ పాల్గొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా సరైన సమయానికి హాజరు కావలసిందిగా తెలిపారు.

# బోనస్ సొమ్ము కాజేసిన వ్యక్తులపై న్యాయ విచారణ జరిపించాలి

## - సిపిఐ నాయకులు డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15.కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ నాయకుల బృందం బోనస్ సొమ్మును కాజేసిన వ్యక్తులపై పూర్తి విచారణ చేపట్టటానికి నియమించిన ప్రత్యేక అధికారి అంబర్ సింగ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కోటగిరి సహకార సంఘం కార్యాలయంలో సిపిఐ నాయకుల బృందం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ మాట్లాడుతూ... కోటగిరి సహకార సంఘంలో గత కొన్ని రోజుల నుంచి రైతుల పేర్ల పైన బోనస్ డబ్బులను బోకాస్ దారులు రైస్ మిల్లర్ల యాజమాన్యం కుమ్మక్కై కాజేశారు అని సిపిఐ నాయకులు వెల్లడించారు. వారిపై సిపిఐ పార్టీ గత 15 రోజుల నుండి దశలవారీగా ఉద్యమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ ప్రత్యేక అధికారులు నిర్ణయించి విచారణ చేపట్టారు. ప్రత్యేక అధికారి అంబర్సింగ్ నోటీసులు జారీ చేశారో వారిపై పక్షపాతం లేకుండా రాజకీయ నాయకుల బెదిరింపులకు లొంగకుండా బోనస్ సొమ్మును కాజేసిన వారిని తప్పించకుండా పూర్తి సమగ్ర విచారణ జరిపించి, కాజేసిన డబ్బులను రికవరీ చేసి సహకార సంఘంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చీటింగ్ చేసి డబ్బులు తీసుకున్న వారిపై కేసులు నమోదు చేసి ప్రభుత్వం విచారణ బహిర్గతం చేయాలన్నారు. సొమ్మును కాజేసిన వ్యక్తులను తప్పించాలని అధికారులు ప్రయత్నాలు చేస్తే సిపిఐ పార్టీ నాయకులు దశలవారీగా ఉద్యమాలు చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ గుడాల రాములు జి. రాజు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు ఎండకుండా రోజు నీరు పట్టాలి ఎంపీవో రాము



తెలంగాణ పత్రిక జుక్కల్:పిట్లం మండలం లోని రాంపూర్(కలన్) గ్రామంలోని పల్లె ప్రకృతి వనం,నర్సరీలను మంగళవారం పిట్లం మండల ఎంపీవో,గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాము పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ....నర్సరీ లోని మొక్కలు ఎండకుండా రోజు నీరు పట్టాలని ఉపాధి హామీ కూలీలచే రోజు నీరు పట్టించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.అనంతరం కంపోస్ట్ షెడ్డును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిని సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళే బాధ్యత మీది-ముఖ్యమంత్రి

**- హైదరాబాద్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:- రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో (ఎంసీహెచ్ఆర్డీ) సోమవారం నిర్వహించిన సమావేశంలో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగు నీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, షబ్బీర్ అలీ, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.


## మండల కేంద్రం లో అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 15 :- తెలంగాణ రాష్ట్ర విపత్తుల స్పందన అలాగే అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో.. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఇచ్చోడ అగ్నిమాపక కేంద్రం చే...మండల కేంద్రం లో అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి... సంభవించినప్పుడు వెంటనే డయల్ 101 గురించి సిరిచెల్మ చౌరస్తా , అంబేద్కర్, కొమరం భీం చౌక్లలో, కరపత్రాలను చిరు వ్యాపారులకు, పలు దుకాణాల యజమానులకు అందజేయడం జరిగింది.అనంతరం మార్కెట్ యార్డు లో జొన్న పంటను మార్కెట్ కు తీసుకువచ్చిన రైతులకు అగ్ని ప్రమాదాలకు గల కారణాల పై అవగాహన కల్పించడం జరిగింది..స్టేట్ వేర్ హౌస్ గోధాములలో అక్కడి సిబ్బందికి కూడా అవగాహణ కల్పించడం జరిగింది..మండల కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్ వద్ద అగ్నిప్రమాదం జరిగినప్పుడు మేము దానిని అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డేమో నిర్వహించారు..ఎంతో ఎత్తు వరకు నీటి ద్వారా డెమో నిర్వహిస్తుంటే ప్రజలు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శన ను తిలకించారు.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ యం.అశోక్,లీడ్ ఫైర్ మెన్ దేవేందర్,ఫైర్ మెన్ లు విజయ్ కుమార్,అంజు,అచ్యుత్ రెడ్డి,డిపిడీ ఆర్.శివాజీ తది తర సిబ్బంది పాల్గొన్నారు.

## వారం రోజుల్లో గ్రామాల్లో రోడ్లు తాగునీటి సమస్యను వెనువెంటనే పరిష్కరించండి...

**- రెవెన్యూ, ఉపాధిహామీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక (ముధోల్) ఏప్రిల్ 15:- వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు రావద్దని, ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్.బ్ల్యూ.ఎస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ గ్రామానికి వెళ్లినా అక్కడి ప్రజలు తాగునీటి సమస్య గురించి ఎక్కువగా చెబుతున్నారన్నారు. రోజులతరబడి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతాన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వీటివల్ల ప్రజానీకానికి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని లేనిపక్షంలో బోరు బావులు వేసి తాగునీటినిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటివరకు పలు గ్రామాల్లో ఎంపీ లాండ్స్ నిధులతో బోరు బావులు వేయించడం మోటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించలేకపోతే నేరుగా సెక్రటేరియట్ కు ఫోన్ చేస్తానని లేనిపక్షంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవిస్తానన్నారు.గ్రామీణ రోడ్ల పనులు సత్వరమే ప్రారంభించండి గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే రోడ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకం కింద తక్షణమే 'పానాది' రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఉపాధి హామీలో వస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పనులు జరగడం లేదన్నారు. అధికారులు సిబ్బంది గ్రామాలకు వెళ్లాలని, రోడ్ల పనులకు ఎవరైనా అడ్డుపడితే తక్షణమే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులతో పాటు, ఆర్.డి.ఓ, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, టి.ఏ లు, ఐకెపి సిబ్బంది, డీపీఓ శ్రీనివాస్, ఈ.ఈ లు సందీప్, రాఘవేంద్ర రాజు, తదితరులు ఉన్నారు.

## చలో వరంగల్ వాల్ రైటింగ్ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ

మందమర్రి టౌన్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక )ఈ నెల 27 న వరంగల్ ఎలుకతుర్తిలో జరిగే బిఆర్ఎ%అ%స్ పార్టీ రజతోత్సవ సభ ఛలో వరంగల్ వాల్ రైటింగ్ స్టార్ట్ చేసిన మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్ ,ఎండి ముస్తఫా, బెల్లం అశోక్, సిపెల్లి సాగర్, పాల్గొన్నారు




## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



సోన్ మండలం ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) మండలంలోని కడ్తాల్ గ్రామ శివారులో సరస్వతీ కాలువ పక్కన ఒక వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్తులు కనుగొన్నారు. వెంటనే సోన్ పోలీసులకు సమాచారం అందించారు, ఘటనా స్థలికి చేరుకున్న ఎస్సై గోపి మృతుడి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 50 నుండి 60 సంవత్సరాల వరకు ఉంటుందని అభిప్రాయపడ్డారు. కాగా మరణించిన వ్యక్తి మతిభ్రమించి తిరుగుతున్నాడని స్థానికులు తెలియజేశారు. మృతుని వివరాలు తెలిసినవారు సోన్ పోలీసులను సంప్రదించవలసిందిగా పోలీసులు కోరారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 15 :ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభ సందర్భంగా మంగళవారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్త వరంగల్ సభకు కంకణం కట్టుకొని చేరాలి మన నాయకుడి ప్రసంగాన్ని వినాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్ కె మహిమూద్ గారు ఏర్పాటు చేసిన ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## దేశదారు అమ్ముతున్న నలుగురిపై కేసు నమోదు

**- నలుగురు వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు జైనథ్ సీఐ డి. సాయినాథ్ తెలిపారు.**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 15 :-ఆదిలాబాద్ జిల్లా లోని బీంపూర్ మండల లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. భీంపూర్ మండలం అర్లి(టి)మందపల్లి గ్రామంలో దేశీ దారు అమ్ముతున్నరన్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సీఐ డి.సాయినాథ్, ఏఎస్ఐ సిరాజ్, ముంతాజ్, కానిస్టేబుల్స్ మధుకర్, రవీందర్ లతో కలిసి మహారాష్ట్ర మాండ్వీ నుండి అక్రమంగా దేశిదారు తీసుకు వస్తున్న ఆత్రం లక్ష్మణ్, ఆశిష్ జైస్వాల్, కుంబెకర్ ప్రభాకర్, ఆత్రం కృష్ణ లను అదుపులోకి తీసుకున్నామన్నారు. దీంతో వారి వద్ద నుండి 196 దేశిధారు బాటిల్లను సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడిన వారిపై పలు సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని, జిల్లాలో ఎక్కడ దేశి దారు, పేకాట, మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనల మేరకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేసినట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూనట్లు ఆయన తెలిపారు. దేశిదారు అమ్ముతున్న నలుగురిని పట్టుకున్న సీఐ డి సాయినాథ్, ఏఎస్ఐ సిరాజ్ ముంతాజ్ కానిస్టేబుల్స్ మధుకర్, రవీందర్, దినేశ్,సంజయ్ లను డిఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే జైనథ్ సీ ఐ. 8712659916, భీంపూర్ ఎస్ ఐ8712659931 సమాచారమివ్వాలని కోరారు.

## శతావధానములో నిర్మల్ జిల్లా కవి వెంకట్‌కు ప్రాశ్నిక సన్మానం



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:- నిర్మల్ జిల్లా కి చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత ,డా. బి వెంకట్ తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజ పద్యం, అవధాన విద్యా వికాస పరిషత్ సంయుక్త నిర్వహణలో తెలుగు విశ్వవిద్యాలయం,ఎన్టీఆర్ కళామందిరంలో జరిగిన డా. మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానములో -విశ్రాంత గౌరవం న్యాయమూర్తి యు.దుర్గా ప్రసాదరావు, అధ్యక్షులు నారుమంచి వెంకట అనంతకృష్ణ, అవధాన విద్యా వికాస పరిషత్తు ప్రధానకార్యదర్శి మరుమాముల దత్తాత్రేయ శర్మ, దర్శనం మాస పత్రిక ప్రధాన సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, సంచాలకులు ఆముదాల మురళి, శతావధాని పట్వర్ధన్ చేతులమీదుగా శతావధానం పృచ్ఛక సన్మానమును ప్రముఖ పద్యకవి, సంస్కృతభాషా ప్రచార సమితి, ఆదిలాబాదు, నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. వెంకట్ అందుకున్నారు. "ఈనెల 12వ తేదీ నుండి మంగళవారం వరకు హైదరాబాదులో జరిగిన డా. మారేపల్లి వెంకటరమణ పట్వవర్ధన్ సంపూర్ణ శతావదానంలో వెంకట్ పాల్గొని వర్ణన" అనే అంశంలో సర్వం శివమయం జగత్, రామాయణం రసామృతకావ్యం, పురాణశ్రేష్ఠం శ్రీమద్భాగవతం, అంశములను జోడిస్తూ, గత నెలలో జరిగిన ప్రయాగ్రాజ్ కుంభమేళా ఇతిహాసమును తీసుకొని నైమిశారణ్యములో కోట్లకొలది భక్తులు సంచరిస్తుంటే, నైమిషారణ్యము ఏ విధంగా ఆనందపడినదో, ఆ దృశ్యమును సుందరముగా వర్ణించుమని అవధానిని అడుగగా ,ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా చెన్నూరుకు చెందిన డా. మారెపల్లి వెంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానం అవలీలగా పద్యరూపములో వర్ణించారని, చాలా ఆనందం వేసిందని వెంకట్ చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వందమంది ప్రాశ్నకులు పాల్గొనగా నిర్మల్ నుండి వెంకట్ ఒక్కరే పాల్గొన్నారు. అవధానులు, శతావధానులు- జీ ఎం రామశర్మ, డా. రేవూరి అనంతపద్మనాభ శర్మ, డా సంగనభట్ల నరసయ్య, ఆచార్య వాసిరెడ్డి వెంకట్ రెడ్డి, డా పీటీజీవి రంగాచార్యులు, మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారని వెంకట్ చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బిజెపి నాయకులు...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక): మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం బిజెపి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శారదాభాస్కర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేసుకొని



ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవటంతో గీజ భూమవ్వకు 24000 రూపాయలు, అదేవిదంగా మొండోళ్ళ చిన్న మోహన్ కు 24000 రూపాయలు మంజూరయ్యాయని ఇట్టి చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదేశానుసారం లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, మేకల సాయందర్, అనిల్ కుమార్, సాయ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నిమ్జ్‌పై నిర్లక్ష్యం ఎందుకు..!?

## ముందుకు సాగని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ..!

### – భూములు సిద్ధంగా ఉన్నా కేటాయించని ప్రభుత్వం..? – ప్రభుత్వం తీరుపై పరిశ్రమ వర్గాల విమర్శలు..!


మొదటి పేజీ తరువాయి

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం భారీగాపెట్టుబడులు సాధించినట్టు గొప్పగా చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు భూముల కేటాయింపు, అనుమతులు మంజూరుపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్టు పరిశ్రమ వర్గాల నుంచి తీవ్రంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా జహీరాబాద్ ప్రాంతంలో బిఆర్ఎస్‌ప్రభుత్వం చేపట్టిన నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్‌అండ్ మ్యాను ఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్)లో పరిశ్రమల ఏర్పాటుకు పలు పరిశ్రమలు ముందుకొస్తున్నా అనుమతులు ఇవ్వడం లేదని చెబుతున్నారు. హైదరాబాద్– నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీని మంజూరు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల పనుల్లో పురోగతి కనిపించడంలేదు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం హయాంలోనే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, న్యాలకల్, జరాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నిమ్జ్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందులో దాదాపు 8 వేల ఎకరాల పైచిలుకు భూముల సేకరణ కూడా పూర్తయ్యింది. అంతేకాదు, దీనికోసం కేసీఆర్ ప్రభుత్వం కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు కూడా సాధించింది. ఇందులో సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, 2.44 లక్షల మందికి ఉద్యోగా అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. నిమ్జ్ అభివృద్ధిలో భాగంగా అంతర్గత మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.4,500 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. హైదరాబాద్– నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా గత ఏడాది కేంద్రం జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీని మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే ఇక్కడ భారీగా పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశం ఉన్నది. అయితే, రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి పరిశ్రమల రంగంపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫోర్త్‌సిటీకి పెట్టుబడులు మళ్లించేందుకు మిగిలిన ప్రాంతాలను సర్కారు నిర్లక్ష్యం చేస్తున్నదని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. నిమ్జ్‌లో అనేక ఆటోమొబైల్, ఇంజినీరింగ్ కంపెనీల ఏర్పాటుకు పరిశ్రమలు ముందుకొస్తున్నాయి. ఓ ప్రధాన కార్ల కంపెనీ రెండేండ్ల క్రితమే జహీరాబాద్ ప్రాంతంలో టెస్టింగ్ ట్రాక్ నెలకొల్పేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది.

అయినప్పటికీ పరిశ్రమకు అవసరమైన భూ కేటాయింపు, అనుమతులను ప్రభుత్వం మంజూరు చేయలేదని సమాచారం. ఇదే తరహాలో పలు ఈవీ కంపెనీలు భూములు కేటాయిస్తే పరిశ్రమలు ఏర్పాటుచేయనున్నట్టు తెలుస్తున్నది. పలు పరిశ్రమలు టీజీఐఐసీని సంప్రదిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకోవాలని సూచిస్తున్నట్టు సమాచారం. ఏడాదిన్నరగా ఎన్నోపరిశ్రమలు నిలిచిపోయాయని, ప్రభుత్వం సిఫారసు చేసే కంపెనీలకు మాత్రమే భూకేటాయింపులు జరుగుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

**– ప్రణాళికలు కాగితాలకే పరిమితం**

మరోవైపు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గత ఏడాది జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని మంజూరు చేసింది. రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్‌సిటీలను మంజూరు చేయగా, అందులో జహీరాబాద్‌కు కూడా చోటు లభించింది. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్జ్ కోసం భూసేకరణ చేయడంతోపాటు పర్యావరణ అనుమతులు కూడా సాధించడంతో జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పవచ్చు. కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తే సరిపోతుంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి కేంద్రీకరించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జహీరాబాద్‌లో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ మొదటి దశకు అవసరమైన 3,245 ఎకరాల భూమికి సంబంధించి 3,100 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉంది. రాష్ట్రానికి సంబంధించి షేర్ హెూల్డర్స్ అగ్రిమెంట్ (ఎస్‌హెచ్ఏ), స్టేట్ సపోర్ట్ అగ్రిమెంట్ (ఎస్ఎస్ఏ) ఇదివరకే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆటోమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్,



మెషినరీ, మెటల్స్, నాన్–మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు, రవాణా తదితర రంగాలకు ఊతం అందనుంది.

**– హైదరాబాద్– నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా**

సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, జరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీని ఏర్పాటుచేయాలని ప్రణాళికలు రూపొందించారు. రెండు దశల్లో దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్‌వర్‌లో భాగంగా 3,245 ఎకరాల్లో మొదటి దశ పనులను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ స్మార్ట్‌సిటీ పుణె– మచిలీపట్నం జాతీయ రహదారికి 2కిలోమీటర్ల దూరంలో ఉండడమే కాకుండా నిజాంపేట్– బీదర్ (ఎస్‌హెచ్–16),

జహీరాబాద్– బీదర్ (ఎస్‌హెచ్–14)కి సమీపంలో ఉన్నది. అయినప్పటికీ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకపోవడంతో ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు పరిశ్రమ వర్గాల నుంచి, స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.


తెలంగాణ రాష్ట్రంలోప్రజా పాలన చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమ వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి ఆయా వర్గాలసూచనలు సలహాలు తీసుకొని పరిశ్రమలఏర్పాటుకు ముందుకు కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వారిలో.. షో–ఆఫ్ సిండ్రోమ్...!



సోషల్ మీడియా ఇప్పుడు జీవితంలో భాగమైంది. ఉదయం కాఫీతో సెల్ఫీ నుంచి రాత్రి గుడ్‌నైట్ ఎమోజీ వరకు అన్నీ ఇక్కడే కనిపిస్తాయి. సామాన్యుల నుంచి రాజకీయ నాయకులు, అధికారుల వరకు అందరూ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు సమాచార షేరింగ్ కోసం వచ్చిన ఈ వేదిక ఇప్పుడు షో–ఆఫ్ సింద్రోమ్‌గా మారింది. ఎందుకి లా? దీని ప్రభావం ఏంటి? సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. సోషల్ మీడియా ఒకప్పుడు స్నేహితులతో మాట్లాడే సాధనంగా ఉండేది. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఇలా సామాజిక మాధ్యమాల విప్లవం విస్తరించింది. వాట్సాప్‌లో స్టేటస్‌లు, టెలిగ్రామ్ గ్రూప్‌లు కూడా జోడయ్యాయి. రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారం కోసం వీటిని వాడుతున్నారు. అధికారులు తమ పనులను ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యులు సెల్ఫీలు, రీల్స్‌తో బిజీగా గడిపేస్తున్నారు. ఈ వేదిక ఇప్పుడు లైక్‌లు, షేర్ల కోసం పోటీపడే రణరంగంగా మారిపోయింది. దీంతో ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్ పుట్టుకొచ్చింది.ఇది ఇతరుల మనస్తత్వాన్ని ప్రభావితం చేసేందుకు వేసే ఎత్తుగడ. ఎవరి ప్రభావం ఎక్కువగా ఉంటుందో, ఎవరు ఎక్కువ లైకులు, షేర్స్, కామెంట్లు సాధిస్తారో అనేది లక్ష్యంగా మారిపోయింది. అధికారులు, రాజకీయ నాయకులు తమ పనులను గొప్పగా చూపించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు.

# 'పాత' భారం భరించేదెలా...?




**బిల్లుల బకాయిల మొత్తం రూ.లక్ష కోట్లకుపైనే**

**కొత్త ఏడాదికి బదలాయింపుపై ఆందోళన**

**ఆర్థికశాఖ మార్గదర్శకాలతో అయోమయం**

రాష్ట్ర ఖజానాపై పాత బిల్లుల భారం ఆందోళన కలిగి స్తోంది. కొత్త బడ్జెట్‌లోపాత బకాయిలకు కేటాయింపులు లేకుండా చెల్లిరపులు చేయాలరటే ఎలా అని శాఖాధిపతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా అన్ని శాఖలకు ఆర్థికశాఖ జారీ చేసిన మార్గదర్శకాలు చూస్తే ఖజానాను ముందుకు తీసుకువెళ్లడం కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం శాఖల్లో ఇదే అరశంపై చర్చ జరుగుతోంది. 2025–26 ఆర్థిక సంవ త్సరంలో చేయాల్సిన ఖర్చులపై ఇటీవల ఆర్థికశాఖ కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందులో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అనేక బిల్లుల చెల్లింపులను నిలిపివేసి వాటిని కొత్త సంవత్సరానికి బదలాయించారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోది. వీటిని పరిష్కరించెందుకు ప్రయత్నించినప్పటికీ ఆర్థికంగా అవకాశాలు లేకపోవడంతో వాటిని ఈ ఏడాదికి బదలాయించాలని నిర్ణయించారు. అయితే ఈ ఏడాదికి సంబంధించిన బడ్జెట్‌లో పాత బకాయిల ఊసు లేకపోవడంతో వాటి చెల్లింపులు ఎలా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఈ ఏడాది చేయాల్సిన ఖర్చులకు సంబంధించే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేశారు. వాస్తవానికి ప్రతియేటా ఆమోదిస్తున్న బడ్జెట్‌లోనే అవసరాలకు సరిపడే వ్యయాన్ని చేయలేకపోతున్నారు. ఆదాయం చాలకపోవడం వల్లనే అంటూ అధికారులు కూడా చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు పాత బిల్లులను కొత్త సంవత్సరంలోకి బదలాయించడం వల్ల వాటికి నిధులు ఎక్కడనుంచి వస్తాయన్నది అధికారుల అనుమానం. వాటిని ఈ ఏడాది నిధులు సమకూరిస్తే ఈ ఏడాది వచ్చే కొత్త బిల్లులకు నిధుల కొరత మళ్లీ ప్రారంభమవుతుందని వారంటున్నారు.

# దేవరగుట్టలో చిరుతల స్థిరనివాసం

నవాబుపేట: మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ సమీపంలో గల దేవరగుట్టలో గత మూడు రోజులుగా రెండు చిరుతలు సంచరిస్తున్నాయి. చిరుతల సంచారంతో యన్మన్ గండ్ల గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలను తీవ్రంగా కలవరపరుస్తుంది. గ్రామానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో గల దేవరగుట్టలోకి ఎక్కడి నుండో వచ్చి చేరిన చిరుతలు ఆ గుట్టలోనే ఆవాసం ఉంటూ బండరాళ్ల పై సేదతీరుతూ అటుగా వెళ్లిన వారి కంటపడుతున్నాయి. మిగతా సమయాల్లో గుట్ట లోపలి గుహల్లో నివాసం ఉంటున్నాయి. గ్రామానికి అతి సమీపంలో నిత్యం జనసంచారం ఉండే ప్రదేశంలో చిరుతల సంచారం ప్రజలను, గుట్ట చుట్టుపక్కల వ్యవసాయ పొలాలు గల రైతులను తీవ్రంగా కలవరపరుస్తుంది. గుట్టలో చిరుతలు కనిపిస్తున్నప్పటి నుండి అవి ఎవరికి హాని తలపెట్టక పోయినా భవిష్యత్తులో హాని తలపెట్టవచ్చునని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. అందువల్ల అటవీ శాఖ అధికారులు చిరుతలనుసాధ్యమైనంతత్వరగా బంధించి వాటిని సురక్షితమైన ప్రాంతాలకు తరలించి తమకు వాటి బారి నుంచి ఎలాంటి హాని లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాగా చిరుతల సంచారం గురించి సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు దేవరగుట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికను పంపారు.

# శ్రీరస్తు.. శుభమస్తు.. కళ్యాణమస్తు....

### - నేటినుంచి మ్రోగనున్న పెళ్లిభాజాలు
### - మూడుముళ్ల బంధంతో ఒకటి కానున్న వేలాది జంటలు



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక):** శ్రీరస్తు..శుభమస్తు.. కళ్యాణమస్తు.. నేటినుంచి పెళ్లిభాజాలు మ్రోగనున్నాయి. "శ్రీరస్తు.. శుభమస్తు.. కళ్యాణమస్తు.." అనే శుభాశయాలతో ఈ సంవత్సరం పెళ్లిళ్ల హంగామా బుధవారం నుంచి ప్రారంభం కానుంది. జీవన పయనంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ వధూవరుల కలలు నెరవేరే కాలం వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ వేసవి తిండి తినిపించే వేళ పెళ్లిళ్ల సందడి మొదలుకానుంది. హిందూ సంప్రదాయాల్లో పెళ్లి అనేది కేవలం వ్యక్తిగత వ్యవహారమే కాకుండా రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధంగా భావిస్తారు. అందుకే వివాహానికి సంబంధించి మంచి ముహూర్తాల కోసం పెద్దలు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు.

**గ్రహ నక్షత్ర అనుకూలతతో పెళ్లిళ్ల పండుగ**

పురోహితులు చెబుతున్న వివరాల ప్రకారం ఏప్రిల్ 16 బుధవారం నుంచి జూన్ 8వరకు వివాహ ముహూర్తాలు శుభంగా ఉండబోతున్నా యి. ఈ సమయంలో అనేక కుటుంబాలు తమ పిల్లల వివాహాలను జరిపేందుకు ముందుకెళ్తున్నారు. జ్యోతిషశాస్త్రం ప్రకారం గ్రహాల స్థితి అనుకూలంగా ఉండటం వల్ల ఈ కాలం అత్యంత శుభఫలితాలను ఇస్తుందనే నమ్మకంతో వివాహాలకు శ్రీకారం చుడుతున్నారు.

**ముఖ్యమైన ముహూర్తాలు ఇలా ఉన్నాయి**

ఏప్రిల్ మాసంలో..16,18,20,21,23,30,, మేలో.. 1,3,4, 8, 9, 10,11,14,16,18,19,21,23,24,30,, జూన్ లో.. 2,4,5,6,7, 8ఈతేదీల్లో వివాహాలకు అనుకూలమైనముహూర్తాలు లభ్యం అవుతున్నాయని వివాహాలకు తేదీలను నిర్ణయించే పురోహితులు పేర్కొంటున్నారు. వీటిలో ముఖ్యంగా ఏప్రిల్ 30వ తేదీ 'అక్షయ తృతీయ' కావడంతో ఆరోజు వేలాది వివాహాలు జరగనున్నాయి. ఇది హిందూ సంప్రదాయంలో అత్యంత శుభదినంగా భావించబడుతుంది.

**ఆషాఢ మాసంలో విరామం..!**

శ్రావణంలో మళ్లీ ప్రారంభం జూన్ 11నుంచి జూలై 12వరకు ఆషాఢ మాసం వస్తుందట. ఈ కాలంలో శుభకార్యాలు నిర్వహించరాదని శాస్త్రం చెబుతుంది. అందువల్ల ఈ నెలలలో ముహూర్తాలు లేవు. కానీ జూలై 25 నుంచి ప్రారంభమయ్యే శ్రావణ మాసంలో మళ్లీ మంచి ముహూర్తాలు లభ్యం కానున్నాయి.

**తెలుగింట పెళ్లి పంట సిద్ధం**

పెళ్లికిఅనుకూలమైన రోజులు అధికంగా ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్లపంట పండబోతోంది. మండుటెండల మధ్య కుటుంబాల్లో కొత్తఉత్సాహం నిండనుంది. పెళ్లిళ్ల కోసం ఫంక్షన్ హాళ్లు,పెండ్లి కాన్వాయ్‌లు, తాళిబొట్టు కొట్లు, సంగీతం, సప్తపదుల సమయాలు అన్నీ సిద్ధమవుతున్నాయి. పిండి వంటలు, వేదికలు, అలంకరణలు ఇవన్నీ ప్రస్తుతం వివాహబంధానికి తెరతీయబోతున్న సన్నాహక దృశ్యాలే ఇకముందు మనందరికీ కనిపించబోతున్నాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఎండల తీవ్రతకు భగ్గుమంటున్న మోటార్ సైకిల్‌లు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక)అప్పుడే 40 డిగ్రీలకు పైగా ఎండ తీవ్రత నమోదు అవుతుంది. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఎండల వేడికి వాహనాలు భగ్గుమంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఎండవేడికి మోటార్ సైకిల్ కాలిపోయిన ఘటన శేరిలింగంపల్లి నియోజకవర్గ,గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రనగర్ లో చోటుచేసుకుంది, ప్రాథమిక సమాచారం మేరకు, గచ్చిబౌలి నుంచి ట్రిబుల్ ఐటీ మార్గంలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మోటార్ సైకిల్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి, మోటార్ సైకిల్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మోటార్ సైకిల్ పక్కన ఆపిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి తెలిపాడు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు,



ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ హాని జరగలేదు, ఎండవేడికి మోటార్ సైకిల్ లో నుండి మంటలు చెలరేగినట్లు తెలుస్తుంది..

# జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్ నందు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా,చిలకనగర్ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు గా, మెడికల్ రంగంలో సేవకుగాను గతంలో డాక్టరేట్ అందుకోగా ఈరోజు తన సేవను గుర్తించి, అల్లి బిల్లి మహేందర్ కు జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నరసింగరావు ల చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ,పూలే , ఆశయాలతో ముందుకెళ్తానని అన్నారు. మరియు తెలంగాణ అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొంగరి రామచంద్రం, జరుక సుదర్శన్, అల్లూరి తామస్ ,రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యులు షెడ్యూల్



కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర రాములు పడిగం రాంనర్సయ్య దేవుళ్ళ పురుషోత్తం ,పొడిసెట్టి, కృష్ణ ఆంజనేయులు ,సుందర్ ,శ్రీనివాస్, రవి ,మంచినీళ్ల శ్రీనివాస్ ,కనకరాజు, అనిల్ హరీష్ అభినందనలు తెలుపుతూ ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 15 (నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 20వ తారీఖున తన కూతురు వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక ను కుటుంబ సభ్యులతో కలిసి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీర్పేట్ హెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం,

**- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

**- ఛైర్మన్ గా సప్పిడి జ్యోతి, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ సప్పిడి జ్యోతి, ధర్మకర్తలుగా రాయిని ఉదయ్ కుమార్ ,గుర్రాల ఎల్లమ్మ , అనిల్ కుమార్, నల్లగొండ సమ్మయ్య కూరల మల్లికార్జున్,భానూరి నవీన్ గౌడ్ , ప్రమాణ స్వీకారం



చేయించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వెంకట రెడ్డి ,ఇన్స్పెక్టర్ ప్రణీత్ , సీతారామ రెడ్డి,బొంతు శ్రీదేవి, సింగి రెడ్డి ధన పల్ రెడ్డి ,అంజి రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, పోలెపాక అంజయ్య కాశెట్టి ప్రసాద్,సాయి కిరణ్ గౌడ్ భూపాల్ రెడ్డి,నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆన్ లైన్ క్విజ్ లో వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనడంతో విజయవంతం కాగా నేడు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు జరిగాయి. సమసమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ జరిగింది. వ్యాసరచన పోటీలో జి.కళ్యాణి, ఎండి సనా, టి.నవ్యశ్రీ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ చిత్రలేఖనంలో జి.స్నేహ, జి.మాధవి ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ పాటల పోటీలలో ఎం గాత్రిని, విజయలక్ష్మి బహుమతులు సాధించారు. విజేతలకు విన్నర్స్ పబ్లికేషన్స్ నుండి డా. ప్రసన్న హరికృష్ణ సౌజన్యంతో విలువైన పోటీపరీక్షల పుస్తక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వక్తలు అంబేద్కర్ తత్త్వం పై ప్రసంగించగా పలువులు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ జె విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ లు సమన్వయ పరచయ సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అకడమిక్ కోర్డినేటర్ కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు,డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, కె.అరుణ, పర్వీన్, జి.మమత, జి.శ్రీదేవి. భాగ్యరేఖ , షకీలా తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారుల వలలో చిక్కిన, జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక)ఏసీబీ అధికారులకు పట్టుబడింది,ఈసా జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు, ఓ బాధితు ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏసీస్ సోదాలు చేపట్టింది, జోనల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ గదిలో రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొంతకాలం చాంద్రాయణ గుట్ట సర్కిల్ లో అర్బన్ బయోడైవర్సిటి విభాగం ఇంచార్జ్ వ్యవహరిస్తున్నారు, చాంద్రాయణ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద రూ. 70 వేలు లంచం డిమాండ్ చేశాడు, బాధితుడిని లంచం డబ్బులు తీసుకుని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు, దీంతో కాంట్రాక్టర్ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్



తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని శ్రీనివాస్ వద్దకు వచ్చాడు, అతని వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు..

# పోలీసుల సంక్షేమ సంఘం సమన్వయంతోనే నేరాలను అరికట్టవచ్చు,అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు

**- పోలీసులు కాలనీ సంక్షేమ సంఘం ఇంటరాక్షన్ సమావేశం**


మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక ) చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాజీ ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కాలనీ పోలీసుల మధ్య సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పోలీస్ సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో జరుగుతున్న సైకిళ్ల, పెట్రోల్, దొంగతనాలకు, మందుబాబుల ఆగడాలకు పార్కులలో గంజాయి సేవించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న విషయంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మీటింగ్లో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వారి సభ్యులు పోలీసు వారికి పెట్రోలింగ్ సరిగ్గా చేయుట లేదు అని కాలనీలలో సైకిల్ దొంగతనాలు పెట్రోల్ దొంగలించడం కన్స్ట్రక్షన్ సైట్ ల వద్ద స్టీల్ ఎత్తుకెళ్లడం లాంటివి జరుగుతున్నాయని వాటిని వెంటనే అరికట్టే విషయంలో అన్ని చర్యలు చేపట్టాలని, గతంలో జరిగిన విధంగా పెట్రోలింగ్ విధానాన్ని తరచుగా ఏర్పాటు చేసి అరికట్టాలని పోలీస్ సిబ్బందిని కోరడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన ఉప్పల్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ కచ్చితంగా పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని దొంగిలించిన సైకిళ్లని వెంటనే పట్టుకునే అన్ని చర్యలు చేపడతామని అదే విధంగా గంజాయిని



అరికట్టే విషయంలో మఫ్టీలలో పోలీసులు తిరుగుతూ ఉన్నారని వారి పైన కఠిన కేసులు కూడా పేడుతున్నామని తెలిపారు. 25 కాలనీల సమైక్య అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్న చిన్న దొంగతనాలు అరికట్టకపోతే అవి మునుముందు పెద్ద దొంగతనాలకు దారితీస్తాయని పోలీసులతో పాటు సంక్షేమ సంఘం సభ్యులు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానిత వ్యక్తులను చూసిన వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని అదేవిధంగా గంజాయి సేవించే వ్యక్తులను గమనిస్తే పోలీసులకు వెంటనే సోషల్ రెస్పాన్సిబిలిటీ గా సమాచారం అందించాలని అన్నారు,కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, వారి కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శామీర్పేట కట్ట మైసమ్మ ఆలయం లో అమ్మవారి పూజ లో పాల్గొన్న బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రికశామీర్పేట్ మండలం లోని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దంగుడుల మైసయ్య నిర్వహించిన అమ్మవారి పూజలో పాల్గొని అనంతరం శామీర్పేట్ కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీజేపీ శామీర్పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ, సీనియర్ నాయకులు పవన్ గౌడ్, నర్సింహులు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శివ,బిజెవైఎం మండల అధ్యక్షుడు శరత్ తదితరులు పాల్గొన్నారు....



# ఉప్పల్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు

**- పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పై ట్రాఫిక్ సమస్య ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ. 1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ పనులు పూర్తయితే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చున్నారు.



ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ అధ్యక్షులు లెక్కల అంజి రెడ్డి ప్రధాన కార్యదర్శి సవుల్లా సురేష్,సుమన్ శర్మ ,బొమ్మాజీ రత్నం ,తుమ్మల దేవి రెడ్డి ,చంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి ,రమణ రెడ్డి ,లక్ష్మ రెడ్డి ,బిక్షపతి గౌడ్, అంజయ్య గౌడ్ భీమయ్య ,బిక్షం రెడ్డి , నరేందర్ ,నర్సింహా ,నరేష్ గౌడ్ , ఉపేందర్ ,చింతకింది శ్రీనివాస్ ,గర్దాసు వెంకటేష్ ,నాగునాయక్ ,గణేష్ ,సురేష్ యాదవ్,జంగా రెడ్డి,ప్రమోద, సువర్ణ పీరంభి సుమలత,బాలమణి ,సిద్ధమ పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు...

రాజకీయ ఎత్తుగడల పంథా ఇచ్చిన మరొక నిర్దేశం వర్గ ప్రజా పోరాటాలను ఉధృతం చేయటం. స్థానిక పోరాటాలను నిరంతర ప్రాతిపదికన కొనసాగించాలని అది నొక్కి చెప్పింది. ఈ స్థానిక పోరాటాలే ప్రజా బాహుళ్యాన్ని పార్టీకి దగ్గర చేస్తాయి. రాజకీయంగా సంఘటితం కావడం దాని పలుకుబడి పెరగటం వీలవుతుంది. భూస్వాములు, సంపన్న పెట్టుబడిదారీ రైతులు, కాంట్రాక్టర్లు, బడా వ్యాపారులతో కూడిన గ్రామీణ సంపన్న కూటమికి వ్యతిరేకంగా గ్రామీణ పేదల పోరాటాలు గ్రామీణ ప్రాంతంలో మౌలిక వర్గ పోరాటాలుగా ఉంటాయి.నిర్మాణంపై నివేదిక పార్టీ సొంత బలాన్ని, ప్రజా పునాదిని పెంచుకోవటం అనే ప్రధాన ఇతివృత్తాన్ని చర్చించింది. ఇందుకు సంబంధించిన కీలక అంశాలు-పార్టీ సభ్యత్వం నాణ్యతను మెరుగు పరచడానికి తీసుకున్న చర్యలు, ప్రాథమిక విభాగంగా ఉన్న శాఖలను క్రియాశీలం చేయడం. ఈ కర్తవ్యాల్లో కొంత పురోగమనం సాధించినప్పటికీ ఇంకా చాలా చేయవలసింది మిగిలి ఉంది. సభ్యత్వ నాణ్యత పెంచడానికి సంబంధించిన ముఖ్యమైన అంశం మహిళలను, యువతను పార్టీలోకి మరింతగా చేర్చుకోవటం. మొత్తం సభ్యత్వంలో మహిళలు 20.2 శాతం ఉన్నారు. నిర్మాణంపై కోల్‌కతా ప్లీనమ్ నిర్దేశించిన 25 శాతం మహిళల సభ్యత్వం లక్ష్యాన్ని చేరుకోవట తదుపరి అడుగు.

# దళిత రత్న అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

**- అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు మీసాల ఎల్లేష్**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 15 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఎస్సీ షెడ్యూల్ కులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 2025 సంవత్సరం మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మీసాల ఎల్లేష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు.సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి,దళిత జాతి కోసం కృషి చేస్తున్న వారికి దళిత రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ తనకు దళిత రత్న అవార్డు రావడంపై తనపై మరింత బాధ్యత పెరిగిందని, దళిత జాతిని చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు.గత 15 సంవత్సరాలుగా గురుకులాలలో నాణ్యమైన విద్య, దళితుల పరంపోగు,ఇనాం భూములకు శాశ్వత పట్టాలు,అంటరానితనం,కులవివక్షత నిర్మూలనకై, 2009 విద్య హక్కు చట్టం అమలుకై,ఎస్సీలోఉండే 59 కులాలకు జనాభా దమాష ప్రకారం ఎవరి వాటా వారికి రావాలని,దళిత సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం,ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడి నుండి తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ గానేటి వరకు దళిత జాతినీ చైతన్యం చేయడంలో ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేశామని చెప్పారు.మరి అదే విధంగా తెలంగాణ దండోరా సంఘంలో మీసాల రామన్న నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న తనతో పాటు మరో 6 మందికి దళిత రత్న అవార్డులు రావడం జరిగిందాని తెలిపారు.దళిత రత్న అవార్డులకు ఎంపిక చేసి, తమాకు అవార్డు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్,మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ,చెరుకు రామచందర్,తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న,తనకు సహకరించిన దళిత సంఘాల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బీకేఎం బైబిల్ కాలేజీను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..






శేర్లింగంపల్లి నియోజకవర్గ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15 శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని బీకేఎం చర్చ్ వారి బీకేఎం బైబిల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.బైబిల్ కాలేజీ ముఖ్య ఉద్దేశం శిక్షణ ఇవ్వడానికి మరియు సన్నద్ధం చేయడానికి క్రీస్తు లాంటి నాయకులు అవసరమని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ అనుసరించి నీతివంతమైన జీవితాన్ని కొనసాగించాలని, అదేవిధంగా ఆయన సూచించిన క్రీస్తుబోధనలు అనుసరిస్తూ ఉండాలని అన్నారు. ఏసుక్రీస్తు చల్లని దయ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకేఎం చర్చ్ పాపిరెడ్డి నగర్ పాస్టర్ డానియల్, పాస్టర్ అమ్మ, ఇమ్మానుయేల్, ఏసుపాదం, శ్యామ్ బాబు, తదితర పాస్టర్లు, కాబోయే పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ...



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15 తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న ఆధ్వర్యంలో నాయకులు ఛలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభను వరంగల్ లో మాజీ సీఎం కేసీఆర్ భారీ ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, మహిళా నాయకులు, రైతులు, కార్యకర్తలు, తదితరులు తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చరిత్రలో కనీ, విని ఎరుగని విధంగా నిర్వహిస్తున్న వరంగల్ సభ కు మండలం నుండి సుమారు 2వేల మంది తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఇంకా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మాట్ల మధు, వలగొండ వేణుగోపాలరావు, జక్కుల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15వడ్ల కొనుగోలు కేంద్రాలను సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు మండెపల్లి, కాస్బెకట్కూరు, గండిలచ్చపేట గ్రామాలలో నాయకులు, అధికారులతో కలిసి ఆమె వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 5వందల బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. ఇందులో వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.70 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్

**- చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్**
**- మొక్కల కాంట్రాక్టు బిల్లులు క్లియర్ చేసేందుకు లంచం అడిగిన శ్రీనివాస్**
**- రూ. 45 లక్షల కాంట్రాక్టుకు బిల్లులు క్లియర్ చేసేందుకు రూ. 2,20,000 లక్షల లంచం**

శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. చాంద్రాయణగుట్ట సర్కిల్‌లోని అర్బన్ బయోడైవర్సిటీ వింగ్‌లో రూ. 45 లక్షల విలువైన మొక్కల కాంట్రాక్టుకు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి ఆయన కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్ నుంచి రూ. 2,20,000 లంచం డిమాండ్ చేయగా, అందులో భాగంగా రూ. 70,000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# నేను నియోజకవర్గానికి తిరిగొచ్చే లోపే ఫైల్ రెడీగా ఉండేది: ఊర్వశి శారద

**- ఎన్టీఆర్ ఆహ్వానాన్ని మొదట సున్నితంగా తిరస్కరించానని శారద వెల్లడి**
**- చంద్రబాబు నాయుడు భరోసాతో 1996లో తెదేపాలో చేరానని వివరణ**
**- తెనాలి ఎంపీగా ఎన్నికై, నీటి సమస్యలపై ప్రధానంగా దృష్టి పెట్టానన్న నటి**
**- కొందరు స్థానిక నేతల కుట్రల వల్లే రెండోసారి ఓడిపోయానని ఆవేదన**
**- రాజకీయాలు, వ్యాపారాలు తన వ్యక్తిత్వానికి సరిపోవని గ్రహించానని వెల్లడి**



వెండితెరపై చెరగని ముద్ర వేసిన ఊర్వశి శారద, తన రాజకీయ ప్రస్థానం గురించి, ఆ రంగంలో ఎదురైన అనుభవాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, అక్కడి వాతావరణం తనకు సరిపడలేదని ఆమె స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు తనను రాజకీయాల్లోకి ఆహ్వానించారని, అయితే అప్పట్లో రాజకీయాలపై అవగాహన లేకపోవడం, భయం కారణంగా సున్నితంగా తిరస్కరించానని శారద తెలిపారు. "నాకు తెలియని రంగంలోకి వెళ్లి ఇబ్బంది పడటం ఎందుకని భయపడ్డాను. నన్ను ఆహ్వానించడానికి వచ్చిన వారితోనే మెల్లిగా నాకు భయమని, రాలేనని చెప్పించాను" అని ఆమె గుర్తుచేసుకున్నారు.అయితే, 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు తాను తెలుగుదేశం పార్టీలో చేరినట్లు శారద వెల్లడించారు. "చంద్రబాబు నాయుడు గారు 'మీరేం భయపడొద్దు, నేనున్నాను, అన్నీ నేను చూసుకుంటాను' అని ఎంతో ధైర్యం చెప్పారు. ఆయన ఇచ్చిన భరోసాతోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. ఏమీ తెలియని నాకు తెనాలి ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించిన ఆయన నమ్మకానికి, ధైర్యానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని శారద అన్నారు.తెనాలి ఎంపీగా గెలిచిన తర్వాత నియోజకవర్గ సమస్యలపై, ముఖ్యంగా నీటి సమస్యల పరిష్కారంపై తాను ఎక్కువగా దృష్టి సారించినట్లు శారద తెలిపారు. "ఢిల్లీ వెళ్లినప్పుడు అక్కడ కీలక స్థానాల్లో ఉన్న మలయాళీ అధికారులు నాకు ఎంతగానో సహకరించారు. మలయాళంలో నాకున్న పేరు ప్రతిష్ఠల వల్ల నేను ఫైల్ పట్టుకెళితే పనులు వేగంగా జరిగేవి. నా నియోజకవర్గానికి తిరిగి వచ్చేలోపే ఫైల్ సిద్ధంగా ఉండేది. అధికారుల సహాయ సహకారాలు మరువలేనివి" అని ఆమె పేర్కొన్నారు.అయితే, రాజకీయాల్లో తనకు కొన్ని చేదు అనుభవాలు కూడా ఎదురయ్యాయని శారద ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజలు చాలా మంచివాళ్ళు. కానీ కొందరు స్థానిక రాజకీయ నాయకులకు నా పనితీరు నచ్చలేదు. వాళ్ల ముందు నేను బలపడటం వారికి ఇష్టం లేదు. ఐదారుగురు నాయకులు కలిసి డబ్బాలు కూడా మార్చేశారని చెప్పారు. ఆ విధంగా కుట్ర చేసి నన్ను ఓడించారు" అని ఆమె ఆరోపించారు.ఓటమి తర్వాత తాను ఏమాత్రం బాధపడలేదని, తనకు అంతవరకే అదృష్టం ఉందని భావించానని తెలిపారు.ప్రజలు తనను ఆదరించి ఒక స్థాయికి తీసుకొచ్చారని, వారికి తిరిగి సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని శారద స్పష్టం చేశారు. అయితే, రాజకీయాలు, వ్యాపారాలు తన వ్యక్తిత్వానికి సరిపడవని తెలుసుకుని వాటికి దూరంగా ఉంటున్నానని, ప్రస్తుతం చెన్నైలో ప్రశాంతమైన జీవితం గడుపుతున్నానని ఆమె వివరించారు. ఉన్న పేరును చెడగొట్టుకోవడం ఇష్టం లేకనే రాజకీయాల నుంచి తప్పుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# భానుని భగభగలు ...తగ్గేదే లేదంటు సుర్రున మండుతున్న సూర్యుని కిరణాలు

**- ఎండలు మండుతున్నాయి.. మంచి నీళ్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే...డాక్టర్ హితేష్ కుమార్, జనరల్ ఫిజీషియన్.**



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15:ఎండా కాలం వచ్చింది. ఫిబ్రవరిలో ఎండలు మొదలవ్వగా.. శివరాత్రి దాటగానే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఇంకా ముందుంది ముసళ్ల పండగ అన్న చందంగా భానుడి ప్రచండాన్ని తట్టుకోవాలి.ఏప్రిల్ నెలలో సాదారణంగా ఎండలు తీవ్రంగా ఉంటాయి. ఎప్పుడో చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొనేకంటే.. సమ్మర్ సీజన్ లో మంచినీళ్ల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇంకా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ముందుజాగ్రత్త చర్యగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్ హితేష్ కుమార్, ఎంబీబీఎస్ డీఎన్బిమనోరమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ మా ప్రతినిధి సంగీతతో మాట్లాడుతూ చెప్పారుఎండ వేడి నుంచి రక్షణ పొందాలంటే.ప్రధానంగా ఇంటివాతావరణం చల్లగా ఉండేటట్లు చూసుకోవాలి. రోజుకు కనీసంనాలుగు లీటర్ల వాటర్ తాగటం మంచిది.తెల్లని వస్త్రాలు ధరిస్తే మంచి,అవి వదులుగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి .ఎందుకంటే శరీరంలో ఉష్ణోగ్రత పెరిగినప్పుడు డీహైడ్రేషన్ అవుతుంది. టైట్ దుస్తులుధరించకుండా వదులుగా ఉండే వస్త్రాలు ఎంచుకోవడం బెటర్ ఇక తగినంత ఉప్పు,నీరు,పోషకవిలువలు ఉండేలా ఆహారం తీసుకోవాలి.ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ కు గురవుతుంటారు.కిడ్నీ ప్రాబ్లం ఉన్న వాళ్ళు నీళ్లు తాగకుండా డాక్టర్ ను సంప్రదించండి.మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మరసం,మజ్జిగ తాగడం బెటర్. అలాగే జ్యూస్, కొబ్బరి నీళ్లు తాగడం కూడా మంచిదే. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే కచ్చితంగా ముఖానికి, తలకు గుడ్డ కట్టుకోవడం మరచిపోవద్దు. అలాగే గొడుగు తీసుకెళ్లడం. కళ్లకు కళ్లద్దాలు పెట్టుకోవడం మంచిది.సమ్మర్ లో పడవెబ్బ చాలా డేంజరస్.వేసవికాలంలో శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరగడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ తగలకుండా తప్పించుకోవచ్చు. బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా. వెంట వాటర్ బాటిల్ ఉండేలా చూసుకోండి రెగ్యులర్ గా వాటర్ త్రాగాలి.వేసవికాలంలో ఆల్కహాల్, సిగరెట్, వంటి వాటికి దూరంగా ఉంటే మంచిది. ఎందుకంటే వాటివల్ల శరీ ఉష్ణోగ్రతలు పెరిగే ఛాన్సుంది. ఎండలో ఎక్కువగా తిరుగుతుంటే సూర్యరశ్మి తగిలి వడదెబ్బ తాకే ఛాన్సుంది. దాంతో వాంతులు. అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండె సంబంధిత, ఊపిరితిత్తుల వ్యాధులు, మూత్రపిండ సమస్యలతో బాధపడుతున్నవారు ఎక్కువగా ఎండలో తిరగకపోవడమే బెటర్ఎండాకాలం ఎవరైనా సరే జాగ్రత్తగా ఉండాల్సిందే. వాతావారణంలో ఉష్ణోగ్రతలు పెరిగితే పిల్లల బాడీ టెంపరేచర్ కూడా పెరుగుతుంటుంది. కాబట్టి చిన్నపిల్లల విషయంలో మరికొంత కేర్ తీసుకుంటే మంచిది అన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి

2025 అమలులోకి తీసుకువచ్చి రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క కి, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరుపున, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తరుపున, తెలంగాణ తహాసీల్దార్స్ అసోసియేషన్ తరుపున, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశంలో ఎక్కడా కూడా లేని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టించి, రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులకు బాటలు వేసిన ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగులందరం రుణపడి ఉంటాము. భూ భారతి చట్టం



- 2025 ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, , డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్,జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షకార్యదర్శులురాములు, రమేష్ పాక,టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామ్ రెడ్డి, బిక్షం తదితరులు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి: కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15 గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి తాగునీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు,భూభారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాబోవు మే ,జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు,బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే 2 ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ,గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు.ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే పల్లె నిద్ర చేసి గ్రామాలలో తిరిగి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు.తదుపరి ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ పూరి గుడిసె,పై కప్పు సరిగ్గా లేని అర్హులైన నిరు పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించించారు. టువంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్వహించాలని %ూ-1,ూ-2,ూ%-3 జాబితాలోని కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. అట్టి లబ్ధిదారుల జాబితా కమిటీ ఆమోదం తదుపరి సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ చేసి %ూ%1 ద్వారా ఆలేరు, భువనగిరి శాసన సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత ఇంచార్జీ శాఖ మంత్రి అనుమతితో అందజేయడం జరుగుతుందని తెలిపారు.తదుపరి ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూమి హక్కుల భద్రత,భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్నారు. ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిన ఈ యాక్ట్ ను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 నుండి 30 వరకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కర పత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సమావేశాలు నిర్వహించి, ప్రజల యొక్క భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సిబ్బంది, అధికారులు భూభారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు భూ సమస్యలకు



శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో, మున్సిపాలిటీ లలో దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింపజేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,ఎస్.ఈ %=ఔ% , మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్,జిల్లాలోని తహసిల్దారులు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి, ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక):పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. గ్రామానికి చెందిన గిరికెల మల్లేశం, మహేశ్వరి దంపతుల నివాసంలో సన్న బియ్యంతో తయారుచేసిన భోజనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాకుండా, కొత్త పథకాలను అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగ గెలుస్తుందని తెలిపారు. సన్న బియ్యంతో నిరుపేదలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీ స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా గ్రంధాలయ బోర్డ్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, ముక్తా బాయ్ తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ బెస్ట్ టీచర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న హెచ్. ఎం.స్వరూప




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15 రాజపేట మండలం దూది వెంకటాపురం మండల ప్రాథమిక పాఠశాల ఎల్. ఎఫ్. ఎల్. హెచ్. ఎం. గా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న బి.స్వరూప జాతీయ బెస్ట్ టీచర్ ఎక్సలెన్సీ అవార్డు - 2025 ను దక్కించుకున్నారు. 26 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో వృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులకు చక్కటి బోధన చేస్తూ ఆదర్శంగా నిలవడంతోబట్టి స్వరూప కుజిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరాజు,సంఖ్య శాస్త్ర కోవిధులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై అందజేసి అభినందించారు.తెలంగాణ ఫిలిం క్లబ్బు చైర్మన్ పటాని రామకృష్ణ గౌడ్, ప్రొడ్యూసర్, నటులు తిరుపతి లు ప్రముఖ వ్యాఖ్యాత శ్రీధర్ ఆచార్యులు,జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా,శాసనమండలి చైర్పర్సన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు.ప్రత్యేక అతిథిగా గద్దర్ కూతురు సాంస్కృతిక సారధి తెలంగాణ చైర్పర్సన్ వెన్నెల పాల్గొని మాట్లాడి అభినందించారు.

## టోల్ గేట్ విషయంలో జోక్యం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి విజ్ఞప్తి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15:టోల్గేట్ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ చిల్లేపల్లి వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో అలాగే సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సందర్భంగా టోల్గేట్ సంబంధించిన యాజమాన్యం వారు స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పత్రికా విలేకరుల సాక్షిగా గరిడేపల్లి నేరేడుచర్ల పాలక వీడు సబ్ ఇన్స్పెక్టర్ల సాక్షిగా అఖిలపక్షం నాయకుల ముందు ఒప్పుకొని ఆ మర్నాడు ప్లేట్ ఫిరాయించిన యాజమాన్యం వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంటి వద్ద నుంచి టోల్గేట్ వరకు 60 కిలోమీటర్ల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సాక్షాత్తు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్లో ప్రకటించినప్పటికీ అందుకు సంబంధించిన జీవో విడుదల చేయకపోవడం విస్మయం కలిగిస్తోందని జిల్లాకు... రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు... ఎంపీలపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో టోల్గేట్ నిర్వహించిన మాదిరిగానే ఇప్పుడు కూడా 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని టోల్గేట్ దగ్గర ఉండాల్సిన అన్ని రకాల సౌకర్యాలు త్రో వెహికల్స్ అంబులెన్స్ రెస్ట్ రూములు వాష్ రూమ్ ల తో పాటు పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ఎంపీడీఓ కు వినతి పత్రం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15వ్యవసాయ కార్మిక సంఘం గుండ్లగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ఎంపీడీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకటి పౌల్ మాట్లాడుతూ ఎండ తీవ్రతరంగా ఉన్న సందర్భంలో ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలనిఅదేవిధంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని,జనవరి నెలలో వరకే బిల్లులు వచ్చినవి కానీ ఫిబ్రవరి,మార్చి ఏప్రిల్ సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని,ఉపాధి కూలీలకు గ్యాస్ సబ్సిడీ పడడం లేదని,గ్యాస్ సబ్సిడీ వెంటనే ఇవ్వాలని అదేవిధంగా హెచ్.పీ గ్యాస్ బండి గ్రామంలోకి వచ్చేటట్టు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో వినతి పత్రం అందజేయడం జరిగింది.ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఇవ్వాలని,కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని,సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గారికి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ మిట్ట శంకరయ్య మేకల బాలరాజు నంగునూరు మల్లేష్ ఈరసరుకు సోములు రమణమ్మ పుష్పమ్మ చెక్కిళ్ల అంజమ్మ అలివేలు, భీమ గాని శోభ గిరిజ మోరిగడి పాపమ్మ భూలక్ష్మి జంగిడి లలిత మిట్టపల్లి మణెమ్మ మైరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి : ఎంఈఓ చందా రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 15 తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం లక్ష సాధన కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎం ఈ ఓ, పాముకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ కోరారు.మంగళవారం పాముకుంటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం కొత్త జాల గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమ ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,విద్యార్థుల నమోదు కార్యక్రమం గూర్చి వివరించారు.పాఠశాల ఉపాధ్యాయులు గౌటే బాలరాజు,దాసరి గణేష్,ఎం.విజయ లక్ష్మి,ఎం.సరిత,ఇందిర తదితరులు పాల్గొన్నారు.ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభించిందని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఈ సందర్భంగా వివరించారు.

## కులవివక్షకు బలైన మల్లేశ్వరిమరణానికి కారణమైన జాన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 15:కులవివక్షకు బలైన మల్లేశ్వరి మరణానికి కారణమైన జాన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా నిడమనూరు మండలం నిడమనూరు గ్రామ వాసి ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మల్లేశ్వరి నల్గొండ జిల్లాలో సంక్షేమ గురుకులాల్లో చదివింది. హైదరాబాద్లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో గత ఏడేళ్లుగా నర్స్ గా పనిచేస్తున్నది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. తనే ఆ కుటుంబానికి అండ.జాన్ రెడ్డి అనే ఒక వ్యక్తితో గత ఏడేళ్లుగా రిలేషన్ లో ఉన్నదని తెలిసినది. తప్పకుండా పెళ్లి చేసుకుంటానని చెప్పినందు వల్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా గుడ్డిగా నమ్మింది. యధావిధిగా తక్కువ(?) కులం వాళ్లతో పెళ్లేంది, మన పరువు ఏమైతది అని బంధువులంతా అంటున్నారని అతను ఈమెకు తెలియకుండా వేరే అమ్మాయిని ప్రేమించి పెళ్ళి కూడా చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఈమె అన్ని ప్రయత్నాలు చేసి, అవమానానికి గురై రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నది. శవంతో ధర్నా, పోలీసుల కేసులు, బెదిరింపులు, తల్లిదండ్రుల రోదనలు, రాజీ కమ్మని ఒత్తిళ్లు పేదలకు కొత్త కాదు. ఇప్పటికీ కూడా నిందితులు 'పరారీలో' నే ఉన్నారని, అరెస్ట్ కాలేదని తెలుస్తున్నది. ఎఫ్ఐఆర్ లో జాన్ రెడ్డిఅతనికి సహకరించిన బంధువుల పేర్లు చేర్చాలి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి. ఫాస్ట్రాక్ కోర్ట్ ధ్వారా విచారణ జరిపి నిందితులకు కఠినంగా శిక్షంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వేసవిలో దాహార్తి తీర్చడానికే చలివేంద్రం

### జన వికాస సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర

డోర్నకల్ ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక)వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ సెంటర్ ఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు.మం గళవారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో జల వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కుమార్తె గుండగాని పూజిత జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చల్లని తాగునీటిని అందించేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో మూడు నెలల పాటు బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. జన వికాస సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్ జుజ్జురి వాణి, డోనికేన ఉపేంద్ర, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం

**- యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి- విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 15: గ్రామ పోలీసు అధికారులు ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కలుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. మాడుగులపల్లి మండల పరిధిలోని ఆగమోత్కూర్ గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు,పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓ కి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు.అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. పోలీస్ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో గ్రామంలో ముగ్గురికి ఉపాధి అవకాశం కలిగినందుకు అభినందనలు తెలిపారు. ఇలాగే యువత గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల సిఐ పి.యం.డి ప్రసాద్,ఎస్ఐ కృష్ణయ్య, వీపీఓ సైది రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పంట పొలాలకు వెళ్లే దారిని తన సొంత ఖర్చులతో రోడ్డును మరమ్మతులు చేపించిన బొల్లపల్లి రాజకుమార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,15(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో స్మశాన వాటిక వెళ్లే దారి గాని,పోతుగల్లు గ్రామ ప్రజలు పంట పొలాలకు వెళ్లే రోడ్డు బాగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకున్న బొల్లపల్లి రాజకుమార్ రైతుల కోసం, పోతుగల్లు గ్రామం కోసం తన సొంత ఖర్చులతో నలబై ట్రిప్పుల మొరం పోయించడం జరిగింది. దానితో అటుగా వెళుతున్న రైతులు రాజకుమారుని అభినందించారు.





## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,15 ( తెలంగాణ పత్రిక):ఏప్రిల్ 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను సమయాత్తం చేస్తూ శాయంపేట మండలం, హుసేన్పల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్ని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.అనంతరం మాజీ సర్పంచ్ గుండెకారి రజిత ఇంట్లో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు

పాలకుర్తి,ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గర్వందుల మల్లేష్ఆధ్వర్యంలో పత్రిక సమావేశంఏర్పాటు చేయగా సమావేశానికి పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ జోగు గోపి పాల్గొని వారిద్దరూ మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు.రాజకీయ పబ్బం కోసం, ఎంతకూ అయిన భరీ తెగించే విలువలు లేని వ్యక్తులు యాకాంతరావు రాఘవ రావు.యాకాంతరావు పాలకుర్తి మరుగుదొడ్ల అవినీతి కుంభకోణంలో ప్రధాన ముద్దాయివి సిగ్గుండాలి. గ్రామపంచాయతీ లో లక్షల సొమ్మును కాజేసిన అవినీతిపరుడువి,గ్రామపంచాయతీ ట్రాక్టర్లు మీ ఇంటి దగ్గర పెడతాను అని ఖాళీగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసిన దొంగ నువ్వు కదా,మీరు శ్రీనివాస్ రావు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు,రాఘవరావు మీ ఊర్లో వార్డ్ మెంబర్ కూడా గెలవలేని స్థాయి మీది అది గుర్తుంచుకొని మాట్లాడాలి. పంచాయతీల పేర్లతో డిపాజిట్లు పెట్టుకొని లంచాలకు



ఎగబడితే సదురు మహిళా చెప్పుతో కొట్టింది మర్చిపోయారా,సుధాకర్ రావు ని నమ్మించి మోసం చేశారు పూటకో పార్టీ మారి రాజకీయ పబ్బం గడుపుతున్నారు.కోవర్ట్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ మీ చరిత్రలే,దయాకర్ రావు వెంట తిరిగి కోట్ల రూపాయలు సంపాదించుకొని వెన్ను పోటు పొడిచిన చరిత్ర మీది కదా అన్నారు. ఈ కార్యక్రమంలోయూత్ జిల్లా నాయకులు ,లాకావత్ సురేష్ నాయక్,లాకావత్ వెంకట్ నాయక్ ,పందిరబోయిన శ్రావణ్ ముదిరాజ్,లాకావత్ నాగరాజ్,సంపత్ రెడ్డి,శంకర్ నాయక్,గ్యార సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు .

## మిషన్ భగీరథ త్రాగునీటి కొరత సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు



ధర్మసాగర్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామంలో గత 8 నెలలు నుండి మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ త్రాగునిటీ కొరత తీవ్రంగా ఉన్నందున పలు మార్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం వేసవి కాలం తీవ్ర రూపం దాల్చడంతో గ్రామంలోని వివిధ కాలనీలలో తాగునీటి సమస్య కొరకరాని కొయ్యగా గా తయారైంది. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులను మంగళవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో కార్యదర్శి సమక్షంలో అధికారుల నుండి స్పష్టమైన హామీ కోరుతూ మిషన్ భగీరథ అధికారులు సరఫరాచేస్తున్నా నీరు సరిపోవడం లేదనీ అందుకు నివారనోపాయంగా డై ని ఏర్పాటు చేయడం వలన తాగునీటి కొరతను తగ్గించవచ్చని సమస్యను తెలియజేయగా స్పందించిన ఆర్ డబ్ల్యు ఎస్ మిషన్ భగీరథ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామాంజనేయులు ఎ డి డిప్యూటీ ఇంజనీర్ జీవన్ ప్రకాష్ అసిస్టెంట్ ఇంజనీర్ సుధ చిన్న డై ని తొలగించి పెద్ద డై ని ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు మాట ఇచ్చి నీటి సమస్యని లేకుండా చేస్తామని హామీనిచ్చారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సయ్యద్ అఫ్జల్ పాషా కారోబార్ మహేందర్ జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు భరత్ చిలుక రవీందర్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు కూనూరు రాజు కొలిపాక రమేష్ ఎర్రబెల్లి శరత్చంద్ర ప్రసాద్ మాజీ ఎంపీటీసీ రొండి రాజు పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ గ్రామస్తులు రాజేందర్ రెడ్డి విజయ్ శ్రీరాముల బొడ్డు ప్రభుదేవ్ శరత్ చిరంజీవి తోకల చందర్ రెడ్డి మల్లిక్ ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

పరకాల ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక): మండలములోని మచ్చాపూర్ గ్రామములో బొడ్రాయి (గ్రామ దేవత) ప్రతిస్థాపన చేసి మూడు స%శీ%వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీదేవి,భూదేవి సమేత నాభి శిలా విగ్రహలకు నూతన వస్త్రాలు తొడిగి గ్రామ పురోహితులు ధూపం మఠం రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు గ్రామ దేవతలకి నీళ్ళు పోసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేల్పుల సురేష్ అన్న ప్రసాద వితరణ (ప్రసాద పంపిణీ) చేశారు. దేవత మూర్తులకు పట్టు వస్త్రాలు బోడకుంట్ల.ప్రకాష్ అందించారు లక్కర్స్ రవికుమార్ పూల మాలలు అందజేశారు.హనుమాన్ మల ధరించిన భక్తులు హనుమాన్ దేవాలయం నుండి బిందెలతో నీళ్ళు తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమములో నరిశెట్టి నరేందర్, బోడకుంట్ల ప్రకాశ్, దూపటి యుగె%శీ%ధర్,వల్గుల సారంగపాణి,మర్రి ప్రభాకర్,మర్రి రాజలింగం, లక్కర్స్ రవి కుమార్,గటికే నాగరాజు, అరసం యాకయ్య,దూలం శ్రీకాంత్, మంద రమేష్,



పేరుమా%శీ%డ్ల ప్రవీణ్,సునీల్,సుమన్,ప్రదీప్,జనార్ధన్,స్వామి, మహేందర్,భాస్కర్,రవి,రామన్న,అశోక్,రమేష్,ముత్తయ్య, రఫీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డు



వరంగల్ జిల్లా ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కమిటీ నేతృత్వంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి దళితరత్న అవార్డు ఇవ్వడం జరిగింది. తను చేసిన సేవలు దళిత సంఘాలలో చేస్తున్న సేవలు గుర్తించి డాక్టర్ గా ఉచిత సేవలు మరియు తోలు పరిశ్రమ పై ఆయన చేస్తున్న పోరాటం దళితులకు మంచి చేయాలన్న ఆయన ఆశయాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ఆయన చేసే మంచి మంచి కార్యక్రమాలు ఇంకా కొనసాగాలని దళితులకు మరెన్నో సేవలు చేస్తూ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన మంచి గుర్తింపు పొందినరు అంబేద్కర్ 134వ ఉత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉత్సవ కమిటీ చైర్మన్ శాలువాతో సత్కరించి దళిత రత్న అవార్డును బహుకరించారు అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి దళితరత్న అవార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు . ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎస్సీ వర్గీకరణ చేసి జీవో విడుదల చేసి దళితుల జీవితాలలో వెలుగులో నింపుతున్న ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో మంచి మంచి సేవలు చేస్తూ ముందుకు వెళ్తానని దళిత రత్న అవార్డు రావడం ఇంకా బాధ్యతను పెంచిందని రామకృష్ణ అన్నారు.

## అంబేద్కర్ సాధించిన విజయాల్లో నేటి యువత కొన్ని అయినా సాధించాలి

### అంబేద్కర్ విగ్రహ దాత కోట తరుణ్ రెడ్డి

డోర్నకల్ ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక):మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామ గ్రామపంచాయతీ సెంటర్ లో కోట రవీందర్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు కోట తరుణ్ రెడ్డి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అనే నినాదంతో దాతగా నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లయ్ రామచంద్ర నాయక్ విగ్రహావిష్కరణ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటా నని,గ్రామ ప్రజల మన్ననాలను పొందుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు నడిపించడానికి కృషి చేస్తానన్నారు.

బురహాన్ పురం గ్రామ అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యవర్గ కమిటీ చింత వెంకన్న ఆటో,గుగ్గిలపుల్లయ్య,గుగ్గిల నరసయ్య,చింత వెంకన్న, సోమారపు సైదులు,పోలెపం గు వెంకన్న,గుగ్గిల గణేష్ ,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముందుండి నడిపించారు..నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా పనిచేయాలని, అంబేద్కర్ సాధించిన విజయాలలో కొన్నినైనా నేటి యువత సాధించి ఆయన మార్గంలో





నడవాలని కోరుకున్నారు. అంబేద్కర్ అంటే విగ్రహం కాదు నిలువెత్తు జ్ఞానిఅని,ఈ ప్రపంచంలో అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారు. అంటే ఆయన రచించిన రాజ్యాంగమే ఈరోజు అందర్నీ నడిపిస్తుందన్నారు. గ్రామాల్లో ఉండే యువత చెడుకు దూరంగా ఉండి,లక్ష్య సాధన వైపు, అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపే విధంగా పనిచేయాలన్నారు.

## ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సిగ్నేచర్ డే కార్యక్రమం

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం యందు తేదీ: 15.04.2025 నాడు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సిగ్నేచర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించు కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా,బి. రేణుక ని మరియు అధ్యాపక బృందాన్ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు కళాశాల స్థాయిలో విద్యార్థులు నిర్వహించుకునే ఒక చక్కని వేడుకని విద్యార్థులు కాలేజీ వదిలి వెళ్ళిన తర్వాత మంచి స్థాయిలో స్థిరపడిన తర్వాత గుర్తుకు వచ్చే మధుర జ్ఞాపకం అని "భవిష్యత్తులో మీ సిగ్నేచర్ ఒక ఆటోగ్రాఫ్" గా మారాలని అన్నారు. అనంతరం తృతీయ సంవత్సరం విద్యార్థులు టీషర్ట్ లు ధరించి అధ్యాపకుల సంతకంతీసుకున్నారు.విద్యార్థులు ఒకరి టీ షర్టుపై ఒకరు సంతకం చేసుకుని అధ్యాపకుల చేత దీవెనలను



తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, జ్యోతి, ఉమెన్ ఎన్విరాన్మెంట్ సెల్ కన్వీనర్. కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రాజశేఖర్, సుమలత, భావన, అభిలాష్, భాస్కర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబ



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: భారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కీ బి ఆర్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ములుగు జిల్లా మంగపేట మండలం ఏటురునాగారం మండల పరిధిలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 3.000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి విన్నవించారు. రైతులు కౌలు రైతులు పట్టా లేని రైతులు భూమి ఎక్కువ ఉండి పట్టాలో తక్కువ ఉన్న రైతులు కూడా ఉన్నారని ఫీల్డ్ లో చూసి వారికి కూడా నష్ట పరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి . కాకులమర్రి ప్రదీప్ రావు. పొరిక గోవిందు నాయకు, మల్క రమేష్ , తక్కెళ్ళపెల్లి మోహన్, రైతులు ఎస్.కె. అసైన్, జాడి భోజరావు, కొండగుర్ల ముత్తయ్య, కాళ్ల రామకృష్ణ.దాసరి బుజ్జన్న, కొప్పుల వెంకట్రావు, జాడి సమ్మయ్య, ఎండి అబ్బార్, ఎండి, ముస్తఫా, ఎస్.కె ఖలీల్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది

## మే 14న మిస్ వరల్డ్ టీం రాక, రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### సమన్వయంతో విజయవంతం చేయాలి,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.


ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్



గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి

### - జాతీయ రహదారి దిగ్బంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు-అధికారులు వెంటనే పంటలను సర్వే చేపట్టాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ



నర్సంపేట ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) తప్పుడు నివేదికలతో రైతులను నిండా ఉంచుతున్న మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలి..అకాల వర్షాలతో వరి పంట మూగ పగిలి నష్టపోతే.. వైరస్ అంటూ కుంటి సాకులు చెబుతున్న ఏవో రైతుల ముందుకు వచ్చి చెప్పాలి.పంటల నష్టంపై అధికారులు వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసిన రైతులు..వద్దురా నాయన.. కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలతో దద్దరిల్లిన జాతీయ హైవే..ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....రైతులకు చేతికందిన పంటలు నష్టపోయి పది రోజులు కావస్తున్న అధికారులు పంట నష్ట సర్వే చేయకపోవడం దారుణమని అన్నారు.పాకాల ఆయకట్టు తుంగబంధం, సంగె%శీ%-1,2, జాలుబంధం రైతులు రెండు సార్లు వడగండ్ల వానలు,ఈదురుగాలులతో పూర్తిగా నష్టపోయారని అన్నారు.రైతులు పూర్తిగా నష్టపోయామని,అధికారులు వచ్చి నష్టాన్ని చూడాలని మొత్తుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు మొద్దునిద్రలో ఉన్నారని అన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే, స్థానిక అధికార పార్టీ నాయకులు సైతం పంట నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం దుర్మార్గమని అన్నారు.నష్టపోయిన రైతుకు ఎకరాకు బజాప్తుగా 25 వేల రూపాయలు పరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.మండలంలో 50% పంటల నష్టపోతే 145 ఎకరాలు మాత్రమే నష్టం జరిగిందని వ్యవసాయ అధికారి ప్రభుత్వానికి ప్రాథమిక రిపోర్టర్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.రైతులకు పరిహారం అందించలేకనే స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను నిండా ఉంచుతున్నారని ఎద్దేవా చేశారు.నష్టపోయిన పంటలను బేషరతుగా రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి రైతులకు పరిహారం అందించేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.ధర్నా కార్యక్రమంతో భారీగా ట్రాఫిక్ ఏర్పడటంతో ఎస్.ఐ రఘుపతి తహశీల్దార్ తో మాట్లాడించడంతో.. రెండు రోజుల్లో సర్వే చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నాను వినిపించారు...ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు, మాజీ రైతు బంధు కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....



## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన డా.ప్రణీత్ కుమార్




ఏటూరు నాగారం (ములుగు) ఏప్రిల్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టావర్: ఏటూరునాగారం మండలము కొండాయి గ్రామపంచాయతీలో వైద్యాధికారిగా డాక్టర్ ప్రణీత్ కుమార్ వైద్య వృత్తిని కొనసాగిస్తూ, సంగీతంలో పట్టు ఉండడంతో పోటీలో పాల్గొన్నారు.డా. హెచ్.ప్రణీత్ కుమార్ సంగీత పోటీల్లో కీబోర్డ్ ప్లే చేయడంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. డిసెంబర్ 1న హలేల్ మ్యూజిక్ నిర్వహించిన స్కూల్ ఆన్ లైన్ సంగీత పోటీల్లో డా. హెచ్.ప్రణీత్ కుమార్ పాల్గొన్నారు.ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో అతను గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు. ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదగా సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ అందుకున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



చిట్యాల ఏప్రిల్ 15: మండలంలోని కైలాపూర్ గ్రామ కారోబారుగా విధులు నిర్వహిస్తున్నటువంటి జిల్లెల్ల కుమార్ గారు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే కాగా జిబి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులబీ ఇతరత్ర ఉద్యోగులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం మరియు మాకు తోచిన అమౌంటు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్. దశరథం,అంగన్వాడి టీచర్స్ కవిత ,రజిత ఆశ వర్కర్ మానస , రమ , పాల్గొన్నారు

## నేడు విద్యుత్ కు అంతరాయం



ఊరుకొండ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని మాదారం 33 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని రైతులు, ప్రజలు సహకరించలాని విద్యుత్ ఏఈ సాయన్న గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత



ఊరుకొండ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మంగలి అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్) మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000/- రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, అఖిల్, పరమేష్, వెంకటేష్, సాయికృష్ణ, సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## టోకెన్ ఉంటేనే కొనుగోళ్లు..!

నల్గొండ:యాదాద్రి భువనగిరి జిల్లాల వ్యాప్తంగా 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం తనిఖీలు చేపడుతోంది. పర్యవేక్షణకు మండల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేశారు. అవకతవకల నివారణకు గతంలో మాదిరిగానే ఈసారి కూడా టోకెన్ల విధానం అమలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 907 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 10.42 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేసి సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా కొనడానికి కేంద్రాలు ఏర్పాటు చేశారు. టోకెన్ విధానం లేనప్పుడు కేంద్రం నిర్వాహకులు అవకతవకలకు పాల్పడేవారు. నగదు ముట్టజెప్పిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేశారు. మిల్లర్లు ఆ ధాన్యానికి కోత విధించేవారు.

## జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



వరంగల్ జిల్లా ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) ఎల్లప్పుడూ జర్నలిస్టులను కంటికి రెప్పల కాపాడుకోవడమే కాకుండా మీకోసం ఎక్కడి వరకు అయినా వెళ్లి కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నానని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల నిరాహార దీక్ష రెండో రోజు బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ పార్టీలు మారిన, పాలకులు మారిన, మారని జర్నలిస్టుల పరిస్థితి..ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క నిధులు, కేంద్ర నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి మేము కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్నారు, కేంద్ర ప్రభుత్వ నిధులను ఈ రకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో గొప్పలు చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో జర్నలిస్టులకు కేటాయించినట్టు గొప్పగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నరేందర్ పనితీరు విషయంలో శూన్యం.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి జర్నలిస్టులను చిన్నచూపు చూస్తూ వారికి కేటాయించకపోగా వారు చేస్తున్న నిరాహార దీక్షపై ఎటువంటి స్పందన లేకపోవడం వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే విషయం. అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయ వాడుకోవడం వలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ప్రస్తుతం మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్,మండల అధ్యక్షులు విప్ప సుధాకర్ డివిజన్ అధ్యక్షులు తోట సురేష్, సమ్మెట శ్రీనాథ్, బిజెపి నాయకులు కొంతం సంగీత్, బల్మూరి రాజు, ముంద్రాతి వెంకటేశ్వర్లు, గుండా ప్రభాకర్ గుప్తా, వినోద్, మల్లికార్జున్ తదితర బిజెపి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## మాల వారియర్స్ మాల మహానాడు ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ





(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 15): ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం అంగన్వాడి కేంద్రం నందు మాల వారియర్స్ ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు ప్లేట్లు గ్లాసుని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ తిరుపతి గోవిందరావు, గ్రామ సెక్రటరీ మురళి పాల్గొని అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి పాగ యోనా, ఉల్లోజి రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు పోతురాజు కమలాకర్, కరాటే వేణు, అంగన్వాడి టీచర్ చంద్రకానీ అనిత, ఆయా పోతురాజు సావిత్రి అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన వేణు కరాటే వేణుని సన్మానించిన నలబోను ప్రవీణ్ కుమార్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 15): హైదరాబాద్ ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 4వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి నేపాల్ భూటాన్ శ్రీలంక తమిళనాడు మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ వేణు పాల్గొని ఘన విజయం సాధించారు. మరియు అతను కుమారుడు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు. ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ కేర్ హెల్త్ సీనియర్ హెల్త్ ప్లానర్ రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కరాటే వేణు తనకు ఆప్తమిత్రుడని చాలా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని మంచి మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా వేణుని గుర్తు చేసుకుంటూ వేణు మోదుగు యోబు ధనలక్ష్మి గారికి మొదటి సంతానంగా 25 డిసెంబర్ 1986 ఖమ్మంలో జన్మించారు చిన్నప్పటి నుంచి కష్టపడుతూ తన తమ్ముళ్లు ఇద్దరినీ చదివించి వాళ్ళని గొప్ప ప్రయోజకులుగా తయారు చేశారు. ఇంట్లో పరిస్థితులు ప్రభావం వల్ల పదో తరగతి పూర్తి చేసి ఎన్నో కష్టాలు పడుతూ జీవితం కొనసాగించారు. తన జీవనం కోసం ఇంట్లో పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని పెయింటింగ్ పని చేస్తూ మరోవైపు కరాటే మీద ఉన్న ఆసక్తితో కరాటే నేర్చుకోవాలని ఎన్నో ప్రయాసలు పడుతూ అంచలంచలుగా ఎదుగుతూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. 2009లో ప్రేమ వివాహం శైలజను వివాహం చేసుకున్నారు. 2010 నుండి శ్రీమతి సహకారంతో కరాటే వైపు విజయపదంగా ముందుకు దూసుకెళ్తున్నారు. వీరికి ఇద్దరు కుమారు లు వివేక్ అభిషేక్ టెన్త్ క్లాస్ చదువుతూ బ్లాక్ బెల్ట్ అభిషేక్ ఎనిమిదో తరగతి చదువుతు బ్రౌన్ బెల్ట్ సాధించారు. 2017 నుండి రాజకీయ ప్రస్థానం ఒక ప్రముఖ నాయకుడితో ప్రారంభించారు ఆ తర్వాత అంచలంచలుగా ఎదుగుతూ రమణ గుట్ట ఏరియాలో ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.రమణ గుట్ట ఏరియాలో కరాటే వేణు అంటే తెలియని వాళ్ళంటూ ఎవరూ ఉండరు ఎవరికీ సమస్య వచ్చినా వారి ఇంటికి వెళ్లి ఆ సమస్యను తెలుసుకొని దానికి పరిష్కారం సూచించేవారు. ఇవి కాక ఇంకా అనేక సాంఘిక కార్యక్రమాలు చేస్తూ రాపర్తి నగర్ లో 24 గంటలు అందరికీ అందుబాటులో ఉంటూ ఎవరి ఆపద వచ్చిన ఆదుకునే తత్వం గల మంచి మనిషిగా పేరు తెచ్చుకున్నారు. ఇంకా కరాటే వేణు అనాథ పిల్లలకు అన్నదానం పుస్తకాలు పెన్నులు పంచి పెట్టడం మరియు అనేక వికలాంగుల హాస్టల్ సందర్శించి వారు కూడా బట్టలు పంచి పెట్టడం మరియు స్థానిక కరుణగిరి ఏరియాలో ఒక వృద్ధాశ్రమం లో అనాథలకు అన్నదానం చేస్తూ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నారు. నిజంగా ఒక లీడర్ గా దూసుకు వెళ్తున్నారు రేపు రాబోయే రోజుల్లో ఒక గొప్ప లీడర్ కావాలని ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటం చాలా అరుదు అని వేణుని కొనియాడారు ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు మరి కొంతమంది పాల్గొన్నారు.

## భూభారతి తో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలో. ఆయన మాట్లాడుతూ. భూభారతీ. ఏర్పాటుతో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ జరుగుతున్నధని.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు. అన్నారు. సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం రైతు వేదిక, వద్ద భూభారతి పోర్టల్ ప్రారంభం కార్యక్రమాన్ని,లైవ్ వీడియో కాన్ఫరెన్స్, ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో ధరణి వలన భూ వ్యవస్థ చిన్నాభిన్నమైందని దాన్ని ప్రక్షాళన పరిణామమే ,భూభారతి పోర్టల్, ఏర్పాటు అని అన్నారు. వ్యవస్థకు రూపకల్పన చేసిన,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రజలు రుణపడి ఉంటారని కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంభో శంకర్,ఏ ఏ ఓ లు వై.సత్యం ఎం.సుజాత, ఎన్ అనురిక, జి.నరేష్, సొసైటీ డైరెక్టర్ చౌగని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోతు నంద నాయక్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, గంధం నరసింహారావు, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్ కలకొండ నరసింహారావు, బ్రహ్మచారి, అజ్మీర రమేష్, బండి నాగరాజు, గోదాకృష్ణ, దేరంగుల చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బీజేఎంసీ మహారాష్ట్ర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిని కలిసిన మద్దిశెట్టి



సత్తుపల్లి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)మహారాష్ట్రలోని నాగపూర్ లో బీజేపీ బీజేఎంసీ మహారాష్ట్ర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సవితా తాయ్ పాండే ని బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. అదే విధంగా కొన్ని విషయాల మీద చర్చించడం జరిగింది. మే నెల 4 వ తేదీన విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే గో మహా హారతి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూవీ రత్నం, పలగాని శ్రీనివాసరావు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామంలోని సైలో బంకర్ సమస్యల గురించి, డి ఎమ్ ఎఫ్ టి నిధులు గురించి సీఎం కి వివరించారు..అనంతరం సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతాను అని వారికి తెలిపారు..

## సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నోవోటల్ లో జరిగిన సీఎల్పీ సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ భజన మందిరంలో అతి వైభవంగా సంగీత విభావరి కార్యక్రమం



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 15( తెలంగాణ పత్రిక):శ్రీ పాండురంగ భజన మందిరంలో శ్రీ సాయినాథ మరియు శ్రీ కుసుమ హరినాధ బాబా వారి వార్షికోత్సవ పూజలలో భాగంగా 14 /4 /2025 సోమవారం సాయంకాలం 7 గంటల నుంచి శ్రీ అమృత వర్షిణి మ్యూజిక్ అకాడమీ శ్రీ అలిపిరెడ్డి ఉదయ భాస్కర్ మరియు వారి శిష్య బృందం చే సంగీత విభావరి కార్యక్రమము అతి వైభవంగా నిర్వహించడం జరిగినది అట్టి కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కే సులోచన శ్రీ షిరిడి సాయి సమాజ్ భజన బృందము మరియు దేవాలయ అర్చకులు సిబ్బంది అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంగీత విభావరి కార్యక్రమాన్ని తిలకించారు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శ్రీమతి కే సులోచన మరియు అర్చకులు శ్రీ షిరిడి సాయి సమాజ్ భజన బృందం వారు శ్రీ అలిపిరెడ్డి ఉదయ భాస్కర్ ని శాలువాతో సత్కరించి ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు

## పరికరాల కొరత.. సాగని విద్యుదీకరణ

నల్గొండ : దిమ్మె నిర్మించినా ఏర్పాటు చేయని విద్యుత్తు నియంత్రిక పెరుగుతున్న విద్యుత్తు సర్వీసులకు అనుగుణంగా చేపడుతున్న విద్యుదీకరణ పనులకు బ్రేకులు పడుతున్నాయి. సంస్థలో పరికరాల కొరత వేధిస్తోంది. వానాకాలం పంటల నూర్పిడి పూర్తి కానుండటంతో నిలిచిన, కొత్తగా చేపట్టాల్సిన పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు ముందుకు వస్తున్నా.. విద్యుదీకరణ పనులకు కావాల్సిన ప్రధాన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. దీంతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక చోట కాకుండా దాని పరిధిలోని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాల్లో పెండింగ్లో ఉన్న సుమారు 10 వేలకు పైగా ఉచిత వ్యవసాయ బోరుబావుల సర్వీసులను ఇటీవల విడుదల చేసింది.

## క్యూ ఆర్ కోడ్ లో రేషన్ కార్డులు

కర్నూలు: ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నవ దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనుండగా, పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులకు చరమగీతం పాడడంతో పాటు అత్యాధునిక కార్డులను అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు.ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. కొన్ని నెలలకే ఆ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారం రాష్ట్రంలోని చాలా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి.

# అమ్మవారి ఆలయంలో చోరీ ! అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టం !?

### -ఈవో నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం!-సీసీ కెమెరాలు కూడా పనిచేయని వైనం ?-పాలకవర్గం పనితీరుపై విమర్శలు..





తెలంగాణ పత్రిక అశ్వరావుపేట, అశ్వరావుపేట టౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామ సమీపంలో వెలసిన గిరిజన ఎల్ల వేల్పుల తల్లి అయినా శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం లో మంగళవారం రాత్రి కానుకల ఉండి చోరీకి గురి అయిన సంఘటన మండలంలో సంచలనం సృష్టిస్తుంది ఆలయానికి ప్రత్యేకంగా ఈవో అధికారి కలిగి ఉన్నప్పటికీ సీసీ కెమెరాలు సైతం పని పనిచేయకపోయినప్పటికీ ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమే తెలుస్తుంది అమ్మవారి ఉత్సవాలు జరిగి నెలరోజులు కావస్తున్నప్పటికీ ఇటువంటి సంఘటన జరగటం శుభసూచకం కాదని దీనిపై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిపించాలని వామపక్ష నాయకులు సైతం మండిపడుతున్నారు.

ఆలయ ఈవో నిర్లక్ష్యానికి నిదర్శనమే ఈ చోరీ !

వినాయకపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం నందు సెక్యూరిటీ గా గత కొంతకాలం నుండి విధులు నిర్వహించడం జరుగుతుంది ఇటువంటి విధులు నిర్వహణలో ఎన్నడు సెక్యూరిటీ బాయ్ ఆలయంలో కనిపించిన దాఖలాలు ఉండకపోయినప్పటికీ ప్రతి నెల నెల వారికి జీతభత్యాలను సమర్పించుకోవడంలో ఆలయ ఈవో సూర్య ప్రకాష్ ముఖ్య పాత్ర వహిస్తున్నారని ప్రజానీకం మండి పాటుపడుతున్నారు. అంతేకాకుండా ఆలయంలోని పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ కెమెరాలు పని చేసిన దాఖలాలు లేవని ఆలయానికి సంబంధించిన పనులను జోక్యం చేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అనేకమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వివో బదిలీ స్థానం లేదని తేటతెలమవుతుంది ఇటువంటి అగైత్యాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ వివో మాత్రం పట్టినట్లుగా వ్యవహరించడం తీరుపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఉత్సవాలు జరిగి నెల రోజులు అయినా లెక్కలు తేల్చని ఈవో !గత మార్చి 27వ తారీకు జరిగిన ఉత్సవాలను విజయవంతంగా జరిగాయని చెప్పుకోవచ్చు ఇటువంటి ఉత్సవాలకు జన సమూహం తో గంటల తరబడి రహదారులు ట్రాఫిక్ జామ్ కావటం పోలీస్ శాఖ చాకచక్యంగా వ్యవహరించి ఐదు రోజులు ఉత్సవాలలో ఎలాంటి ప్రమాదాలు కానీ చోరీలు గాని చోటు చేసుకోకుండా నివారణ చర్యలు విజయవంతంగా చేపట్టడం జరిగింది ఇటువంటి ఉత్సవాలలో భక్తుల నుండి కానుకలు కానీ వాహనదారుల నుంచి చార్జీలు గాని ఆలయ ప్రాంగణం నుండి చుట్టుపక్కల ఉన్న పది ఎకరాల భూముల్లో ఉత్సవాలలో భాగంగా చిరు వ్యాపారస్తులు దుకాణాలు ఏర్పాట్లు నిర్మించుకునేందుకు గాను ఆలయ సిబ్బంది ఒక్కొక్క షాపుకి 400 రూపాయల నుండి 3000 రూపాయల వరకు పనులు విధించడమే కాకుండా ఐదు రోజుల ఉత్సవాలలో భాగంగా జాయింట్ వీలు, ఐస్ క్రీము, కొబ్బరికాయలు, తినుబండారాలు. ఇతర ఇతర దుకాణాలను ఏర్పాట్లు చేసుకునేందుకు గాను లక్షల రూపాయల లో వసూలు చేసినారని వినాయకపురం గ్రామస్తులు మండిపడుతున్నారు ఇటువంటి ఉత్సవాల లెక్కలు నేటికీ ప్రజానీకానికి తెలపలేదని ఓ రహస్యంగా దాచి పెట్టారన్నది నగ్న సత్యం అని ప్రజానీకం మండిపడుతున్నారు.

ఆలయంలో సీసీ కెమెరాలు ఉన్న లేనట్లే !

వినాయకపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం నందు ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి కెమెరాలు కేవలం ఉన్న లేనట్లుగా ఉండటంతో చోరీలు ఆలయంలో జరిగే కార్యక్రమాలు నమోదు కాకపోవడం కొసమెరుపు ఆలయం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ సీసీ కెమెరాలు పనితీరు జిల్లా స్థాయి అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదు ఆ అమ్మవారికే తెలియాలని నామకే వాస్తు లాగా సిసి కెమెరాలు పనిచేస్తాయని ఇటువంటి పరిస్థితుల్లో చోరీ జరగటం మండలంలోని చర్చినియాంసంగా మారింది.

ఆలయ ఈవో ను విధుల నుంచి తొలగించాలి ! టిడిపి నాయకులు

ఓ ప్రభుత్వ అధికారి విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అమ్మవారి ఆలయంలో సెక్యూరిటీ గార్డును నియమించినప్పటికీ వారి విధులు నిర్వహించకపోయినప్పటికీ వారి జీతాలు చెల్లించుకుంటూ కాలాన్ని గడిపేస్తున్న అధికారిని తక్షణమే విధులు నుండి సస్పెండ్ చేయాలంటూ నియోజకవర్గ నాయకులు టిడిపి అధ్యక్షులు కట్రం స్వామి ద్వారా మండిపడ్డారు. మంగళవారం శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం లో జరిగిన ఉండి దొంగతనంపై ఆరా తీసి అధికారి తీరును తప్పుపట్టారు అలాగే ఎన్నడు ఇలాంటి సంఘటన జరగక పోయినప్పటికీ అధికార యంత్రాంగం ఆలయం పై ఉన్న అజాగ్రత్తను దృష్టిలో పెట్టుకొని ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే ఈవోను విధుల నుండి తొలగించాలని అధికార పార్టీ నాయకులకు భజన చేస్తున్న అధికారులను తక్షణమే విధులు నుండి తొలగించాలంటూ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారుఇట్టి విషయంపై ఆలయ ఈవో సూర్య ప్రకాష్ చరవాణి ద్వారా వివరణ కోరగా ఆలయంలోని ఉండి చోరీ జరిగిన మాట వాస్తవమేనని కానీ నగదు మాత్రం దొంగలించటానికి వీలుపడలేదని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు సైతం విచారణ కొనసాగిస్తున్నారని ఆలయంలోని సీసీ కెమెరాలు కొంత టెక్నికల్ ప్రాబ్లం లో ఉండటంవల్ల పనిచేయలేదని ప్రస్తుతం సీసీ కెమెరాలు కూడా అత్యంత ఆధునిక పరికరాలను ఉపయోగించే విధంగా చర్యలు చేపడతామని మీడియా ముఖంగా తెలపడం జరిగింది

# కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ ప్రదర్శన

### భూభారతి చట్టం తో రైతుల సమస్యలు తీర్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వం-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి పాలేరు:నేలకొండపల్లి మండలాన్ని భూభారతి లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తహశీల్దార్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి ని రద్దు చేసిందన్నారు.దీంతో గత కొంతకాలంగా భూ సమస్య తో రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని వారు తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూస్వాములకి మాత్రమే లాభం జరిగిందని వారు విమర్శించారు. ధరణి చట్టం లో 2020 లో అమలు చేసిన ధరణి కి ఎలాంటి రూల్స్ తయారు చేయలేదన్నారు.2025 లో అమలు చేసిన భూభారతి చట్టానికి కేవలం మూడున్నర నెలల్లోనే అన్ని రూల్స్ గుర్తించే విధంగా పహణీ తయారు చేశారని వారు పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెవిన్యూ వ్యవస్థని నిలబెట్టిందని వారు చెప్పారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.సి. వర్గీకరణను అమలు చేసి, సామాజిక న్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### - యస్.సి.వర్గీకరణ ఏక సభ్య కమీషన్ కు మరియు యస్.సి.వర్గీకరణకు ఆమోద ముద్ర వేసిన రాష్ట్ర గవర్నర్ కు అభినందనలు



సుజాతనగర్ మండల్ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక )మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా( ) ఏప్రియల్(15):- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,యస్.సి.వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ గౌ ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు. యస్.సి. లలోని 59 కులాలకు సామాజిక న్యాయం కల్పించి గ్రూప్ 1ు1%, గ్రూప్ 2ు9%, గ్రూప్ 3ు5% రిజర్వేషన్ కల్పించిన యస్. సి.వర్గీకరణ మంత్రివర్యుల కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.యస్.సి. వర్గీకరణ ఏక సభ్య కమిషన్ మరియు ఆమోద ముద్ర వేసిన గవర్నర్ కు అభినందనలు తెలిపినారు. ప్రపంచ మేధావి, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న శుభ సందర్భంగా సామాజిక న్యాయం చేసి యస్.సి. వర్గీకరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యస్.సి. లలోని అన్ని ఉప కులాలు ఋణపడి ఉంటాయని తెలిపినారు.వెంటనే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ,మాదిగ జే.ఏ.సి.విద్యార్థి జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్, కుంపటి నాగరాజు,జే. దిలీప్ తదితరులు పాలుగోన్నారు.

# ఔదార్యం చాటుకున్న డీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దేవరపల్లి పట్టాభి



కల్లూరు, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక) :మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెల్లూరి వెంకటి తెల్లూరి గోపాలు తెల్లూరి రవి తెల్లూరి దేవా తెల్లూరి సర్వేశ్వరరావు ఇటీవల కురిసిన వర్షము, గాలి దుమ్ముల వల్ల ఇంటిపై రేకులు పూర్తిగా ధ్వంసమై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు దేవరపల్లి నాగ ప్రసాదు తన కుమారులైనటువంటి డీ పీ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత దేవరపల్లి పట్టాభి కి అరుణ నాగప్రసాద్ తెలుపగా వెనువెంటనే ఒక్కొక్కరికి రూ 5000 రూపాయలు చొప్పున అందజేసి తన ఔధర్యాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన దుర్గం ఏడుకొండలు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఉండగా అతనికి కూడా రూ 5000 రూపాయలు చొప్పున వితరణ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం దేవరపల్లి పట్టాభి మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజల క్షేమమే నా క్షేమమని వారి వెంటే నేను ఉంటానని గ్రామ ప్రజలకు ఎటువంటి హాని కలిగిన తప్పకుండా స్పందిస్తానని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై గ్రామ ప్రజలు పట్టాభికి వారి తల్లిదండ్రులు అయి అరుణ నాగ ప్రసాద్ కు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి అరుణ, నాగప్రసాద్, దేవరపల్లి భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ, చెరుకూరి మోహన్ రావు, మద్దినేని సత్యనారాయణ, మట్టూరి శ్రీనివాసరావు, కట్టా నరసింహారావు, దేవరపల్లి వెంకట్రావు, లింగాల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిన్నీస్ గడ్డమీద మన తెలుగు బుడ్డోడు

### - ఏజెన్సీ బాలుడికి కీ బోర్డ్ ప్లై లో గిన్నీస్ లో పేరు నమోదు.- సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు..- గిన్నిస్ రికార్డు అందుకున్న మోక్షిత్ రిషి నిహార్



పినపాక, ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక :సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు వారి కుటుంబ నేపథ్యం పేదరికం ఆయనప్పటికీ విజయాలకు ఏవి అడ్డు కాదని నిరూపించిన మన తెలుగు బుల్లోడు. చదువుతోపాటు కీబోర్డు ప్లే చేయటంలో తనకు తానే సాటిని నిరూపించుకున్నాడు మోక్షత్ .కొన్ని కొన్ని సంఘటనలు అనుకోకుండా జరిగిపోతాయి.కొన్ని కొన్ని సంఘటనలు ఎన్నో ఏళ్ళు తపస్సు చేసినా అలానే మిగిలిపోయిన చరిత్రలు ఉన్నాయి.గిన్నీస్ బుక్ లో పేరు అంటే అది ఊహకు అందని విషయమని ప్రయత్నాలు కూడా చేయరు కానీ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మన ఏజెన్సీ చిన్నోడు పేరు నమోదు చేసుకోవడం పలువుర్ని ఆశ్చర్యాన్ని పురిగొల్పుతుంది.పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు అని నిరూపించాడు మన తెలుగు బుడ్డోడు. పూర్తి వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లా లోని కుక్కునూరు మండలం పెదరావిగూడెం పంచాయితిలోని వెంకటాపురం గ్రామంలో శెట్టి గోపి, మేరీ గ్రేస్ దంపతుల చిన్న కుమారుడు మోక్షిత్ రిషి నిహార్ సంగీతంలో వరల్డ్ రికార్డ్ తో పాటు గిన్నిస్ బుక్ లో పేరు నమోద చేసుకోవడం జరిగింది.గత 6 నెలల వ్యవధికాలంలో అగస్టీన్ దండంగి సారథ్యంలో సంగీతం (కీ బోర్డ్ )లో మెలకువలు నేర్చుకొని వరల్డ్ గిన్నీస్ బుక్ ఆఫ్ అసోసియేషన్ వారిని సంప్రదించి వారిదగ్గర సమ్మతి పత్రం వొచ్చే అంతవరకు ఓపికతో ఉండి ఒకేసారి ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు లిఖించుకోవడం జరిగింది.ఇటువంటి అసాధ్యమైనవి సాధ్యం చేసి పలువురి ప్రశంశలు పొందుతున్న చిన్నారి బాలుడు ప్రస్తుతం భద్రచలం సెయింట్ లూథరన్ పౌల్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

# సీతంపేట గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సీతంపేట గ్రామపంచాయతీ ఎదుట ధర్నా



సుజాతనగర్ మండలం ఏప్రిల్15( తెలంగాణ పత్రిక)సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీతంపేట గ్రామ శాఖల ఆధ్వర్యంలో సీతంపేట గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూక్య శంకర్ అధ్యక్షతన సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీతంపేట గ్రామపంచాయతీ వాసులు ధర్నా నిర్వహించారు ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ సీతంపేట పంచాయతీలు సీతంపేట పంచాయతీ నుండి సీతంపేట గ్రామంలో నుండి రాఘవపురం గ్రామం వరకు రోడ్డు బిటి రోడ్డు వేయాలని ఈ యొక్క బీటీ రోడ్డు వేసినట్లయితే రాఘవపురం గ్రామానికి సీతంపేట గ్రామానికి సుమారు 7 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉందని అదేవిధంగా సీతంపేట పంచాయతీ కాసాని లక్ష్మీ నగర్ లో 38 మందికి ఇలా పట్టాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టాలి ఇచ్చి ఇంటి నెంబర్లు ఇవ్వకుండా కనీసం మౌలిక వసతులు కరెంటు సౌకర్యం కల్పించకుండా మీనమేషాలు లెక్కబెడుతుందని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ కూడా కాసాని లక్ష్మీ నగర్ లో ఉన్నటువంటి నివాసులు మౌలిక వసతులు నోచుకోక గ్రామం ఉందని ప్రభుత్వం ప్రకటించిన పథకాలు రేషన్ కార్డులు పెన్షన్లు కొత్త పెన్షన్లు రావట్లేదని ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో వచ్చినటువంటి పేర్లు కొంతమందికి వచ్చినయని కొంతమంది అధికార పార్టీ వారికే యొక్క ఇందిరమ్మ ఇల్లు వచ్చినయ్ అని ప్రభుత్వం వెంటనే స్పందించి సీతంపేట పంచాయతీలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతావని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిలక వెంకట రామయ్య గారు శాఖ కార్యదర్శి మురిపిటి నాగయ్య సుగుణ శోభన్ బంగారి శాఖ కార్యదర్శి బంగారి పేరు సిపిఎం సీనియర్ నాయకులు కొమర రెడ్డి మంగీలాల్ ఆకుల వెంకటరమణ చిన్నమ్మాయి శాంతి తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హైవేలు,రాష్ట్ర రహదారులపై ఫోకస్

నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్ పెట్టింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా గతంలో అనుమతులు వచ్చిన వాటి పనుల్ని వేగవంతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రా ష్ట్రాలకు సంబంధించి కీలకమైన బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడ్ అందుకున్నాయి. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ ఉంటుంది. వి జయవాడ నుంచి వెళ్లాలంటే గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కడప మీదుగా వెళ్లొచ్చు. అలాగే గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మీదుగా బెంగళూరుకు వెళ్లొచ్చు.కేంద్రం నేషనల్ హైవేల నిర్మాణంలో భాగంగా బెంగళూరు-కడప-విజయవా డకు కొత్తగా హైవే కనెక్టివిటీ ఉండాలని భావించింది.అందుకే రెండేళ్ల క్రితం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు రూ.1930 కోట్ల అంచనాతో గ్రీన్ సిగ్నల్ రావడంతో పనులు ప్రారంభమయ్యాయి.